ఆంధ్రభూమి

సర్వవిషయములను చర్చించు

సచిత్రాంధ్ర మాసపత్రిక.

స్థాపితము ౧౯౩

సాలుచందా 1-8-

సంపాదకుడు :

ఆం. ద్ర. శేషగిరిరావు, బి.

సంపుట · 2. బహుధాన్య, భాద్రపదము. సెప్టెంబరు, 1938. సంచిక :

ప్రియ పాఠక మహాశయులారా!

ఇందుతో తమకు ఆంధ్రభూమి మద్రాసుసంచికను నివేదించుకొనుచున్నాము.

ఇందలి వ్యాసములను అట్టపై ముద్రితమైన వ్యాససూచిక ఆర్డరులో పఠింప గోరుచున్నాము. అట్లు పఠించినచో మద్రాసుసమస్య ఒకక్రమమున అర్థమగును.

ఈమద్రాసుసంచికయందలి పెక్కువ్యాసములు మద్రాసు ఇతిహాసమున 'ఆదిపర్వ'మంతయూ ఆంధ్రమయమై యుండుటను నిరూపించుచున్నవి. మద్రాసు ఇతిహాసపు 'సభాపర్వము'న కూడ ఆంధ్రుల అధిక్యతకు లోటురాలేదు.

మద్రాసు ఇతిహాసమున 'అరణ్యపర్వము'కూడ ఒకటి ఉన్నది. అది ఫ్రెంచివారు యీపట్టణమును స్వాధీనముచేసుకొన్న కాలపుది.

'అరణ్యపర్వము' వెంట 'విరాటపర్వము.' 'విరాటపర్వము'లో అరవలు ప్రవేశించినారు. 'ఉద్యోగపర్వము' లో వారిసంగతి 'ఇంతింతై వటుడింతయై మరియు తానింతై' అన్నట్లు ఆకాశాంతసంవర్థమైనది.

అయినను ఆంధ్రులు 'భీష్మపర్వము' లో ప్రవేశించలేదు. కాగా వారికి 'ద్రోణ, కర్ణపర్వముల'లో ప్రవేశప్రచారము లేకపోయినది.

అందుచేత అరవల 'శల్యసారథ్యపర్వ'పు మాటలలో మదరాసుప్రభుత్వము పడిపోయినది.

అప్పటినుంచి ఆంధ్రులు 'సౌప్తికపర్వము' లోను 'స్త్రీపర్వము' లోను ఉండిపోయినారు.

ఆంధ్రులిట్లుండిపోవుట 'శాంతిపర్వ'మును కొని అరవలు 'అనుశాసనికపర్వము'న ప్రవేశించి మద్రాసేకాక తిరుపతివరకు మాకే రావలయునను 'అశ్వమేధపర్వ'పారాయణకు ప్రారంభముచేసినారు.

అందుతో ఇక మనకు 'ఆశ్రమవాసపర్వ'మేనా అనుభీతి ఆంధ్రులకు జనించినది. కాగా వారు 'మౌసలపర్వము'న ప్రవేశించినారు. మదరాసుముసలము పుట్టినది.

మద్రాసు అరవలదై అక్కడనుండి ఆంధ్రులు 'మహాప్రస్థానికపర్వము'లో ప్రవేశింపక తప్పనప్పుడు మద్రాసుకు 'స్వర్గారోహణపర్వము' తప్పదను భావిచరిత్రగర్భితసత్యమును ఆంధ్రులు ఆకళించినారు. ఈ సంచికయందలి మద్రాసు మనకు రానినాడు మద్రాసుభావిగతి అధోగతియే అనువ్యాసమును తిలకింపుడు.

ఇంకను వ్యాసములను తిలకింపుడు. మద్రాసుమట్టి అంతయూ మనదని, దానికి చెన్నపురి అనుపేరు మనము ఇచ్చినదని, మదరాసు అనుపేరుకూడ మనము ఇచ్చినదేనని, ఆదిలో జార్జిటవున్ తెనుగుటవున్అని, మద్రాసులో మొదటిదుబాసీ- మొదటి ముఖ్యవర్తకుడు- మొదటి పోలీసుఅధికారి మనవారే అని మీకు అవగతమగును.

ఇంకను తటిచి చదివితిరేని మద్రాసులో తెలుగు మాట్లాడనివారందరూ అరవలేనా? మద్రాసులో సంకల్పము ఎవరిగోత్రనామధేయములతో? ... లకు మీకు చక్కని మీమాంసలు ... లబ్ధములగును.

ఇంకను తటిమి పఠించినచో మద్రాసులో ఆంధ్ర,అరవ విభేదం యీనాటి కాదనీ; కావున నేటితగాదాకు భ... పడవలసిన అవసరంలేదనీ మీకు ధైర్యము చిక్కును.

ధైర్యము చిక్కినమీద ఓపికప... ఇంకను పఠించినచో మద్రాసులేని ... ధ్రరాష్ట్రము తలలేని మొండెమని, ... ద్రాసు ఇరుగుమీద ఆంధ్రులభవిష్య... క్రిం నిలిచివుండదని హెచ్చరికలు మీ... అంది మీకు కార్యకార్యములు ప్రబో... చును.

కార్యకార్యము ప్రబోధితమైనపిమ్మ... మద్రాసుపోయినచో మననిధులు ... నను చివరిమాట మీ చెవికి ఎక్కదగిన...

చెవికిఎక్కిన తరువాత ఇక మేం... చేయవలసినది ఏమి అని ప్రశ్నించు... న్నారా?

మీరు చేయవలసినది కొండంత ... న్నది. అంతటి మీకర్తవ్యమును తెల... కొను దృష్టితో ఈ సంచికను మరియొ... సారి పఠింపుడు.

పరవకార్యమున పర్యాప్తులు ... నున్న మీనుండి సంపాదకుడు ఈ సెల... సెలవు తీసుకొనుచున్నాడు.

మీరుకూడ ఆంధ్రప్రజాకోటిలో ... ద్రాసు మనదిగా చేసిన మహనీయు... కావలయునని సంపాదకుని వాంఛ.

ఆదిలో జార్జిటవున్ తెనుగుటవున్, ఇచటి నేలకొలత తెలు

ఆదిలో మదరాసు

Gyln Barlow, M A అనే గ్రంథకర్త 'The Story of Madras' అనే గ్రంథంలో ఇట్లు వ్రాస్తున్నాడు.

"The great Majority of the original Indian settlers were not Tamilians but Telugus—written down as 'Gentoos' in the Company's Records '

" ఇచ్చట ఆదిలో స్థిరపడినవారిలో విశేషమంది తెలుగువారు కాని అరవవారు కాదు. తెనుగువారిని కంపెనీ రికార్డులలో 'జెంటూస్' అనేవారు.'

మద్రాసులో ఇప్పుడు జార్జిటవున్ అనే భాగాన్నంతా 1911 పూర్వం బ్లాక్ టవున్ అనేవారు. కోటలోనూ, దానికి సమీపంలోనూ తెల్లవాళ్లు కాపరంవుండే వారు. కాబట్టి దానికి వైట్ టవున్ అని పేరువుండేది. వైట్ టౌన్‌కి అవతల దేశీయులు (నల్లవాళ్లు) వుండేవారు. వారు వుండే ప్రదేశానికి బ్లాక్ టౌన్ అనిపేరు.

బ్లాక్ టౌన్‌లో ఆదిలో నివశించే వారిలో విశేషభాగం తెలుగు వారే. తెలుగువారిని అనాటి కంపెనీవారు జెంటూలు అనేవారు. జెంటూలు విస్తారంగావున్న పట్టణం కాబట్టి బ్లాక్ టౌన్ ఆదిలో జెంటూటౌన్ అని పిలవబడుతూ వుండేది.

H D. Love అనే గ్రంథకర్త Vestiges of Old Madras Vol I అనే గ్రంథంలో ఇట్లు చెపుతున్నాడు 'The Gentu Town was the native town of Madras'—మద్రాసులో దేశీయులు నివసించు భాగమే జెంటూటవున్.

అతడే మరోచోట ఇట్లు చెపుతున్నాడు 'Gentue, Gentoo, Jentue = a Telinga or Person of the Telugu race'— గెంటు, గెంటూ, జెంటు అనగా తెలుగు జాతికి చెందిన మనిషి అని.

అయితే తెలుగువారికి జెంటూ అనేపేరు ఎట్లువచ్చింది ?

ఈపేరు మనకు ఇచ్చినవారు పోర్చుగీసువారు. ఇంగ్లీషువారికి పూర్వమే పోర్చుగీసువారు మన దేశంలో సముద్రతీర పట్టణాల్లో ప్రవేశించి ఫ్యాక్టరీలు స్థాపించి వుండినారు. వారిని మనవారు బుడతకీచులనేవారు. వారు మన వారిని జెంటూలనేవారు. పోర్చుగీసువారు క్రైస్తవులు. క్రైస్త్రవులు కానివారిని (హీదెన్‌లను) వారు జెంటియో అంటారు. తూర్పు సముద్రతీరాన్ని వారు సంబంధం ఏర్పరుచుకున్నప్పట్లో వారికి తారసపడ్డ మొదటి క్రైస్తవేతరజాతి ఆంధ్రులేకాబట్టి జెంటియో అనే పేర్లు ఆంధ్రులికి వారు వుంచారు. ఆపేరే వారితరవాతవచ్చిన ఇంగ్లీషు వారున్నూ చేకొని మనకు వాడారు. ఇంగ్లీషువారు మద్రాసులో ఫ్యాక్టరీ స్థాపించుకొన్న కొత్తలో

*

ఇచ్చట మొదట్లో మాదరపేరుతో వ్యవహరింపబడే అరవ లిప్పుడు మహిమాన్వితులై , అధికారులై వున్నారు.

*

ఇక్కడ జెంటూసు(తెలుగువారు) ఎక్కువగావుండేవారు కాబట్టి దీనికి జంటూటవున్ (తెలుగుటవున్)అని వారు నామకరణంచేశారు.

జంటూటవున్ అనేపేరు మద్రాసుపుట్టిన 1639 మొదలు 1749 వరకు అనగా 110 సంవత్సరాలు బాగా వాడుకలోవుంది. తరవాత క్రమంగా బ్లాక్ టవున్ అనేనామం వాడుకలోకి వచ్చింది.

1640 సంవత్సరం డిశంబరు 29 తేదీనాటి సూరత్ డిస్పాచ్‌లో ఇచ్చటి (అనగా ఇప్పటిమద్రాసు ప్రాంతపు) ప్రజలకి జెంటూలు అనేపేరు వాడబడింది.

1675 అక్టోబరు 1-వ తేదీనాటి ఫోర్టుసెయింట్ జార్జికన్సల్టేషన్లలో ఇప్పటి పెద్దనాయునిపేటగా వ్యవహరింపబడే అప్పటి కుమ్మరిపేటకు జెంటూటవున్‌కి మధ్య కందకం వున్నట్లు చెపుతూవుంది.

1676 జూలై 23-వ తేదీని ఫోర్టుసెయింట్‌జార్జి కోటనుండి లండన్‌లోని కంపెనీకిపోయిన వుత్తరంలో ఇప్పటిజార్జిటవున్ వున్నభాగానికిజంటూటవున్ ... ఉదా

ఆదిలో మదరాసు అంతా ఆంధ్రమయం

గు అడుగుల్లో, భాష తెనుగు, ఉద్యోగులు తెలుగువారు

అంతా ఆంధ్రమయం

*

అరవలు వచ్చేకైనా చాలా రోజులవరకు ఇచ్చట ముందు తెనుగువారిని చెప్పి తరవాత అరవల్ని చెప్పేవారు.

*

హారింపబడింది.

1678 జూలై 13-వ తేదీనాటి ఫోర్టు సెయింటుజార్జి కన్సల్టేషన్లలో జెంటూటవున్ ప్రజలు గవర్నరువద్దకువచ్చి స్కావెంజింగు పన్ను లేకుండాచేయమని ప్రార్థించారనివుంది.

1685 ఆగష్టు 13-వ తేదీనాటి ఫోర్టుసెయింటుజార్జి కన్సల్టేషన్లలో ఇంగ్లండులో రెండవజేమ్సు 1685 ఫిబ్రవరి 6-వ తేదీని పట్టాభిషిక్తుడు అయినదానికి గుర్తుగా జెంటూటవున్‌లో ఏనుగులతో, రాండోళ్లతో పెద్దఊరేగింపు జరిగినట్లుగా తెలపబడింది.

1746 లో ఫ్రెంచివాళ్ళు మద్రాసును స్వాధీనంచేసుకున్నారు. మద్రాసులోని రికార్డులన్నీ వారి ఇండియా రాజధానిఅయిన పుదుచ్చేరి పట్టుకుపోయారు. మదరాసు తిరిగి ఇంగ్లీషువారి స్వాధీనంచేసినప్పుడు కాగితాలుఅన్నీ ఇచ్చారు కారు. అట్లాఇవ్వనివానిలో మద్రాసుపట్నాన్నిగూర్చిన నాయకుని కవులు ఒకటి. 1749 లో ఈపాత కాగితాలన్నీ చేర్చి పాపయ్య బ్రాహ్మడనే దుబాసిచేత భాషాంతరీకరింపచేసి లండన్‌పంపారు. అట్లు పంపుతూ నాయకుడిచ్చిన కవులును గురించికూడా కొన్నిసంగతులు వ్రాయించి పంపారు. ఆవ్రాయించినదాంట్లో మద్రాసు కవులు ఇచ్చిన శ్రీరంగరాయలు జెంటూరాజనీ, ఆతడు ఈప్రదేశం ఎప్పుడూ జంటూటవున్‌గా చూడబడాలని అభిలషించాడనీ చెప్పబడివుంది.

ఇట్లు ఈపైన ఉదాహరించిన చారిత్రకాధారాలన్నీ జార్జిటవున్‌కి జంటూటవున్ అనగా తెనుగుటవున్ అనేనామం వుండడాన్ని నిరూపిస్తూవున్నాయి.

దీనికి జంటూటవున్ అని నామం వుండడమేకాదు ఇక్కడ అప్పటి నేలకొలతకూడా జంటూ అడుగుల్లోనే పరిగణింపబడేది. Vestiges of old Madras లో ఈవిషయం ఏమని వ్రాయబడిందో చూడండి

'The Gentu foot of Surface, the recognized unit of land area, which will be frequently mentioned in the sequel, was equivalent to 60 square feet English'

పేరు, నేలకొలతలోనే కాకుండా ఆదిలో ఇచ్చటి ఉద్యోగులకు జెంటూభాషాజ్ఞానం వుండవలసివుండడం విధాయకమై వుండేది.

1687-వ సంవత్సరం సెప్టెంబరు 28-వ తేదీని కంపెనీవారికోర్టు
ఆఫ్ డైరెక్టర్సు మద్రాసులో
ర్పొరేషన్ ఏర్పాటుకి ఆజ్ఞ
రు. 'ఆకార్పొరేషన్ ఆఫీసు
కాలన్నీ ఇంగ్లీషులోనేవుంచబ
టవున్ క్లార్కు ఇంగ్లీషువా
వుండాలి. కాని అతనికి పోర్చు
జెంటూభాషలు రెండూ వచ్చి
డాలి' ఇది కంపెనీవారి ఆర్డరు

మద్రాసు కార్పొరేషన
ఇట్లు జెంటూభాష ప్రధానంవ
చడమే కాకుండా జెంటూ
నిధులు బహుళంగా వుండేవ
పైన ఉదాహరింపబడ్డ ఆర్డర
నే కార్పొరేషన్ ప్రతినిధులు
గ్గురు ఇంగ్లీషువారుగా, ము
పోర్చుగీస్‌వారుగా వుండాలి. వి
త్తా ఏడుగురు జెంటూలు, మహ
దీయులు అయి వుండాలనివుంది

ప్రతినిధులవిషయంలోనే క
డా నోటీసు బోర్డులలో అంట
కరపత్రాలలోకూడా దేశీయ
ల్లో తెనుగు ప్రాధాన్యంవహి
వుండేది. ఆరోజుల్లో మద్రాసు
చి సేవకుల్ని ఎగుమతిచేయడం
డేది. 1683-వ సంవత్సరం
బరు 13-వ తేదీని ఈ ఎగుమ
నిరోధిస్తూ కంపెనీ అధికారి
ఒకనోటీసు తయారుచేశారు.
నోటసు ఇంగ్లీషు, పోర్చుగీసు,
టూభాషల్లో వ్రాయబడి ఊ
నాలుగు ముఖ్యస్థలాల్లో ప్ర
అందరూ చూడ్డం నిమిత్తం ప
బడింది

వ్రాతనుబట్టే కాకుండా [illegible] షయాన్నిబట్టికూడా ఆనోటీసు జెంటూ'కి అనగా తెలుక్కి ఆధి త్యం ఇస్తూవుంది. 'మా ఇంగ్లీషు, [illegible]గీసు, జెంటూ ఆఫీసర్ల కంద తూ తెలియచేసేది ఏమనగా...' [illegible]గా వుంది.

[illegible]యలో, నేలకొలతలో, ప్రతినిధి త్వంలో, ఉద్యోగికి రావలసివుండ [illegible]లో, నోటీసులలో, ఉద్యోగులలో తెలుగువారికి, తెలుగుభాషకి ప్రా ముఖ్యం వుండడమేకాదు ఆనాటి స్కూళ్ళల్లోకూడా దేశీయుల్లో తె లుగువారికి, దేశభాషలో తెనుక్కి మాత్రమే ప్రాముఖ్యంవుండేది.

ఊళ్ళో నివశించే జనులమీద మొదటిసారి విద్యకొరకు పన్ను వేసి [illegible]దాయమానంవల్ల స్థాపింపబడ్డ స్కూ ళ్ళు జెంటూలకు, మహమ్మదీయుల , ఇతర ఇండియన్లకు ఇంగ్లీషు భాష నేర్పడానికి ఉద్దేశింపబడ్డా యి.

మద్రాసు ఫ్యాక్టరీ ఏర్పడ్డ 37 సంవత్సరాలకి అనగా 1677 లో లండన్‌నుంచి కంపెనీవారు రాల్ఫ్ [illegible] అనే మేష్టర్నిపంపారు. అతడు క్కడ స్కూలునిర్వహిస్తూ విద్య ర్థులకి ఉచితంగాచెప్పే ఏర్పాటు. స్కూలికి కోటలోని ఇంగ్లీషువా రే [illegible] ఊళ్ళోని పోర్చుగీసువారు, జెంటూలుకూడా రావచ్చు.

ఇన్నివిధాల మదరాసు ఇతిహా సంయొక్క ఆదిపర్వంలో తెలుగు వారికి, తెలుగుభాషకి విశేషమైన ప్రాధాన్యంవుండేది. దేశీయులవిష యం ఎప్పుడు చెప్పవలసివచ్చినా పాతరికార్డులలో 'జెంటూ' లే కని పిస్తారు కాని ఇతరులు కనిపించరు దరిమిలా కొంతకాలానికి అరవలు వచ్చేరు. అప్పుడైనా ఏవిషయం లోకాని ముందు తెనుగువారిని చెప్పి తరవాత అరవవారిని చెప్పే వారు. కాని నేటిగవర్నమెంటు రికార్డులలో ఈస్థితిఅంతా మారిం ది. ముందు అరవల్ని చెప్పి, తర వాత తెనుగువారిని చెపుతారు. ఒకనాడు అరవవారికి పాలకులమై, ప్రభువులమైవున్న మనం ఇప్పుడు వారిచేత పాలింపబడుతూ, వారికి దాస్యంచేస్తూవున్నాం.


అసలు ఆదిలో ఇక్కడ అరవ లులేరు. వచ్చినతరవాతనైనా వా రిని ఇంగ్లీషువారు అరవలుగా గు ర్తించలేదు. వారిని మలబారువా ళ్ళు అనేవాళ్ళు. మనదేశానికి తొ లుదొల్త వచ్చిన పాశ్చాత్యులలో పోర్చుగీసువారు మొదట మలబారు తీరాన్ని కాలుపెట్టేరు. మలబారు భాషతో వారికి పరిచయంఏర్పడ్డ ది. తీరాన్నిచుట్టి రావడంలో వా రికి పరిచయంఅయిన అరవంకూ డా మలబారుభాషలాగే వుండేది. కావున అరవభాషని మలబారు భాష అనీ, అరవల్ని మలబారువా ళ్ళని పోర్చుగీసువారు వ్యవహరించే వారు. పోర్చుగీసువారినిపట్టి ఇం గ్లీషువారున్నూ అదేపేరు అరవలకి వాడేవారు. మద్రాసులో మూరు పేరుతో వ్యవహరింపబడే అరవ లిప్పుడు అక్కడ అధికారులై వు న్నారు.

Mrs Frank Penny అను గ్రం థకర్త Fort St George - Madras అనే తనగ్రంథంలో 12–వ పుటలో ఇట్లు వ్రాస్తున్నాడు: 'The Native settlement was called at first, Gentu Toun, and afterwards Black Town, from the colour of its inhabitants' 'దేశీయులు వుండేభాగం మొదట జెంటూటవు న్ అనేవారు. దరిమిలాను అచ్చ టి నివాసుల రంగునిబట్టి బ్లాక్‌టౌ న్ అనేవారు.'

అయితే ఒకసంగతి. జెంటూ టౌన్ బ్లాక్‌టౌన్ కాకపూర్వం మలబారుటౌన్ అనికూడా వ్యవ హరింపబడుతూవచ్చింది. మలబార్ టౌన్ అనేపేరు మొదటిసారి 1681 లో అనగా మద్రాసు ఏర్పడ్డ 41 సంవత్సరాలకి వాడబడినట్లు రికా ర్డులు సాక్ష్యం ఇస్తూవున్నాయి. ఈసందర్భంలో లవ్ అనేగ్రంథ కర్త ఇట్లు తెలుపుతున్నాడు: 'It is noticeable that the appellation Maladar Town is now beginning to displace GentuTown, thus marking the increasing number of Tamil inhabitants' 'జెం టూటౌన్‌కి మలబార్‌టౌన్ అనే పేరు వాడుకలోకి వస్తూవుండడం గమనించతగింది. తమిళులసంఖ్య హెచ్చుచుండుటను ఇది సూచిం చును.'

ఆదిలోనున్నవారి ఆధిక్యం క్ర మంగా డిందుపాటుపొందడం— మ ధ్యవచ్చి మూరుపేరుతో వ్యవహ రింపబడుచుండిన అరవవారు ఇచ్చ ట అధికులుకావడం విధివైపరీత్యం.

తెలుగువాళ్ళు ఇప్పటికైనా కళ్లు తెరుస్తారా!





సారథిఫిలుమ్సువారి 'మాలపిల్ల'లోని
కొన్ని దృశ్యములు, పాత్రలు.





మన భవిష్యచ్చక్రం మద్రాసు యిరుసుమీదనే తిరగవలసివుంది.

మద్రాసు మనం విడిచిపెట్టరానిది

రాష్ట్రనిర్మాణం అంటే కొళ్ళగంప నెత్తిని పెట్టుకుపోవడగా ?

"ఆంధ్రయువకుల్లారా! సర్కార్లకూ, రాయలసీమకూ, నెల్లూరికీ చెందిన వర్థమానచంద్రుల్లారా! పదండి. మద్రాసులో ప్రవేశించండి, అక్కడ ఆంధ్రులసంఖ్య హెచ్చు అనిపించండి. మద్రాసు జీవంఅంతా ఆంధ్రులచేతులో వుండనిపించండి"

రచయిత :

పండిత శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి

(ప్రబుద్ధాంధ్ర సంపాదకులు.)

ఆంధ్రరాష్ట్రం కావాలని వుబటపడడమే కాని, మనవారు, ద్రాసుమాట తలవడమే లేదు. మన భవిష్యచ్చక్రం మద్రాసు యిరుసుమీదనే తిరగవలసి వున్న గుర్తించడం లేదు.

మద్రాసు నగరం, ఆదిలో, ధ్రదేశంలోదే అనేమాట అలా చుదాం.

ఆదిలో, అక్కడ, మన ఆంధ్రుకే పెద్దసంఖ్య అనీ, మనదే పైఖ్య అనీ అనేమాట కూడా గా వుంచుదాం.

మద్రాసు, ఇటు ఆంధ్రరాజ్యా అటు అరవరాజ్యానికీ చివళ్ళది. కాని, ఆంధ్రుల రక్తం క్కడ గడ్డకట్టుకుపోయింది.

మనం ఆంధ్రరాష్ట్రం కోరుతూన్నాము. అరవలున్నా అని ళరాష్ట్రం కోరతా రనుకుందాం.

వారు కోరకపోయినా, మనం విడిపోతే వారికి ప్రత్యేకరాష్ట్రం యేర్పడనే యేర్పడుతుంది.

అప్పుడు, మనం, మనరాజధాని, అనంతపురంలోనో, యిటు బెజవాడలోనో పెట్టుకుంటా మనకుందాం.

అరవలు, తమరాజధాని, అటు తంజావూరిలోనో, యిటు తిరుచునాపల్లిలోనో యేర్పరుచుకుంటా రనుకుందాం.

ఇక మద్రాసు యేమవుతుందీ?

నిజానికి, యీ రెండు రాజ్యాల రాజధానులూ స్థలాంతరాలకు వెళ్ళిపోవడమే వస్తే యిక అది యెవరి దయినా వొకటే.

కాని అది అలా జరుగుతుందా? అది సంభవమా?

మద్రాసంటే రాజధానిగానే నిర్మించబడ్డ నగరం. రాజధానిగానే వృద్ధిపొందిన నగరం

రాజధానికి వుండవలసిన హంగులన్నీ పూర్తిగా నేర్పడ్డ నగరం.

మద్రాసులో వున్న దివ్యభవనాలన్నీ, రాజభవనాలన్నీ, బ్రహ్మాండమైన ఒక్కొక్క ప్రతిష్ఠాపనయొక్క కార్యస్థానాలన్నీ, వొక్కొక్క చదరపుగజం వేలకొద్దీ పోసికొని, లక్షలకొద్దీ ఖరీదు చేసేటట్టు తయారుచేసిన బజారు అంతా, పాడుపెట్టి, నాశనం చేసి, నేలమట్టంచేసి మళ్ళీ అరవలూ మనమూ చెరొక రాజధానీ మొదణ్ణుంచీ నిర్మించుకుంటా మంటే బ్రిటిషుపార్లమెంటువా రొప్పుకుంటారా?

అరవలో, మనమో — ఎవరో వొకరది స్వాధీనపరుచుకుని, రెండోవారు మరొక నగరం నిర్మించుకోడానికి బదులు ఉభయులూ దాన్ని విడిచిపెట్టి వెళ్ళిపోతా మనడం ఉన్మాదలక్షణం కాదూ?

ఇప్పు డున్న పరప్రత్యయనేయ స్థితిలో మనం విడిచిపెట్టివచ్చేసినా అరవలు విడిచిపెడతారా? మనం దాన్ని, వారి కొక్కరికే ధారపోసి రావడం వివేకం అనిపించుకుంటుందా?

శ్రీబాగు వొడంబడిక యీ

పరిస్థితులకు ప్రతికూలంగా వుండడం మెరుగుదుము.

దాని ప్రకారం నడుచుకోకపోతే, రాయలసీమవారు, "మాకు రాష్ట్రమే వద్దు" అని విడిపోయే పరిస్థితు లేర్పడతా యంటే శ్రీబాగు వొడంబడికనే మేము శిరసా వహిస్తాము.

రాయలసీమవారు సంతృప్తులు కావడమూ, యావదాంధ్రులూ వొకటి కావడమూ, ఆంధ్రరాష్ట్రం యేర్పడడమూ వస్తే వీటి ముందు మద్రాసునగరం అరవలపాలు చెయ్యవలసివచ్చినా మేము విచారించము.

కాని, శ్రీబాగు వొడంబడిక సవరించవలసిన అవసరం లేదూ?

దాన్ని సవరించడాని కవకాశాలు లేవూ?

భారం అంతా రాయలసీమవారి మీద వున్నది.

చిత్తూరు నెల్లూరి వారిమీద కూడా చాలా వున్నది.

అయితే: ఆవుభయులకూ అనుమానాలూ, అసంతృప్తీ, స్పర్థా మళ్ళీ తలయెత్తకుండా వుండేట్టు నిజాయితీ కనపరచవలసిన—ఔదార్యం ప్రకటించవలసిన—ఆంధ్రుల సర్వతోముఖాభివృద్ధికి పునాదులు వేసి దోహదం చెయ్యవలసిన బాధ్యత మన సర్కారులవారి మీద వున్నది.

ఇలాగ, అందరిమీదా తలోక భారమూ వుండడంవల్ల, ఇప్పుడు ఆంధ్రజాతి అంతా యేకమై, సంఘీభావం వల్ల కలిగే శక్తిని సహజమైన సత్తాతో మిళితం చేసి అభ్యుదయము పరంపరాభివృద్ధి సాధించుకోవలసి వున్నది.

ఏతావతా:

మద్రాసు మనది.

"మాది" అని బ్రిటిషువారిని వొప్పించడానికి తగిన అవకాశాలూ, ఆధారాలూ కూడా వున్నవి.

ఇక కావలసిం దల్లా కచ్చితంగా మాట్లాడడం. మొగమాటపడక పోవడం

భేల్లాకప్పట్టు పట్టడం.

శ్రద్ధ అంతా దానిమీద కేంద్రీకరించడం.

అన్నిటికీ మూలం యితరోద్యమాలకంటే మన కిదే ప్రధానమైన దని స్థిరపరుచుకోవడం.

"యశో వా, మృత్యుర్వా" అని దీక్షపట్టి కార్యక్రమం ప్రారంభించడం.

ఇంత చేసినా ఫలితం కలగ దని తోస్తుందా? అప్పుడు వేమవరపు రామదాసుపంతులుగారి ప్రతిపాదన స్వీకరించడం

ఎలా గయినా మనం మద్రాసు విడిచిపెట్టడానికి వీలులేదు. విడిచిపెడితే చాలా చిక్కు లున్నవి.

చెన్నపట్నం అంటే నరకమా?

చెన్నపట్నం మన రాజ్యంలోది. మన దేశంలోది. మనది.

అది మన చెన్నప్పనాయని పేరిట నిర్మించబడ్డది.

మన పాలకు డైన గవర్నరు అక్కడున్నాడు.

అక్కడ మన హైకోర్టున్న
మన విశ్వకళాపరిషత్తున్ను అక్క
వున్నది.

మన వ్యాపారం అక్కడ
గారం పండిస్తున్నది.

ఆర్థికరాజకీయవిషయాల
మన జీవనస్రవంతి అక్కడ ప్రా
భం అవుతున్నది.

కాని, చెన్నపట్నం అంటే
వాళ్ళకి భయం.

మనవాడు అక్కడికి వెళ్ళలే
వెడితే వుండలేడు.

ఇప్పటికిన్నీ సముద్రాలు దా
బర్మా వెడతాడు. ఆఫ్రికా
తాడు. ఇంకా యెక్కడ కెక్క
కో వెడతాడు, కాని చెన్నపట
కేసి చూడడు.

ఏం?

అక్కడ ముళ్లున్నాయా?

అడుగుపెడితే అక్క
పోతామా?

అది నరకమా?

ఆశ్చర్యకరంగా వున్న దిది.

మన కున్న పెద్దనగరాలు
డు.

మొదటిది చెన్నపట్నం, రెం
ది హైదరాబాదు.

రెండూ రాజధానులు.

మన తాహతుకి సరిపో
లక్ష్మీనిలయాలు.

అయితే యేమి లాభమూ!

చెన్నపట్నం అరవలు ఆక్ర
చుకున్నారు. హైదరాబాదు మ
రాష్ట్రులు స్వాధీనపరుచుకున్నా

మద్రాసు ఇప్పుడు, మనకి దే

ని దేశం. హైదరాబాదు ఖండం ని ఖండం.

హైదరాబాదులో యెక్కువ ఖ్య అయినా మనకున్నది. కాని పట్నంలో అది కూడా పోగొ కున్నాము.

ఏఆఫీసు చూసినా, ఏఫర్మ ాసినా, ఏకంపెనీచూసినా, ఏ త్తి చూసినా చెన్నపట్నంలో వలేవున్నారు. అన్నింటిలోనూ నవాళ్లు తక్కువ. మనవాళ్లు లే నే యెక్కువగా వున్నవి.

గోవిందప్పనాయకవీధి, గిడ్డంగి , బండరువీధి, మింటువీధి, చై బజారు—అన్నీ ఆంధ్రప్రాబల్యం వుం... ఇప్పు డవన్నీ గుజరాతీ క్రమించారు, మార్వాడీ లాక్ర ంచారు. కిళ్లీల దుకాణం దగ్గర ంచి, కాఫీహోటలు దగ్గరనుంచి ారంభించి డబ్బు సంపాదిస్తూ ద్ద వ్యాపారాలు కూడా వొక్కొ ్టే అరవ లాక్రమిస్తున్నారు.

హో అండు కో, వావిళ్ళప్రె , ఆంధ్రపత్రికప్రెస్సు, లోధ్ర స్సు—మొదలైన తెనుగు ప్రె ులు పెద్దవే కొన్ని వున్నవి, కాని వల ప్రెస్సులకు వెడితే గాని క్కడ తెనుగుపనులు కావు.

తరతరాలుగా అక్కడ నివసి న్న తెనుగువారున్నారు. నూ యాభై యేళ్ళకిందట అక్క ళ్ళి స్థిరపడ్డవారుకూడా వు ్నరు. కాని వారి కెవరికీ జాతీ దృష్టి లేదు.

బస్సుకండక్టర్లు, బస్సుడైవర్లు, ట్రాం కండక్టర్లు, ట్రాం డ్రైవర్లు, పోలీసు కాన్ స్టేబిల్సు, రిక్షావాళ్ళు, కూలీలు—కూడా తెనుగువాళ్ళు న్నారు, గాని అరవలలాగే వుంటారు. ఏసర్కార్లనుంచేనా, యేనెల్లూరినుంచేనా, యేరాయలసీమనుంచేనా, యేకాకతీయసీమనుంచేనా వెళ్ళిన మనవారిని వారు అరవంలో మాట్లాడుతూ దబాయిస్తారు.

పోనీ, యిక్కణ్ణుంచి వెళ్ళినవారేనా జాతీయదృష్టితో వున్నారేమో అంటే మొదణ్ణుంచీ—దరిమిలా అయినా చాలా కాలంనుంచీ అక్కడ వున్న మనవారిని చూస్తే చీదరించుకుంటారు. "మద్రాసు తెనుగువాడురా" అంటూ యీసడిస్తారు. తాము దేవేంద్రుడి కొడుకులమనీ, మహామహుల మనీ విర్రవీగుతూ నవ్వులపాలవుతూ వుంటారు.

ఉన్న వారందరూ యిలాగ గుంటపువ్వులు పూస్తూవుంటే కొత్తవారు అక్కడికి వెళ్ళి వుండడం చాలా తక్కువ.

అరవలలో ఏమాత్రం ప్రతిభ వున్నవాడయినా మద్రాసు ప్రవేశిస్తాడు. ఎంత గతిలేనివాడయితే అంత తొరగా ప్రవేశిస్తాడు.

దమ్మిడీలతో రోజు గడుపుతాడు. సంపాదిస్తాడు. స్థిరపడతాడు. ఇల్లు కడతాడు. మద్రాస్ సిటిజెన్ అయిపోతాడు. ఇక అక్కణ్ణుంచి కదలడు.

మనవాడు వెళ్ళనే వెళ్ళడు. వెడితే డబ్బున్నవాడే వెడతాడు. అక్కడ సంపాదించడం పెట్టుకోక ఇంటిదగ్గిరనుంచి తెప్పించుకుంటాడు. దర్జాగా ఖర్చుపెడతాడు. చివరికి కాళీపర్సుతో యింటికి వచ్చి చేబదు లిచ్చినవారికి నోట్లు రాస్తాడు.

ఇప్పుడు మద్రాసులో వున్న అరవలాయర్లలో, అరవడాక్టర్లలో, అరవవర్తకులలో, అరవపనివారిలో, అరవగుమాస్తాలలో అరవఆఫీసర్లలో, అరవఎడిటర్లలో చాలామంది—అందరూ అని చెప్పవచ్చు—జిల్లాలనుంచి వచ్చి ప్రవేశించి స్థిరపడినవారే కాని తరతరాలుగా చెన్నపట్నానికి చెందినవారు కారు.


మన జిల్లాలలో హైకోర్టుకి అలంకారాలుగా వుండతగ్గ లాయర్లున్నారు అశ్వినీదేవతలను మించే డాక్టర్లున్నారు. ఇంకా అనేకరకాలవారున్నారు. కాని వొక్కరూ మద్రాసు ప్రవేశించరు.

ఇంతెందుకూ ?

మనలో రాజకీయంగా పనిచేసేవా రెందరో వున్నారు. "ఇతర ప్రాంతాలలో వొక్కొక్కడే వున్నాడు, కాని మా ఆంధ్రదేశంలో అనేకమంది నాయకులున్నా" రని మన పట్టాభిసీతారామయ్యగారు మొన్నమొన్ననే గాంధిగారికి చాలాసేపు బోధించి వచ్చారు. కాని వొక్కరూ మద్రాసు ప్రవేశించరు.

మద్రాసు మనకు రాజధాని.

[౯ పుట చూడుడు.


సారథివారి
దసరా కానుక
ఆంధ్రదేశమంతటా ఈ నెల
25 తేదీ విడుదల
మాలపిల్ల
డైరక్టరు :
గూడవల్లి
రామబ్రహ్మం.
నెల్లూరు వినాయకసినీమా.
తెనాలి సత్యనారాయణటాకీస్.
గుంటూరు ఫిలిప్సుటాకీస్.
బెజవాడ దుర్గాకళామందిరం.
బందరు బృందావన్ టాకీస్.
రాజమండ్రి హనుమాన్ టాకీస్.
కాకినాడ క్రౌన్ టాకీస్.
విశాఖపట్టణం పూర్ణథియేటర్.
శికింద్రాబాద్ రాజరాజేశ్వరిటాకీస్.
బెంగుళూరు సాగర్ టాకీస్.
మ్యూజిక్ డైరక్టర్ :
భీమవరపు నరసింహారావు.
మాలపిల్ల
వివరాలకు :—
సరస్వతీటాకీస్ లిమిటెడ్, బెజవాడ.

ద్రాసులో మనకి భాగంరానినాడు మద్రాసుభావిగతి అధోగతియే.

మద్రాసు ఆంధ్ర తమిళ రాజధాని కావాలి

'ఆంధ్రులమీద అభిమానముచేత కాకపోయినను మద్రాసు భావిక్షేమము నుపలక్షించియైనను మద్రాసును ఆంధ్ర తమిళ రాష్ట్రములకు రాజధానీ నగరముగ చేయవలయును. చేయరా? మద్రాసే లేకుండాపోవును.

1639 సంవత్సరములో తూర్పు ఇండియాకంపెనీవారికి తూర్పు సముద్రతీరమున ఫ్రాన్సిసుడే అను ఒర యేజంటు. అతడు చంద్రగిరి రాజుదగ్గరనుండి ఇప్పుడు చెన్నపురి యున్న ప్రదేశమును కొని ఆంగ్ల వర్తకస్థానముగ చేసెను. చెన్నపురియందలి రమ్యదృశ్యములలో ఒకటియైన సెంటుజార్జికోట ఫ్రాన్సిసుడే దొర నిర్మించినదే.

ఏముహూర్తమున ఫ్రాన్సిసుడే దొర ఈపురమునుకట్ట శంకుస్థాపన చేసెనో కాని అనతికాలముననే అభివృద్ధిపొంది ఇప్పుడు హిందూదేశమందలి మహానగరములలో తృతీయస్థాన మాక్రమించుచున్నది. ఇది రైలుస్టేషనులు. పది దినపత్రికా కార్యాలయములు. ఆరు కళాశాలలు. లెక్కింపరానన్ని ఉన్నత విద్యాలయములు. మహాపురుషుల శిలాప్రతిమలతో, మ్యూజియము, పీపుల్సుపార్కు, రాబిన్సనుపార్కు, నేపియరుపార్కు మొదలగు మనోహరదృశ్యములతో, హైకోర్టు, లా కాలేజి, ఇత్యాది బ్రహ్మాండమైన భవనములతో నేడు నితాంతవైభవమున చెన్నలరారుచున్న ఈచెన్ననగరము ప్రభుత్వమువారు జాగ్రత్తవహింపనిచో చెన్నుదఱిగి విన్నబోయి చూపఱకు విచారముకొల్పు శిథిలావస్థ పొందునన్నచో నేటివారికి ఆశ్చర్యము కల్గక మానదు. కాని నిజ మట్టిది.

ఒకసారి కృష్ణాపత్రిక వ్రాక్రుచ్చినట్లు మద్రాసునగరము రెంటికిని జెడిన రేవడయైనది. చెన్నపురి ఏ జాతికిని నడిబొడ్డుఅయి అంది పొందని పట్టణము. అది తమిళనాడునకు, మలబారునకు ఉత్తరము, తెలుగు మాగాణికి దక్షిణము, కర్ణాటదేశమునకు తూర్పు- వ్యవహారరీత్యా ఆంధ్రకర్ణాట తమిళ మళయాళ దేశీయు లీనగరమున నివాసము లేర్పఱచుకొనవలసి వచ్చినది. ప్రత్యేకజాతివ్యక్తిత్వమునకు మద్రాసు దర్పణము కాదు. 'చౌచౌ' నాటకమునకు వలె దాని బ్రతుకు సంకరమైపోయినది. ప్రత్యేకవ్యక్తిత్వములు గల ఆంధ్ర కర్ణాటతమిళ మళయాళ దేశీయులకు 'ఉమ్మడిగొడ్డు' సామ్యముగ నున్న మద్రాసునగరమున కెప్పట్టున నైన ముప్పు తప్పదు.

1919-వ సంవత్సరపు ఇండియా గవర్నమెంటు ఆక్టుతో చెన్నపురి దురదృష్టపు రేఖ బయలుబడినది. ఆ ఆక్టు భాషాప్రయుక్తరాష్ట్రనిర్మాణమున కొప్పుకోలిచ్చినది. 'మాన్టాళ్ఫ్ఫు మురిపించిన నగుమంత్రపు' రాజకీయపరివర్తనము రాకుండినచో ఆంధ్రు లీనాటికే ప్రత్యేకరాష్ట్రసంపాదన మొనర్చి యుందురు. ఇప్పుడైనను అచిరకాలములోనే ఆంధ్రరాష్ట్రనిర్మాణ మగు సూచనలు చూపట్టుచున్నవి.

ఇంతవఱకు మన కడ్డుదగులుచున్న తమిళసోదరులు, కాంగ్రెస్ ప్రముఖులు కూడ ఆంధ్రరాష్ట్రనిర్మాణమునకు సుముఖులై యున్నారు. కావున రేపో, మాపో ఆంధ్రరాష్ట్రనిర్మాణము తప్పక కాగలదు. కృష్ణాతీరస్థమగు విజయవాడ పురముననో మరియొకచోటునో హైకోర్టు, శాసనసభ, నిర్మించుకొని ఆంధ్రులు మద్రాసునగరముతో అంటు వదల్చుకొందురు.

అందుతో మద్రాసునగరమునకును, ఆంధ్రులకును గల అంటువదలిపోవును. మద్రాసు నందలి కుళ్ళాయిసీళ్ళను, నెల్లూరుబియ్యమును వదలి ఆంధ్రులు బెజవాడ ఎప్పుడు వత్తురో అప్పుడే చెన్నపురి ప్రస్తుత ప్రతిభ కోల్పోవును.

మద్రాసు ఆంధ్ర తమిళ రాజధాని కావాలి

పులిమీఁదపుట్ర యన్నట్లు విశాఖపురి నూతనముగ నిర్మింపబడ్డ నౌకాశయముతోడ్పాటున మదరాసునగరవర్తకవ్యాపారములలో కొంతవరకు కబళించి వేయుచున్నది.

ఆంధ్రులు విసర్జించుటతోడనే మద్రాసు మధ్యమస్థానమును పోగొట్టుకొని తమిళరాష్ట్రమునకు మారుమూల యగును. అందుపై సౌకర్యార్థము తమిళులు తమరాష్ట్రరాజధాని కావేరీతీరస్థమగు తంజావూరునకేని, మఱియెక్కడికేని తీసికొనిపోవుదురు.

ఒకరాష్ట్రమునకు రాజధాని యగుటకై చెన్నపురికి సౌకర్యములు తక్కువ. ప్రకృతి అనుగ్రహించని పట్టణ మిది. ఈనగరసమీపమున గొప్పజీవనది యేదియు ప్రవహించుట లేదు. విజయనగరమున తుంగభద్ర, బెజవాడను కృష్ణ, తంజావూరున కావేరి, అయోధ్యను సరయు, కలకత్తానగరమున హుగ్లీ, రాజమహేంద్రవరమున గోదావరి, వారణావతమున గంగ, ఆ యాపట్టణము లొకప్పుడు మహాసామ్రాజ్యములకు రాజధాను లగుటకు ముఖ్యకారణములు. మద్రాసున కట్టిభాగ్యము లేదు. కూముస్రవంతి యున్నదందు రేమో?.

ఈచెన్నపురి ...కలకత్తాకు వలె సస్యవంతములు సారవంతములును నగు భూములమధ్య నున్నదా? లేదు. బొంబాయికి వలె ధనవంతమై భాగ్యభోగ్యముల కాకరమైనదా? కాదు. వారణాసికి వలె యాత్రాస్థలమా? కాదు. అయోధ్యకువలె నిది పురాతనపత్తనమా? కాదు. విశాఖపురికి వలె నిందు ప్రకృతిసిద్ధమైన నౌకాశయ మున్నదా? లేదు. ఆంధ్రకర్ణాటతమిళదేశములలో నొక్క దేశమునకైన నిది మధ్య నున్నదా? లేదు.

ఇన్ని 'లేదు కాదుల'తో కూడిన మద్రాసునగరము భావిగతి అధోగతి యని వేఱ చెప్పవలయునా?

తమిళాంధ్రదేశీయులచే విడనాడబడి పూజాపురస్కారములు లేని దేవాలయము వలె నానాటికి తీసికట్టై కొంతకాలమునకు మద్రాసు నగరము చరిత్రపరిశోధకుల మనఃపథముల తక్క తక్కిన తావుల విస్మృతి గనును. హంపీవిజయనగరము వలె మదరాసాక్కదినమున భస్మీపటలము కాను. 'ఉరగదష్టుని మేని నెత్తురును వోలె,' క్షయరోగపీడితుని వోలె, క్రమక్రమముగా దిగనారి 'సర్వముం గదలంజేయు కాలమూర్తి'తో మద్రాసునగరము శికస్తుపడిపోవును.

అనంతకాలగర్భమున ఏమి ఇమిడియున్నదో సూక్ష్మముగ గ్రహింప వీలున్నది ఒక్కొక్కప్పుడు.

ఇది శాపముకాదు. చరిత్రపత్రమున స్పష్టముగ కనిపించుచున్న విషయము నిందుపట్టణము బెండుపడునని ఇట్లు చెప్పుటకు మీకు నోరెట్లాడినది అని కొందరుప్రశ్నింపవచ్చు. ఆపృచ్ఛకులకు విజయనగరముగతి ఏమైనది, బీజపురముగతి ఏమైనది అనిమనము అడగ ఉండును.

సరే, కృత్రిమపరిస్థితులలో గిన మద్రాసును యథారీతిని యుంచుటకు ఏమైన కృత్రిమ తులు కలవా అను ఆలోచన వురకు కలుగును. లేకేమి? ఉన్న మద్రాసును యథారీతిని నిలిపి చుటకు కృత్రిమపద్ధతులు ఉన్న

స్థలము ఆంధ్రులదే అయి అరవలుకూడ ఇక్కడ చిర ముగ ఉంటున్నారు. ఇందులో రిని పొమ్మనినను ఆజాతికికష్ట నష్టము కలిగించుటయే యగ ఆజాతికి కష్టము, నష్టము కలు యేకాక మద్రాసు ఇప్పుడు ధానికి ఉన్న మధ్యస్థా[illegible]ను కొ పోవును. ఈకోలుపో[illegible]ట ద తనమునుగడను కోలుపోవుట యగును.

కాగా, ఇప్పుడేమిచేయ యును?

మద్రాసులో అరవలకు, ధ్రులకుకూడ భాగమీయవల ను. ప్రజ్ఞామతియైన పానగల్ వు ఈసూచనకు ఆద్యబ్రహ్మ. భాసంపన్నులైన రామదాసు తులుగారు దీనికి ప్రచారకమం

మద్రాసుభావిని అధోగతి లు చేయకుండ నుండవలయున చో మద్రాసును ఆంధ్రరాష్ట్ర నకును, తమిళరాష్ట్రమునకు రా ధానీనగరముగ చేయవలయు రామదాసుపంతులుగారు నూ

[౬౦ పుట 3 కాలమ్ చూడు

మద్రాసులో అరవం మాట్లాడగలవారంతా అరవవాండ్లైనా !?

మద్రాసు అరవపట్టణమా?

మద్రాసులో అరవం ప్రధానం కావడానికి కారణం క్షుద్రవృత్తులవాళ్లు, కాఫీహోటళ్ళవాళ్లు అరవవారు కావడమే కాని మద్రాసు అరవదేశంలోది కావడం కాదు.

అరవం మాట్లాడగలవారంతా అరవవాండ్లనీ- యీ లెక్క ప్రకారం మద్రాసులో అరవం మాట్లాడకలిగినవారు 'మెజారిటీ' గా వున్నారు- కాబట్టి- మద్రాసు అరవపట్టణం అన్నారట కొందరు వితండవాదులు. ప్రస్తుతం మద్రాసు పట్నం- అరవకదంబం (అనగా అన్నికూరలు, పులుసు, చారులతో కలిపిన అన్నపుముద్ద; అరవదేశంలో యిది చాలా పాప్యులర్) మాదిరిగా కలగాపులగంగా వున్నా, చారిత్రకంగా ఆంధ్రులదన్నమాట అందరూ ఒప్పుకొన్నదే. యీపట్నం బ్రిటిషువారి చేతిలోనికి వచ్చిన తరువాత వారి ప్రాపకం కోసం హెచ్చుగా పాకులాడింది అరవవారు. ఉద్యోగాలకు తెలుగువారు యీవిధంగా ప్రాధేయపడలేదు.

ఎందుకంటారా? ఇంగ్లీషువారు మదరాసులో ఫ్యాక్టరీ స్థాపించేనాటికిన్నీ, దరిమిలా చాలాకాలంవరకున్నూ ఆంధ్రులు ఈప్రాంతంలో పాలకులయివున్నారు. చంద్రగిరిలోనే కాకుండా తంజావూరులో, మధురలో పాలకులైవున్నారు. ఆ రోజుల్లో * అట్లు పాలకజాతులయివున్న ఆంధ్రులు ఆంగ్లేయులదగ్గిర ఉద్యోగాలకి ఎగబడలేదు. ఆంధ్రులు ఎగబడలేదు. అరవవాళ్లు ఎగబడ్డారు. ఎగబడ వాళ్ళదగ్గిర మంచిపలుకుబడి సంపాదించుకొన్నారు. సంపాదించుకొని స్థానబలిమిలేకపోయినా ఉద్యోగబలంచేత వారి భాషకు మంచిప్రవేశం కలిగించుకొని దానిని కోర్టుభాష చేసుకున్నారు.

ప్రభుత్వసేవకావృత్తికి లోబడి, దానిని సంపాదించినతరువాత ఆఅవకాశాన్ని యుపయోగించుకొని మనద్రావిడసోదరులు వృద్ధిచేసుకున్నారు వారి పలుకుబడిని. వీరితోపాటు- వీరిసేవకుగాను- దక్షిణాదివారు అంటే చాకళ్ళు, మంగళ్ళు మొదలగు క్షుద్రజాతులవారు, క్షుద్రవృత్తుల నవలంబించిన అగ్రజాతులవారు, తయారైనారు. అట్టిసందర్భంలో ఉత్తరాదినుంచి వచ్చిన- తాత్కాలికం కానీయండి, కాపురంచేయ్యడానికి కానీయండి- ఆంధ్రులంతా వీరితో అరవంమాట్లాడకుండా తప్పింది కాదు.

చాకలి, మంగలి మొదలైన క్షుద్రవృత్తులే కాకుండా అన్నవిక్రయం, కాఫీవిక్రయం మొదలయిన నీచవృత్తులు కూడా నాటికి, నేటికి వారే అవలంబించివున్నారు. తెల్లవారి లేచి కడుపులో కాఫీ పోయాలనుకున్నా, మరికాస్సేపట్లో కడుపులో కాముణ్ణి శాంతిపరచడానికి అన్నం తినాలనుకున్నా మద్రాసు ఆంధ్రుడు అరవ అయ్యర్ని, అతని అరవభాషనీ ఆశ్రయించక తప్పిందికాదు, ఇప్పటికిన్నీ ఆశ్రయించక తప్పటంలేదు. కాఫీపానీయంతోపాటు కొన్ని అరవంముక్కలూ, అన్నరసంతోపాటు మరికొన్ని అరవంముక్కలూ ఒంటబట్టి ఆంధ్రులు కూడా అనేకపరిస్థితులలో అరవమే మాట్లాడేగతికి తీసుకువచ్చేయి.

ఇంతమాత్రంచేత వీరంతా అరవలనీ- యీపట్నం అరవపట్నం అని- అనడం చాలాతప్పు. దాన్ని నమ్మడంకంటే అఘాత్యం యింకొకటిలేదు.

భాష మాట్లాడడానికి తెలిసినంతమాత్రాన, జాతిమారుతుందనే ఒప్పుకుంటే- మనరాజగోపాలాచారీగారు గుజరాతీఅవుతాడు తనకూతురిద్వారా- హిందూస్తానీవాడవుతాడు హిందీ నిర్బంధాన్ని చూస్తే- ఆంగ్లుడవుతాడు, 'నేను తెలుగువాణ్ని' అని ఎక్కడో చెప్పారుకాబట్టి-. కాస్తోకూస్తో యింగ్లీషు వెలగబెట్టిన మనమంతా 'ఇంగ్లీషు' వాండ్లం అయిపోతాం. పెద్దలు మనల్ని యిదివరకే 'ఆంగ్లమానసపుత్రు'లన్నారు. పై వాదానికి నిలుకడయిస్తే యింకేమని పిలువాలో మీరే ఆలోచించండి.

---

౫౯ పుట తరువాయి.]

చినటుల కూముననది రెండురాష్ట్రములకు సరిహద్దు కావచ్చును.

ఆంధ్రమహాశయులు ఈసూచననందుకొని తీవ్రముగ పనిచేయవలయును. మద్రాసులో మనకు భాగమువచ్చిననాడు మనకిక రాజధానీనగరసమస్య ఉండనేరదు.

మనకు రాజధానీనగరసమస్య తీరుటయేకాదు. మద్రాసుజాతకములో భాగ్యస్థానము తిరిగి ఉచ్చగ్రహములకు ఆకరమగును.

ఆంధ్రులమీది అభిమానముచేత కాకపోయినను మద్రాసు భావిక్షేమము నుపలక్షించియైనను బ్రిటీష్ ప్రభుత్వమువారు ఈపద్ధతికి తప్పక ఒప్పుకోలిచ్చి మద్రాసు సుభాగ్యము మట్టికలవకుండ కాపాడుదురుగాక!

దుగరాజపట్నం ఆర్మెగాన్ ఐనట్లు మాదరాజపట్నం మద్రాస్ ఐంది
మద్రాసు అనేపేరుకూడా మనం ఇచ్చిందే

ఆదిలో చెన్నపట్నం, మదరాసు వేరువేరు ఊళ్లు—

చెన్నపట్నంకంటె మదరాసు పూర్వపుది—

మద్రాసెన్ అను కిరస్తానీ బెస్తపేర్లకాని, మద్రాసా అను ముహమ్మదీయ కళాశాలపేరకాని, మేద్రి డి డ్యూస్ అను పోర్చుగీసు చర్చివల్లకాని మద్రాసుకు ఆపేరు రాలేగు.

మాదరాజు అను తెనుగనాయకుని పట్టణం అది. మాదరాజుపట్నం మద్రాస్ ఐంది. అది ఆంధ్రులసొత్తు.

చెన్నపట్టణానికి ఆపేరు మనం ఇచ్చిందే. అనగా ఆపేరు మన తెలుగురాజైన చెన్నప్పపేర పుట్టబడ్డదే కాని .

...కాని ఆదిలో అన్నివిధాలా తెలుగువారిదై వుండిన ఈ ఊరు క్రమక్రమంగా ఏవిధంగానూ తెలుగువారిది కాదనే పద్ధతిలోకి మారినట్లే తెనుగువాడు ఇచ్చిన చెన్నపట్టణం అనేపేరుకూడా వాడుకలో తగ్గిపోయి మదరాసు అనేపేరు వాడుకలోకిరావడం, అదిప్రభుసమ్మతంకావడం, దేశదేశాలవెంట అది ఆపేరుతోటే ప్రఖ్యాతం అవడం జరిగింది.

అయితే చెన్నపట్టణానికి మద్రాసుఅనే మరోపేరు రావడానికి కారణంఏమిటి అని జిజ్ఞాసపుట్టి మద్రాసు చరిత్రకు సంబంధించిన పుస్తకాలు కొన్ని చూశాను. మద్రాసు పదానికి అర్థం ఒక్కొక్కపుస్తకం ఒక్కొక్కమాదిరిగా చెపుతూ వచ్చింది. ఆఅర్థాలన్నీ సేకరించి 'మద్రాసుకు ఆపేరు ఎట్లువచ్చినది?' అనే శీర్షికతో 1938 మార్చిమాసపు 'ప్రబుద్ధాంధ్ర'సంచికలో ఒక వ్యాసం వ్రాసివున్నాను

మన ప్రస్తుతసంచికకు ఆవ్యాసంకూడా అవసరపడేదే కాబట్టి దానిని ఇచ్చట తిరిగి ఉదాహరిస్తున్నాను.

"1825 ప్రాంతమున బండ్ల రామస్వామినాయుడు అను ఆయన మద్రాసు రివిన్యూపద్ధతిని గురించి ఒక పుస్తకము వ్రాసెను. మఱి ఏబదియేండ్ల తరవాత మదరాసు ప్రభుత్వమువారు దానిని తమయాజమాన్యమున పునర్ముద్రించిరి. (Selections from the Records of the South Arcot District)

ఆగ్రంథమున రామస్వామినాయుడు మద్రాసు పుట్టకనుగూర్చి ఇట్లుచెప్పు న్నాడు 'మచిలీపట్టణములోనో, ఆ గాన్ లోనో ఉండెడి ఈస్టు ఇండియ కంపెనీ ప్రతినిధులు మాధవాయిపా ము చెంతగల పాలకొల్లు నివాసియ మాపెద్దలలోని వాడును అయిన తిమ్మప్పద్వారా దక్షిణాదిని సముద్ర ప్రాంత ప్రదేశములను సంపాదించుట ఈదేశపు రాజులతో సంప్రదించి ఈస్టుఇండియాకంపెనీవారికి మద్రాసు ఫ్యాక్టరీ కట్టుకొనుటకు హక్కును తిమ్మప్ప దామెర్ల వెంకటప్ప నాయకు వలన సంపాదించెను. చంద్రగిరిలో పాలన చేయుచుండిన శ్రీరంగరాయ వలన ఎగ్మూరు, తొండవాడు, పురుషా క్ గ్రామములను ఈస్టుఇండియాకంపె వారికి దానపట్టా ఇప్పించెను. ఫ్యాక్టరీ కట్టుకొనుటకు అనుమతినిచ్చుచు వెంకటప్పనాయకుడు ఒక షరతు పెట్టెను ఏమన కొత్త ఫ్యాక్టరీ తన తండ్రియగు చెన్నమనాయకునిపేర బరగవలెనని ఫ్యాక్టరీకి ఉత్తరపుదిక్కున కట్టబడి చెన్నపట్నము యొక్క అభివృద్ధి తిమ్మప్ప చాల సాయపడెను. చుట్టు ప్రక్కలనున్న పల్లెలనుండి జనులను విశేషముగ ఆకర్షించి అచ్చట స్థిరపడి వారు వివిధవృత్తులను అవలంబించునట్లు అతడు చేయగలిగెను. చెన్నకేశవపెరుమాళ్లు ఆలయమును చిన్నమల్లేశ్వరస్వామి ఆలయమును అతడు నిర్మించెను. అప్పటి ఇక్కడ ఈస్టిండియాకంపెనీవారి ఏజటుగానుండిన జే అనువాడు ఫ్యాక్టరీ

ట్టుటకు ప్రయత్నించెను. ఆ ఫ్యాక్టరీ ట్టతలచిన స్థలములో అప్పటికి పల్లెళ్లు కాపురముండిరి. ఆపల్లెవాళ్ళ పెద్ది కుటు మద్రాసెన్. అతడు క్రైస్తవ ౦తావలంబి. ఆచుట్టుపట్ల అంతయు తని అరటితోట. ఆ కట్టుకొను ఫ్యాక్టరీ కొరకు తన అరటితోట పోగొట్టుకొవానికి అతనికి ఇష్టము లేకపోయినది. ప్పుడు బేరీతిమ్మప్ప తనపలుకుబడి నంత కిని ఉపయోగించి మద్రాసెన్‌తో సంపదించి కట్టబోయే ఫ్యాక్టరీకి ఆపల్లెగాని పేరుపెట్టి మద్రాసెన్‌పట్నము అని లుచునట్లు కరారుచేసి ఆస్థలమును కంపెనీవారికి సంపాదించిపెట్టెను. మద్రాసెన్‌పట్నము క్రమముగా మద్రాస్‌పటమ్ అయినది.''

విలియమ్‌ఫాస్టర్ గ్రంథములో The Founding of Fort St George, Madras 1902) కూడ ఈకథ వ్రాయబడినది. కాని ఆగ్రంథకర్త యీ కథ సత్యదూరమైనదనుచున్నాడు. బేరీ తిమ్మప్ప కాలమునకు పిమ్మటనుగాని ఎగ్మూరు, తొండఖాడు, పుదుప్పాక్ గ్రామములు ఇంగ్లీషువారికి యీయబడలేదు. ఆ దొరకు యీస్థలమును ఇప్పించిన మధ్యవర్తియు, కోటచుట్టు నివశింపవలసినదిగ ప్రజలను హెచ్చరించిన ప్రోత్సాహకర్తయు బేరీ తిమ్మప్పకావచ్చును. నాయకరాజు ఆ దొరకుయిచ్చిన అసలు ఫర్మానా కాని, యీస్థలసంపాదన విషయమున ఆదొర మచిలీపట్టణమునందలి తన అధికారులకు ఆర్మాగాన్ నుండి 1639 జూలై 27-వ తేదీని వ్రాసిన అసలు ఉత్తరముకాని ఇప్పుడు లభ్యము కావు. కాని ఆరెండు కాగితములకు నూకలసి ప్రతులు లండనులోని ఇండియా ఆఫీసు రికార్డులలోనున్నవి. (Memories of Madras-Lawson 1905) వాని అన్నిటియందును మద్రాసపటమ్ అను పేరు ఉన్నది. ఇక మద్రాసెన్ అను కిరస్తానీ పల్లెవానిపేర యీపట్టణము ఏర్పడినదనుట ఎట్లు పొసగును?

మద్రాసుపటమ్ అనునది యీస్థలమును ఆ పొందకపూర్వమే దీనికున్న నామము. స్థలము ఇచ్చిన నాయకరాజు కోరికపైని యీక్రొత్త జనపదము ఆ రాజు తండ్రియగు చెన్నప్పపేర చెన్నప్పపట్నము అని పిలువబడ జొచ్చినది. చెన్నప్పపట్నము క్రమమున చెన్నపట్నము అయినది.

యీప్రదేశమును చెన్నప్పపట్నము అని పిలువవలెనని ఒడంబడికలో ఒక షరతు ఉన్నను యీస్టిండియా కంపెనీ ప్రతినిధులు మొదటినుండియు దానిని ఆ పేరుతో పిలుచుటకు మోజుపడలేదు. మద్రాసు పటమ్ అను పేరే వారు వాడుచువచ్చిరి. కాని ప్రజలలో మాత్రము చెన్నపట్టణము అను పేరు మాసిపోలేదు. మద్రాసును యీదేశస్థులు ఇప్పటికిని చెన్నపట్టణమనే వ్యవహరింతురు.

వలస నెలకొన్న ఆంగ్లేయులు మాత్రం అపుడు పట్టుదలగా మద్రాస్ పటమ్‌అనే వ్యవహరించిరి. కాలక్రమమున అంతపెద్ద పేరు పలుకలేక వ్యవహార సౌలభ్యము కోసము మద్రాసు అని వాడజొచ్చిరి. 1642సంవత్సరము నాటికే మద్రాస్ అను చిన్నపేరు విరివిగ వాడబడుచున్నదనుటకు ఆనాటి ఉత్తరముల సాక్ష్యమును ఫాస్టర్ చూపుచున్నాడు.

కాని మద్రాసు అనే పదమునకు ఉత్పత్తి ఇంతవఱకు కనుగొనబడలేదు. పాతపటములలో కొన్నిటియందు ఇపుడు ట్రిప్లికేన్, రాయపేటగల భాగములకు మద్రాస్ పట్టణమ్ అను పేరు పెట్టబడియుండుట కానవగును. 1673 నాటి మద్రాసు మ్యాప్ నొకదానిని ఫ్రయర్ 1698-లో ప్రచురించియున్నాడు. అందులో ఫోర్టులోని ఒకభవనమును గవర్నరు మందిరముఅని పేర్కొనియున్నాడు. అది ముహమ్మదీయుల భవనమువలె నున్నది. ముహమ్మదీయులు మద్రాసా (కళాశాల) అని పిలుచు భవనము ఇదియే కావచ్చును. 'మద్రాసా' నుండియే మదరాసు పుట్టినదని ఒకవాదము.

1681-వ సంవత్సరము సాన్‌థోము లో ఉండిన ఋదుతకీచుల ఉత్తరములలో ఫోర్టుసెయింట్ జార్జి చుట్టుపట్ల ప్రదేశమునకు 'మదరజా' అని పేరు ఉన్నట్లు వ్రాయబడియున్నది.''

మద్రాసెన్ అనే క్రైస్తవ జెస్త పేర పెట్టబడిందనే వాదాన్ని, మహమ్మదీయుల మద్రాసా (కళాశాల)వల్ల దీనికి ఆపేరువచ్చిందనే వాదాన్ని, పోర్చుగీసువారి 'మదరజా' నుండి దీనికి ఆపేరుకలిగిందనే వాదాన్ని—మూడువాదాల్ని పైరీతిగా వివరించి ఆవ్యాసాన్ని ఇట్లు ముగించాను.

'ఏమిఉన్నను మద్రాస్ అనుపదమునకు ఉత్పత్తిమాత్రము తెలియరాదు. అర్థముగల చెన్నపట్టణము అనుపేరు అడుగునబడుటయు, అర్థములేని మద్రాస్ అనుపేరు మంచిప్రచారమున నుండుటయు ఒకవిశేషము. చెన్నపట్టణము అను పేరు ప్రచారమున ఉండుచో ఇది తెనుగువానిగడ్డ అని చెప్పకయేచెప్పినట్లు అగును. మనప్రాబల్యమును తెలుపు ఈపేరు అడుగునపడిపోవుట మనదురదృష్టమే.

మనకు అంతఅదృష్టముపట్టి మనకు ప్రత్యేకరాష్ట్రము ఏర్పడి, మద్రాసునగరములో మనభాగము మనముపుచ్చుకొన గలిగినయెడల మనమద్రాసునగర భాగమునకు చెన్నపట్టణము అను నామమును ప్రభుసమ్మతముగా నొనర్చుకొని ప్రచారమునకు తెచ్చుకొందము గాక!"

ఈవ్యాసం ప్రచురించబడిన తరువాత మద్రాసు చరిత్రకు సంబంధించిన మరికొన్ని అపూర్వగ్రంథాలు సంప్రదింపగా మద్రాస్ అనేపేరు అర్థముకలదేననీ, ఆపేరుకూడా ఆంధ్రులు ఇచ్చిందేననీ చెప్పగలగడానికి ఆధారాలు దొరికి చాలా ఆనందాన్ని కలిగించాయి.

Vestiges of Old Madras అను గ్రంథంలో ఆగ్రంథకర్త మద్రాసు వివిధకాలాల్లో మెడ్రాస్ పటమ్, మద్రపటమ్, మద్దరాస్ పటమ్ (1639), మద్రాజ్‌పటమ్ (1640), మద్దేస్‌పట్నమ్ (1641), మద్దరాస్ (1642). మద్రాస్ పటమ్ (1643), మద్రాస్సపటమ్ (1646), మద్రాస్ (1653), మద్దేస్ పటమ్ (1654), మద్రాస్పటన్ (1646-1672) మద్రిన్ పట్నమ్ (1658-1665), మద్దేస్ పటన్ (1672), మదెరస్, మదిరాస్సు (1673) అని పిలవబడుతూ వచ్చిందని నిరూపించివున్నాడు.

నిరూపించడమే కాదు. మద్రాసు అనేపేరు చెన్నపట్టణానికి రావడానికి బండి రామస్వామినాయుడు చెప్పిన కారణం నిలవదనీ, ఫ్రాన్సిస్ డే ఇచ్చట కోటకట్టకపూర్వమే దీనికి మద్రాస్‌పటమ్ అనేపేరు వుండేదనీ ఆగ్రంథకర్త చెప్తూ అట్లు చెప్పడానికి నిదర్శనాలు చూపించాడు.

కళాశాల అనే అర్థమువచ్చే 'మద్రాసా' అనే హిందూస్తానీ పదంనుండి ఈపట్టణానికి ఆపేరు వచ్చిందనటానికికూడా వీలులేదనీ, ఏమంటే అప్పటికి మద్రాసుప్రదేశం విజయనగరంరాజుల ఏలుబడిలో వుందనీ, ఆహిందూరాజులు తమ ఏలుబడి ప్రదేశంలో అట్టి మహమ్మదీయకళాశాలవుండనిచ్చారని అనుకోడానికి అవకాశంలేదనీ, అదిన్నీ కాక ఈస్థలానికి మద్రాసు అనేపేరు ఉన్నట్లు ఇంగ్లీషువారి రికార్డులలో కనిపించేనాటికి మద్రాసులో మహమ్మదీయులు 'మద్రాసా' వున్నట్లు నిదర్శనం ఏమీ కనిపించదనీ పై గ్రంథకర్త స్పష్టముగా వ్రాస్తూ వున్నాడు.

మేడ్రి డి డ్యూస్ అనే ఇచ్చటి పోర్చుగీసు చర్చివల్ల మద్రాసుకు ఆపేరు వచ్చిందనే ఒకవాదంవుందనీ, ఇదికూడ నిలవరానిదే అనీ, ఏమంటే 1640 కి పూర్వం-అనగా మద్రాసు అనేపేరు బాగా ప్రచారంలోకి వచ్చిన కాలానికి పూర్వం—ఇక్కడ పోర్చుగీసువారి చర్చి వున్నదనడానికి నిదర్శనాలు ఏమీలేవనీ ఆగ్రంథకర్త చెపుతున్నాడు.

అయితే మద్రాసుకు ఆపేరు ఎట్లావచ్చింది?

1871-వ సంవత్సరంలోని జనాభాలెక్కల పరిగణనంలో మద్రాసు పట్టణానికి ప్రత్యేకం ఒకరిపో[rt] తయారుచేయబడింది. (Rep[ort] on the Madras Munici[pal] Census-1871.) అందులో మద్ర[ా]సుకు ఆపేరు ఎట్లావచ్చిందో అ[...] విషయాన్ని గూర్చి ఇట్లు వ్రాయ[...] వుంది

'స్థానికపాలకుడైన నాయకుడునూ[...]

౦ద్రగిరిరాయలున్నూ ఇద్దరూకూడా మ
ాగుభాగాన్ని ఇంగ్లీషువారికి ఇచ్చిన
చేసినందుకు, ఇచ్చినందుకు తాము
'ము సూచించినపేర్లు ఆప్రదేశానికి
ంచాలని షరతుపెట్టారు. నాయకుడు
ూచించిననామం చెన్నపట్టణం అని;
'యలు సూచించిననామం శ్రీరంగరా
పట్టణం అని— నాయకుడు చేరువను

వున్నాడు. రాయలు అధికారంచే అధికుడు. కాగా డే దొర ఎవరికోరికనూ కాదనలేకపోయినాడు. ఇద్దరితోనూ సరే అన్నాడు. ఈరెండింటిలో ఏపేరున్నూ అతడు మనఃపూర్తిగా ప్రచారంలోకి తెచ్చేఉద్దేశం పడలేదు. కాని నాయకుడు చేరువవుండడంచేత అతడు సూచించిన పేరు కొద్దిసారులు, కొద్దికాలం ఉపయోగించక తప్పిందికాదు. అందుచేత ప్రజలలో ఆపేరు అల్లుకుంది. చెన్నప్పపట్నము— కాలక్రమాన్ని చెన్నపట్నము— వాడుకలోవుండిపోయింది. ఏకారణంచేతనో ఈప్రదేశానికి పూర్వం అనగా నాయకుడున్నూ, రాయలున్నూ తమ తమపేర్లు సూచించకపూర్వం— వుండిన మద్రాసుపట్నం అనేపేరునే ఇంగ్లీషువారు వాడుతూవచ్చేరు. మద్రాసు అనే నామంయొక్క ఉత్పత్తినిగురించి చాలా వాదంవుంది. కాని ఇది తమిళశబ్దమైన మదుల్ నుండికాని, తెలుగుశబ్దమైన మదురునుండికాని పుట్టివుండవచ్చు. మదుల్ అన్నా, మదురుఅన్నా ప్రహరీ గోడకల ప్రదేశమని- బురుజులుగల మదురుగోడకల ప్రదేశమని అర్థంచెప్పవచ్చు. తాను రావడానికి పూర్వమే ఇక్కడవున్న చిన్నకోటను— మదురును— తనకు నాయకుడు అనుగ్రహించినదానిని అందుకొని ఫ్రాన్సిస్ డే కొంతమరామ్మతుచేసి అభివృద్ధిపరచి విశాలపరచాడు. కాబట్టే అది నేటికికూడా మదురు లేక ఫోర్టు(కోట) అని పిలవబడుతూవున్నది. ఆదిలో కోటకు ఒక్కదానికే యీయబడ్డ నామం కాలక్రమాన్ని కోటచుట్టూ పెరిగిన ఊరికీ, తరవాత ఊరుపుట్టిపెరిగిన రాజధానికీ వుంచబడ్డది.'

మదురు అనే తెనుగుపదాన్ని పట్టి మదరాసు ఏర్పడిందనే ఈవాదం ఆంధ్రులకందరికీ మోదావహంగానే వుండవచ్చు. కాని సత్యదేవతారాధకులమయిన మనం దీనిని అంగీకరించడానికి ఆధారాలు కనిపించవు.

ఏమంటారా ?

మదురు పదానికి గోడమీంది కప్పునకేకాని కోటకు అర్థంవున్నట్లుగా ఎక్కడా కనిపించదు.

అదిన్నీకాక ఫ్రాన్సిస్ డే కోట కట్టినస్థలంలో అదివరకే కోటవున్నదనేందుకు, దానిని అతను బాగుచేసి అభివృద్ధిపరచాడనేటందుకు చారిత్రకాధారాలు కనిపించవు.

పోతే ఇక తేలే సారాంశాలు .


(1) మద్రాసుపటమ్ అనేది ఫ్రాన్సిస్ డేకి పూర్వమేఉండేది.

(2) ఫోర్టుసెయింటు జార్జి కోటకట్టబడిన తరువాత దానిచుట్టూ పెరిగిన పట్టణానికి చెన్నపట్నంఅనే పేరు ఉండేది.

(3) మద్రాసుపటమ్ అనే పేరు వేరుగావున్నట్లు 1645 సంవత్సరపు విజయనగరరాజుల పత్రాలు, 1672 సంవత్సరపు గోలకొండనవాబుల పత్రాలు సాక్ష్యం ఇస్తూవున్నాయి.

(4) అధికారులు వుండేభాగాన్ని ఫోర్టుసెయింటు జార్జి అంటూ వచ్చినా ఇంగ్లీషువారు రెండు పట్టణాలకి కలిపి మద్రాసుపటమ్ అనే

[౪౧-వ పుట చూడుడు.



సోల్ ఏజెంట్లు :— పటేల్ స్టోర్సు, మునిసిపల్ హైస్కూలు రోడ్డు, బెజవాడ.

ఆంధ్రమాత ఆర్తనాదము అమరపురివరకు అందుకున్నది.

మద్రాసేకాదు మళయాళమువరకు మనదే

ఆచారప్రధానక

ఆంధ్రమహాపురుషులు – అగస్త్యమహర్షి

దివినుండి భువికిపంపిన లేఖలు.

రచయిత.

శ్రీ గిర్రాజు రామారావు.

ఆంధ్రమాత ఆర్తనాదము అమరపురివరకు అందుకున్నది. అచ్చట శతాబ్దములనుండియు ఆంధ్రాభ్యుదయముకొరకు తపస్సుచేయుచున్న మహాపురుషులు అమితానందముతో ఆంధ్రభూమికి లేఖల నంపించిరి.

అసలైన తలిదండ్రులే ఆంధ్రాకుమారిని యత్తవారింటికి పంపనానందించుచున్నప్పుడీ యరవ ఆచార్యులగారికి— నిన్నమొన్న చుట్టముచూపుగా వచ్చినవీరికి- విచారమెందులకో!

ఆంధ్రరాష్ట్రనిర్మాణకర్తలు తదితరుల సందేశముల ప్రకటించినచో, అనుమానమున్న ఆంధ్రులా వలిగట్టు చేరుదురు.

*

౧

వీరకూర్చరాజు (పల్లవుడు) వ్రాయుచున్నాడు.

'ఆచార్యులుగారూ!

క్షమించండి, మీవిలాసము తెలియకపోవుటచే నీయుత్తరమును ఆంధ్రభూమిలో విడచుచున్నాను.

నేను సింహళద్వీపవాసుడనో, పారశీకుడనో- మా తాతలనడగండి. కాని నేనుఆంధ్రుడను. నాలో ప్రాకుచున్నది ఆంధ్రరక్తము- నేను పీల్చినది తెలుగుగాలి- నాసంస్కృతి ఆంధ్రము-నాభాష ప్రాకృతము. మీదికూడ అదే.

ఆంధ్రదేశమున నాకు హక్కుగలదు. మూడుమొదలు తొమ్మిదవ శతాబ్దమువరకు ఆంధ్రాకుమారి మాచేతులలో ముద్దుగా పెరిగినది. కృష్ణా కావేరుల మధ్యభూమి మా యాటస్థలము.

మీనాగరాజుగారి అమ్మాయినే మాకిచ్చినారు. ఆమెతో అరణముగా దక్షిణదేశముకూడ మాకు కలిసినది.

మాఅబ్బాయి స్కందవర్మ మీకు వ్యవసాయమంటే ఏమిటో నేర్పెనుగదా! మీతోకలసి మీమధ్య కంచిలో కాపురముపెట్టి మిమ్ము పెద్దవారిగాచేసితిమి. మరచితిరా?

మా వాడు బుద్ధవర్మభార్య చారుదేవి ఇక్కడేయున్నది. దాలూరు మొదలగు విష్ణుదేవాలయములకు భూదానములుచేసి శాశ్వతముగా మీఆలయములు నడచునట్లు చేసినది. మీకు జ్ఞాపకము చేయుమనుచున్నది.

ఇంట తిని ఇంటివాసములు లెక్కపెట్టవద్దుసుమా!'

౨

'నాపేరు శివస్కందవర్మ. మా తాతగారు వ్రాసిన వుత్తరము మీకందియే యుండును.

మీరాక్షసనాగరికతను జూచి నేనెంత విచారించితినో మీకు తెలియునా?

ఆంధ్రులన్న మీకు చులకనా? ఆంధ్రరాష్ట్రముకంటెముందు ఆంధ్రరాష్ట్రములో- అందులో గుంటూరులో పిచ్చిఆసుపత్రి అవసరమని మీ ఆనందవికటన్ వ్రాసిందియీమధ్య. ఇంకా చిలిపిచేష్టలు మానలేదా మీరు? దేశములేక,

కట్టు లేక, భాష లేక మలమల మాడు రోజులలో మీకు పరగణాలిచ్చి యీనాములిచ్చి పోషించినది మరచితిరా! నమస్కరించుటకు రాతి విగ్రహమైనా చేసికొనగల్గినారా?

ఇప్పటికైనా కట్టుగా పనిచేయుట నేర్చికొనుడు కుత్సితప్రవృత్తి మానండి

మీకొరకై నారాష్ట్రము ఆంధ్రపదము, ముండకరాష్ట్రము, కర్మరాష్ట్రమని మూడుభాగములు చేసి మంత్రులను నియమించి పాలనసౌకర్యము లేర్పరచి రాజ్యమంటే ఏమిటో నేర్పితిమిగదా!

ఇప్పుడాతంత్రాలన్నియు మా మీదనే జూపుచున్నారా? ఈనాటికి గదా లేకలేక మంత్రిపదవి నీకు దక్కినది. అది జాగ్రతగా కాపాడుకొనుము.'

౩

'ఆచార్యులుగారూ!

మీ యాంధ్రదేశముమీద దాడిచూస్తే నామీదకువచ్చిన సముద్రగుప్తుడు జ్ఞాపకమువచ్చుచున్నాడు. సముద్రగుప్తుని నేను తరుముకపోవుచో మీతిప్పలు కినబడునవే! అయినను మీరూరకున్నారే!

మేము ఒకప్రక్క రణనీతి విశారదత్వమును జూపుచున్నాము, మీరు (చోళులు) వెనుకనుండి రాళ్లు విసరుచునే యున్నారు అందులకే కదా మేములేచివచ్చి యిచ్చట కూర్చుంటిమి? మీరు మీకపటవేషనిపుణత్వము నింకను సాగించుచునేయున్నారా?

మీలో శైవమతమును అభివృద్ధిచేసి దేవాలయము శిలాహర్మ్యములు కట్టించిపెట్టితిమి. సంస్కృతసాహిత్యము, చిత్రలేఖనము కళలను వృద్ధిచేసితిమి.

మీ కైలాసనాథాలయము(కంచిలో) మేముకట్టించినదికాదా?

గానసాహిత్యమునుగూర్చి విర్రవీగుచున్నారే! కుడిమియామలై శాసనముచూచి చదువుకో ఒక్కసారి!

మహాబలిపురము వెళ్ళినావా ఎప్పుడైనా? నాపేరు విష్ణుగోపుడు- జ్ఞాపకమువచ్చినదా? అరవలకు కళలను ప్రసాదించిన దాంధ్రులుకారూ? అడవినాగరికతను బాగుపరచిన దాంధ్రులుకారూ! ఇప్పుడు మాకు బుద్ధులుదిద్దు పెద్దవైనావా?'

౪

ప్రధానమంత్రిగారికి- చిన తిమ్మరాజు వ్రాయునది —

'శ్రీరంగనాథాలయము నాగూరులో కట్టించితినే, అది భద్రముగానున్నదా? 1542 లో క్రైస్తవులు దానిపై దండెత్తినప్పుడు వారిని తరిమి మీకందరకు ఆగుడిలో వసతి జూపితిని. దానిని సరిగా కాపాడుచుండుము.

మీ పాండ్యరాజు తెంకాసిలో లబ్బీలచేతిలో పడినప్పుడు నా విశ్వనాథనాయకుడు లబ్బీలను తరిమి పాండ్యరాజును కాపాడెనుగదా! పాండ్యరాజు భవనాలు కూ[illegible] నున్నాయా!

పాండ్యరాజు కూడ ఒక తలతిక్కగా మాట్లాడినంద[illegible] పరామర్శించుటకు పోవుచుం[illegible] ఉన్నికేరళవర్మ అను మళయా[illegible] రాజు కేమిభయముపుట్టిందో తో తానేవచ్చి తిరువన్వ[illegible] సంధిచేసికొన్నాడు. ఆయనరా[illegible] అరాజకంగా ఉందట ఏమిటి?

మా రాయలు కన్యాకుమా[illegible] దగ్గర సుచీంద్రదేవాలయానికి గో[illegible]రము కట్టించడమునకు వాగ్దాన[illegible] చేసినాడు కాని విధియాజ్ఞ చే ని[illegible]డకు రావలసినచ్చినదని నా[illegible] చెప్పినాడు.

మీకొరకు మీ దేశములో [illegible]డి ఎన్నిరూపనులు చేసితి[illegible] ఇప్పుడు నీవు ఆంధ్రులంటే మన[illegible] క్రిందివారే అని [illegible] వని తెలియుచున్నది. ఇప్పుడ్రొ[illegible] నడవకుము సుమా! మీరు న[illegible] గడ్డ మేము నిర్మించినదే!'

౫

బ్రహ్మశ్రీ వేదమూర్తులైన [illegible] ర్తుల రాజగోపాలాచార్యులు గార్కి [illegible]య్యదీక్షితులు దీవించి వ్రాయునది ములు

'అచ్చటనుంచి నేను 16-వ శతాబ్దములో వచ్చినాను. ఏదో[illegible] కు తోచిన శైవఅద్వైతము[illegible] బోధించినాను. శివాలయాలు [illegible]డ కట్టించిపెట్టినాను. దేశదేశ[illegible] నుంచి నావద్ద వేదాంతమును చ[illegible]వుకొని శిష్యులు పోతూఉండేవా[illegible]

మాశిష్యులు శ్రీనివాస దీక్షి
లు, సురేంద్రుడు, విజయేంద్రుడు వ్యామతమును తీసికొని ప్రచార చేసినారు. 1550-వ సంవత్సర లో, అంతా బాగానే ఉంది.

రామానుజాచారట- పుట్టి అడ్డ నజాతిని వైష్ణవమతంలో- ఒ ... తెగకాల్చి-కలిపినాడట. నిజ ...కి అంటే వైష్ణవమతంలో కిర ...ములోవలె అన్నిరకాలు సిచున్నాయా అని నాకు భయ వేయుచున్నది. పోనీ ఆగోల కుకు?

మధురరాజులను బాగుపరచిన ...ద్దలు నీలకంఠదీక్షితులుగారి 'లూకువారు' కొన్నిగ్రంధాలను సిద్ధపడచినారు. వానినిగురించి తెలిసికొనుచున్నావా? నీలకంఠ శాస్త్రి మహాలింగశాస్త్రి మా గాంధర్వ్రీ లేసుమా! మీ మీద మం త్రింగము నడిపించినారు. ఆజ్ఞా ...మీకు కొంచెముగా అబ్బి ది. దానిని జాగ్రత్తగా ఉప యోగించుకొనుము

పెద్దవాడిని కాబట్టి చెప్పుచు న్నాను, విను.

మాఆంధ్రులింత చులకనగా ...తాలను స్వీకరించరు మీకువలె. ...ది అర్యధర్మము. ...దిస్వచ్ఛ వనము. ఇప్పటి కిది చాలు.'

౬

విజయనగర భూపతుల పక్షమున కృ ష్ణదేవరాయ లిట్లు వ్రాయుచున్నాడు.-

"తిమ్మభూపతి మావాడే. నరసరాయలు రామేశ్వరమువరకుగల పుణ్యతీర్థములలో షోడశమహాదానములు చేసెను కావేరీనదికి వంతెనగట్టించినది మేమే! శ్రీరంగపట్టణమున కీర్తి స్తంభమును నిర్మించినది మేమే!

ఇవి యన్నియు మరచి మా తుంగభద్రానదికి ఆనకట్ట కట్టుట ఆపినావా మహానుభావా! మీకు తినుట కన్నమును సమకూర్చిన మాకు సొడ్డు వేయదలచుకొన్నావా! బాగుగా నాలోచించుకొనుము, నీకుచేసిన మేల్లు.

మావీరనరసింహరాయలు గదా కుంభకోణము కాళహస్తిదేవాలయములకు మడిమాన్యము లిచ్చినది.

మా అచ్యుతప్పనాయకుడు శ్రీరంగనాధునికి హిరణ్మయవిమానమును, రత్నమయకిరీటమును, సింహాసనమును చేయించి యీయలేదా? పూర్వోత్తరపశ్చిమదిశలందు గోపురములు కట్టించలేదా! ఈయన కావేరీనదికి మరియొకవంతెన కట్టించెనుగదా.

మా నరసింహరాయని పుత్రికను చోళరాజునకిచ్చి వివాహము చేసి అల్లుని యరచేతిలోబెట్టుకొని కాపాడెనుగదా! అంబళములను విశాల మండపములు గట్టించి అందు నిత్యము ప్రజలకొరకు పురాణ కాలక్షేపముల కేర్పాటుచేసెనుగదా!

అయ్యో! మేము పెట్టినభిక్ష కాకపోతే మీకెక్కడనుండి వచ్చిన దీభక్తి- ఈముక్తి.

అట్టి మాదేశము మాకిచ్చుటకు నీకు విచారమా? నీవెవ్వడవు ఇచ్చుటకు?

మా జన్మభూమియందు మాకు హక్కు గలదు. నామాటలు విశ్వసింపవేమో- ఒక్కసారి ఆనగొంది దగ్గర చూడుము.'

౭

ఆరవలకొండగురు వైన అగస్త్యమహర్షి ఆరవములో వ్రాసిన పుత్తరమున కాంధ్రానువాదము -

'ప్రియశిష్యులారా!

ఆశీర్వాదములు.

మీరందరూ పొరపాటుపడుచున్నారు. ఆంధ్రస్నేహము చెడగొట్టుకొనవద్దు. వారితో స్నేహితము చేయుటవలననే ఈదినము వరకు బాగుపడుచున్నాము. వారు మొదటినుండియు వీరులు, స్వతంత్రులు, ధర్మాత్ములు.

నేను వింధ్యపర్వతములు దాటి వచ్చినపిదప నాకు గోదావరియొద్దన ఆతిథ్యమిచ్చినది వీరే! ఈదండకారణ్యములో రాక్షసబాధ సహింపలేక మీవద్దకు వచ్చితిని. నేను మీకు, మళయాళములోనూ మంత్రతంత్రములను నేర్పితిని ఈయుధర్వవేదము ఆంధ్రులదేసుమా! మనకంతకుముందు ఏవిద్యయు లేదు.

మహతొల్కప్పియార్ నాశిష్యుడు. అతడువ్రాసినదే తొలికబ్బము.

త్యాగరాజు మనయింటి గాయ

[౨౮ పుట చూడుడు.

అచిరకాలమందే! ఆంధ్రదేశమున తాండవించును.

ఆంధ్రుల అభిమాన తెలుగుటాకీ చిత్రము.



ఇందలి ముఖ్య పాత్రలు.

శ్రీమతి లక్ష్మీదేవి.	కె. వెంకటరావు.
మాస్టర్ రాజు.	శేషన్.
స్థానం నరసింహారావు.	మాస్టర్ క్రిష్ణ.
గురుమూర్తి.	

ఇందలి కథావస్తువు ఆంధ్రులకు చిరపరిచితమైన

రాధాకృష్ణుల ప్రణయగాథ.

డైరక్టర్	అసిస్టెంటు డైరక్టర్	ఆర్టు డైరక్టర్:
ఎ. వి. కపూరు.	టి. ఆర్. శేషన్.	శ్రీపాద దుర్గారావు.

For Booking apply to -

LAKSHMI CINETONE LTD.,

Lakshmipuri, Kolhapur city. **MADRAS.**

మద్రాసులో తెలుగుమాట్లాడనివారందరూ అరవలే అవుతారా ?

మద్రాసు ఆంధ్రులది కావాలంటే

మద్రాసులో ఆంధ్రులకి మెజారిటీ చూపాలి—

చెన్నపట్నంమీద ఆంధ్రులికి అధికారం నిలపాలి—

అన్ని డిపార్టుమెంట్లలో ఆంధ్రులికి ఉద్యోగాలువచ్చేటట్లు చేయాలి—

మద్రాసు స్కూళ్ళ అన్నిట్లో తెనుగు ప్రవేశపెట్టాలి—

రచయిత

పదహారు అణాల ఆంధ్రుడు

ఈ సంగతి తెలుగువారందరూ అంటారు మద్రాసు మనదేననీ—

మొదట్నుంచీ యిది ఆంధ్రభూమేననీ, చంద్రగిరిరాజు బ్రిటిషు కంపెనీ వారికి యిచ్చిన ప్రదేశమనిన్నీ.

అయితే నేం ? అరవలు దీన్ని ఆక్రమించుకున్నారు, ఆంధ్రులు విదేశంలాగ విడిచిపెట్టి వెనక్కి మళ్ళారు. స్థిరంగా నిలిచిన తెలుగువాళ్లు అరవాన్నే అభ్యసించి, అటు అరవలూ కాక, యిటు ఆంధ్రులూ కాక మధ్యస్థితిలో వున్నారు. వాళ్లు తాము తెలుగువాళ్ళమని చెప్పుకుంటున్నా- తెలుగుజిల్లాల్లోనివారుమాత్రం వాళ్ళని ఆరీతిగా భావించడం లేకుండా వున్నది.

తమ నివాసాలని అన్యులు దబాయించి ఆక్రమించగా హక్కుల్ని వదులుకొని, అంజల్ని వెనక్కి వేయడం శతాబ్దాలనుంచీ ఆంధ్రుల్లో కనబడుతున్న అలవాటు; అలవాటే కాదు, ఆవుకున్నా.

అంచేతే తంజావూరు, మధుర రాజ్యాలు తమిళులకి పూర్తిగా స్వాధీనాలయిపోయాయి, తెలుగువాళ్లు తెల్లమొగాలు వేయావలసి వచ్చింది. అన్యదేశాలకి వలసపోయినవాళ్లు స్థాపించుకున్నట్లు ఆంధ్రనగరమైన మద్రాసులో ఆంధ్రులు ఒక సంఘాన్ని స్థాపించుకోవలిసివచ్చింది.

ఇలాంటి స్థితిలో 'మా తాతలు నేతులు తాగేరు, మా మూతులు వాసనచూసుకోండి' అనే పద్ధతిలో ఆంధ్రులనుకుంటేమాత్రం యేం లాభం? 'శేషం కోపేన పూరయే' త్తని ఇతరుల్ని నిందిస్తే ఏం ప్రయోజనం. అలా చేస్తే నలుగురికి తెల్లమయ్యేది అశక్తతే!

మాటల్ని క్రియల్లో చూపకుండా మాటలుగానే ఉంచి ఉబలాటమూ, ఉద్రేకమూ పొందేవారు ఆంధ్రులు. మాటలు పోనివ్వకుండా క్రియలతోటే తమ తడాఖా చూపించేవారు తక్కినవారందరున్నూ.

అనవసరంగా అన్యుల్ని నిందించడానికి తలపడి, పేచీలు పెట్టుకుంటే యీ సమస్యని- మద్రాసునగరపుస్వామ్యాన్ని నిర్ణయించడానికి ప్రభుత్వం వారే ఏదో కమిషనుని ఏర్పాటు చెయ్యనూ చెయ్యావచ్చు. అది ఏ మిస్ మేయోపద్ధతినో, సైమను కమిషనుపద్ధతినో తన యిచ్ఛవచ్చినట్లు చెప్పనూ చెప్పొచ్చు.

ఇదిమాత్రం ముమ్మాటికీ జరిగి తీరుతుంది— ఏదంటే— ఒకవేళ కమిషనే ఏర్పాటు అయితే అది ఏమాత్రమూ ఆంధ్రులకి అనుకూలం అయే రీతి జరపదు; అందులో ఆంధ్రులు కొందరున్నా సరే, తక్కినవాళ్లు వారి నోటికి తాళాలు వేసితీరుతారు.

ఇంతా ఆందోళన జరిగి తీరాపోసి తెలుగువాళ్లు కమిషను అక్కర్లేదని అంటారా ? అది ఏమీ జరిగేమాట కాదు; ముమ్మాటికీ కాదు.

ఆంధ్ర కాంగ్రెసు నాయకులని వర్కింగుకమిటీ శాసించినట్లుగా కాంగ్రెసు ప్రభుత్వం తప్పకుండా ఆంధ్రులనోళ్లు మూయిస్తుంది.

ఇప్పుడుండేలాటిస్థితిలో అలాంటి కమిషను ఏర్పడిందంటే శ్రీసత్యమూర్తిగారి లెక్కప్రకారం అరవం మాట్లాడగల చిన్నవాళ్ళందరూ అరవలే అయిపోతారు; అంతేకాదు తెలుగు మాట్లాడనివాళ్ళందరూ అరవలే అవుతారు; లెఖలూ అలాగే తయారవతాయి నిమిషాల మీద.

అప్పటితో—ఆంధ్రులకి వున్న ఆమాత్రపు ఆశా అడుగంటుతుంది.

మనకి కావలసింది పని; మద్రాసులో ఆంధ్రులకి మెజారిటీ చూపడం మనపని. అంచేత ఆంధ్రులు యావన్మందీ అందుకోసం ప్రయత్నం చెయ్యాలి.

ఆంధ్రరాష్ట్రవిభజనసంగతి ఇంతలో అనుకోవలసినమాట కాదు. మద్రాసు రెండుస్థళ్లోనూ, మీ తీర్మానం ఆమోదించి ఎగువకి పంపేమనీ, ఆంధ్రరాష్ట్రవిభజనం మాకు అసమ్మతం కాదనీ, త్వరగానే మీకు రాష్ట్రం వస్తుందనీ ప్రధానామాత్యులు ప్రత్యేకోత్సాహంతో వల్లడి చేస్తున్నా, కాంగ్రెసువర్కింగు

మద్రాసు ఆంధ్రులది కావాలంటే

కమిటీవారు ససేమిరా అంటూ కూర్చున్నారు. ఒకవేళ వాళ్లూ ఒప్పుకున్నా పార్లమెంటుసభలో ఈ తీర్మానాన్ని స్టాన్లేగారు గాని, అలాంటిప్రభువు గాని బుట్టదాఖలా చెయ్యక తప్పదు—ఏతావతా ఏం తేలుతుందీ- ఆంధ్రరాష్ట్రం ఆకాశకుసుమం అనీ.

అది వచ్చేక మద్రాసునుగురించిన చర్చ! పుణ్యకాలం ఏమీ మించిపోలేదు. ఈలోపున తగిన సరంజాం చేసుకుంటే మంచి మేలు కలుగుతుంది, మేలేమిటి? అనుకున్నంత అధికారమూ ఆంధ్రులకి చెన్నపట్నంమీద నిలుస్తుంది.

ఆ కర్తవ్యాంశాలే గమనించదగ్గవి యిప్పుడు.

ఒకటి—ఆంధ్రా లెజిస్లేటర్లందరూ-తమరు—యావదాంధ్రులకీ ప్రతినిధులనే మాట మరిచిపోక ఆంధ్రజనాభా, రివిన్యూ అర్థాధికంగా యీ రాజధానిలో వుందికాబట్టి దాన్ని అనుసరించి అన్ని డిపార్టుమెంటులలోనూ ఆంధ్రులకి వుద్యోగాలు వచ్చేటట్టు చెయ్యాలి. రాష్ట్రానుకూలురైన ప్రధానామాత్యులు దీనికి అసమ్మతిని తెలుపరనే నా నిశ్చయం.

వారెంతవరకూ తెలుగువారి అభ్యుదయం కోరేవారో ఈ అంశంలో తెలుస్తుంది.

ఒకవేళ అలాగే జరిగినట్లయితే చాలామంది తెలుగువారు వుద్యోగరీత్యా యిక్కడికి వచ్చి స్థైర్యాన్ని కలుగజేసుకొంటారు. అప్పుడు తెలుగువారికి ప్రాబల్యమూ కలుగుతుంది.

రెండు—మనదేశంలో పల్లెటూళ్లలో చాలామందికి మద్రాసు అరవదేశం అనే అపోహ అనాదినుంచీ నాటుకుని వుంది. అక్కడికి వెడితే అరవం రానిదీ ఏ వ్యవహారమూ సాగదని వారి ఉద్దేశం. అంచేతే అలాటివాళ్లు యిక్కడికి రావడానికి భయపడతారు. ఇప్పటికీ వారిలో వున్న అపోహని నాగరకులు మొదలంటూ నశింపజెయ్యాలి.

ముఖ్యమైనది మూడో అంశం. మద్రాసు ఆంధ్రులది కావడానికి ఇదే ప్రబలసూత్రం.

దేశభాషల్లో విద్యను బోధిస్తే భాషాభివృద్ధీ వాఙ్మయాభివృద్ధీ బాగా అవుతాయని పెద్ద పెద్దలంతా తలుస్తున్నారు. ఆ అంశమేమో ఆమోదించతగ్గదే. కాని దాని వుపయోగం సరియైన స్థితిలో వుండాలి. విషయం ఎలా వున్నా విద్యాశాఖాధికారులుమాత్రం యికమీద దేశభాషలలోనే (ఇంగ్లీషుతప్ప తతిమ్మా సబ్జక్టులన్నీ) బోధించాలని ఆర్డరు జారీ చేశారు. రెండేసి భాషలు వాడుకలో వున్న మద్రాసు మొదలైన స్థలాలలో ఒక యేడాదిదాకా ఇంగ్లీషులోనే (4, 5, 6. ఫారాలకి- మునపటిలాగ) బోధించవచ్చని ఎగ్జంప్షను ఇచ్చారు.

మద్రాసులో వున్న చాలామంది తెలుగువాళ్లు అలవాటును బట్టీ, సుళువును బట్టీ అరవమే చదువుకుంటున్నారు. చాలా స్కూళ్ళలో తెలుగుపిల్లలు వున్నా తెలుగుభాష లేదు. సగం అరవవాళ్లూ, సగం తెలుగువాళ్లూ వున్నా తెలుగువాళ్ళలో సగం అరవం చదవడంచేత అరవం మూడువంతులూ, తెలుగు ఒకవంతూ అయిపోయింది. చాలా స్కూళ్ళలలో తెలుగుపిల్లలు ఒక సెక్షనుకైనా చాలరు.

ఇలాంటప్పుడు దేశభాషలలో 4,5,6 ఫారాలకి అన్ని విషయాలనీ బోధించాలనంటే తక్కువ తెలుగువారు వున్న స్కూళ్ళలలో నిలిచేది అరవమూ, పోయేది తెలుగున్నూ. మద్రాసుసిటీ మొత్తంమీద మూడునాలుగు స్కూళ్ళలో కంటె ఎక్కువ చోట్ల తెలుగు నిలవదు. తక్కిన ఏభయి స్కూళ్ళల్లోనూ (రమారమి) వుండే తెలుగువిద్యార్థులు చదువుకోసం పై మూడు, నాల్గు స్కూళ్ళకూ పరుగెత్తవలసి వుంటుంది. అది సాధ్యమయ్యేపని కాదు. కాగా కొత్తకొత్తగా తెలుగుదేశంనుంచి యిక్కడికి వచ్చేవా తప్ప— తక్కిన —అంటే—ఇక్క సెటిలయి వున్న తెలుగువాళ్ళంతా ని ధంగా అరవమే చదవవలసివుంటుంది ఆంధ్రాభిమానం వున్నా కూడా. క స్కూళ్ళలోనే తెలుగు వుండడం సౌకర్యాలు చాలక తెలుగుదేశంను వచ్చే విద్యార్థులూ, హైస్కూలు చ వులకు చెన్నపట్నం రావడం మానుతారు.

తెలుగు రాయడం రాకపోయినా టాడడమేనా వచ్చును కాబట్టి ఇక్క సెటిలయిన ఆంధ్రులు ఆంధ్రుల చెప్పుకుంటున్నారు. కొద్దికాలంలో అవకాశమూ నశించిపోతుంది. తెలు వాళ్ళ మెజారిటీ తప్పకుండా తగ్గి తుంది.

దానికి ఎంతో కాలం అక్కర్లే రెండుభాషలు వాడుక గల మన ప్ర డెన్సీభాగాల్లో మైనారిటీ కలది తెలు భాషే చాలావరకున్నూ- ముఖ్యం మద్రాసులోనూ, చుట్టుపట్లనూ.

ఇలాటిస్థితిలో విద్యాశాఖవారు ౧ డుభాషలు వ్యవహారంవున్న చోట్లలో కూడా వెర్నాకులరైజేషను అమలు పించడం తెలుక్కి తీరని నష్టం.

తెలుగుని అణిచివెయ్యడానికే ఏర్పాటు చెయ్యబడుతున్నదా అని అ మానంకూడా కలుగుతున్నది.

ఆంధ్రనాయకులెవరూ ఈ సంగతి గమనించకపోవడం తెలుగుభాష ద ర్భాగ్యం!

తెలుగుపత్రికలైనా ఈ సంగతి గమనించకపోవడం మరీ దురదృష్టం!!

జరుగుతూ వున్న-జరగబోతూవున్న ఈ అన్యాయాలని లెక్కచేయకుండ ఆందోళన చేయకుండా 'మద్రాసు మన అంటే మనదే' అని అనుకుంటే ఏ లాభం!

ఆంధ్రనాయకులేమంటారు?

ఆంధ్రపత్రికలు ఈ విషయంలో ఏ చెయ్యదల్చాయి?

మద్రాసు మహానగరము మనకిరాకపోతే ఆంధ్రరాష్ట్రము త

మద్రాసు మ

బెంగుళూరు ఆంధ్రులు మద్రాసు ఆం

"మద్రాసు పోయిననాడు ఆంధ్ర

రచ

ఇ. వి. చలం. బి

నేను ఈవ్యాసములో మద్రాసు ఆం లదా? అరవలదా? అనువిషయము ్యంచుటలేదు. అట్లు చర్చించి నిరూపిం చుకు మద్రాసునగరములోని ఆంధ్రులే ్యులు.

కాని మద్రాసునగరము ఆంధ్రులది; ్యాయముగా మనకే చెందవలయు అని పూర్తిగా తెలిసికొనియున్న కొం డ ఆంధ్రప్రముఖులలోకూడ 'పోనీ ్రాసునగరమును అరవలనే కబళింప య్యండి' అనేభావము కన్పట్టుచున్నది. ఉదాసీనభావముతో మననాయకుల కొందరు ఉండుటకు హేతువేమో ్గా తెలియుటలేదు.

ఆంధ్రదేశంలోని ధనం అంతా తమిళ శంలోని పైకారా, మెట్టూరు వగైరా ాజెక్టులకోసం పోనేపోయింది. దానికి క్కు మొక్కు కూడా లేదు.

పోనీ పోయినడబ్బు పోనేపోయింది, ంధ్రప్రజలయొక్క ధనముచే నిర్మింప డి ఆంధ్రులయొక్క పరిశ్రమచే వభి ృద్ధిపొంది విరాజిల్లుతున్న మద్రాసునగర ైనా ఆంధ్రులకు చెందునుకదా అని శ పెట్టుకున్నాం. కాని మనఆంధ్రనా యకులలోనే వింతవింత విపరీతబుద్ధులు యలుదేరి మద్రాసునగరాన్ని అరవలకే హంతిచేద్దాం అనేభావాలుపుడుతుంటే ంక శరణ్యమేముంది?

మద్రాసు ఆంధ్రులదా? అరవలదా? నుసమస్య చిరకాలమునుండి యున్నను ది సుమారు 2, 3 మాసములనుండి తీవ్ర ాపమును దాల్చినది. శ్రీరామదాసు ంతులుగారు బెజవాడలో ఉపన్యాస ిచ్చుచు మద్రాసును రెండుభాగము లుగా విభజించవచ్చుననీ, ప్రస్తుతము రాజధానివిషయమై నిశ్చితముగా తేలునం తవరకు ఆంధ్రరాష్ట్రమునకు మదరాసు నే రాజధానిగానుంచవలెననీ చెప్పినారు.

శ్రీరామదాసుపంతులుగారు బహు దూరదృష్టిగలవారు కనుకనే ఇట్లుచెప్పి నారని నానమ్మకము. మద్రాసు ఆంధ్రు లక్రిందనుండుట ముఖ్యావసరమని ఇం కను కొందరు ఆంధ్రులు తెలిసికొననం దులకు నేను విచారించుచున్నాను.

ఒక ఆంధ్రమహానాయకుడు 'అయ్యా! మాఆంధ్రులకు యూనివర్శిటీ, హార్బరు, రాజధానీపట్టణము మొదలయినవన్నీ ఉన్నాయి. మద్రాసునగరాన్ని, యూని వర్శిటీని, హార్బరుని అరవసోదరులు అను భవించవచ్చును. కాని ప్రెసిడెన్సీకాలే జీవంటికాలేజీ మాకులేదు. ఆకాలేజీ అంతా అరవలసొత్తే. ఆకాలేజీ మాకు కావాలని మేము కోరటంలేము. కాని అటువంటికాలేజీని ఒకదానిని నిర్మించు కొనుటకు మాకు సహాయంచేయవలసిన దని ప్రభుత్వంవారిని కోరుతున్నాము' అని విన్నవించుకున్నాడట. ఈవార్త మాబెంగుళూరు ఆంధ్రులకు కర్ణకఠోర ముగ వినవచ్చినది. మద్రాసునగరము, యూనివర్శిటీ, హార్బరు మొదలగునవన్ని యు అరవలసొత్తేనట! ఈమాటలు ఒక ఆంధ్రసోదరుని నోటినుండివచ్చినవి! అం దులోను అసెంబ్లీభవనంలోనా ఈఅవక తవకమాటలు! ఎంతశోచనీయము! 'ఏ మండీ, అసెంబ్లీలో ఇట్టి అసందర్భపు మాటలను అనవచ్చునా?' అని ఆంధ్ర మాత సుపుత్రుడొకడు 'జనవాణి'ద్వారా ఆ అసెంబ్లీసభ్యుణ్ణి అడుగుతే ఆయన ఇలా జవాబుచెప్పాడట 'మనకు విశాఖ పట్టణంలో యూనివర్శిటీ, హార్బరు ఉన్నవాలేవా? కనుక మద్రాసు యూని వర్శిటీ, హార్బరు, మద్రాసులోని పబ్లికు భవనములు మొదలయినవి అరవలు అను భవించుట న్యాయమే. మద్రాసులోని ముఖ్యమగు కాలేజీలన్నిటికి ఆంధ్రుల ధనము వినియోగపడుతున్నను, మనకు వేరేయూనివర్శిటీ ఉండుటచే ఈసంస్థ లన్నియు అరవసోదరలక్రిందనుండుట సహజము.'

ఇది చాలావింతైనజవాబే. మనకు ఆంధ్రా యూనివర్శిటీ అని నామమా త్రాన ఒక యూనివర్శిటీ ఉన్నకారణం చేత మద్రాసులోని కాలేజీలన్నియు అర వలవేనట! నిజమే!అవుతే రేపు మన ఆం ధ్రులందరు అరవనాయకులదగ్గిరకి పోయి ఇల్లావిన్నవించుకుందాం.'అయ్యా, అరవ సోదరులారా! మాఆంధ్రసోదరుడు శ్రీ మాన్... ..'వారు చెప్పినన్యాయపద్ధతి ప్రకారం మనం నడుచుకొనటం ఎంతే నా యుక్తమైనపని. మాకు వేరే యూని

లేని మొండెమువంటిదౌతుందని ఆంధ్రులు తెలుసుకోవా...

...కి కేంద్రము

...రాజధాని కావాలని కోరుతున్నారు.
...లకు ఆత్మహత్యే అయినట్లు.”

...ంత :
...యే. (ఆనర్సు)

వర్శిటీ ఉందికాబట్టి, మద్రాసుయూని వర్శిటీని మీరు అనుభవింపవచ్చును. పన్నులువేసో, పంటపండించో ఎల్లాగయితేనేం ధనంసమకూర్చి మేము ఏబందరు తిప్పలలోనో ఒకరాజధాని కట్టుకుంటాంకనక మద్రాసునగరాన్ని రాజధానిగాచేసికొని మీరే అనుభవింపవచ్చును'-

ఆరవసోదరులు... 'భేష్, భేష్ ఇంతకంటె మంచికార్యములేదు. మద్రాసు నగరనిర్మాణమునకంతకు మీ ఆంధ్రదేశంలోని ధనం వినియోగపడినా, మీ భూములు ఫలవంతములుకాబట్టి డబ్బు పోగుచేసి మీరు వేరేరాజధానిని కట్టుకోండి. మద్రాసును మేమేఅనుభవిస్తాం మీకువేరే యూనివర్శిటీ ఉందికనుక మద్రాసు యూనివర్శిటీని మాకిందే ఉంచుతాం. ఈపద్ధతి ఉభయులకిభూడా నచ్చింది. చాలాసంతోషం.'

ఆంధ్రులు.—'కాని ఆరవసోదరులారా! ఈపద్ధతిననుసరించితే మీరు మా క్రింద కొన్నిభాగాలని విడిచిపెట్టవలసి వస్తుంది. మద్రాసు మెడికల్కాలేజీ మీక్రింద ఎలాగావుంది కాబట్టి క్రొత్తగా లేవదీసిన మెడికలుకాలేజీని మాకు ఇవ్వవలసివుంది. ఏం? ఆలా తెలతెలపోతున్నారేం? అప్పుడే గుసగుసలుప్రారంభించారెందుకు? మీరు ఒప్పుకొన్నపద్ధతిని అనుసరించి ఇదిచేయవలసిఉంటుంది. ఇంకొకటి మీకు తిరుచునాపల్లిలో ఒక బ్రాడ్కాస్టింగు స్టేషను వస్తున్నది. మా ఆంధ్రులకు రానేరాలేదు. పోనీ మా కక్కర లేదు. పైఒడంబడికప్రకారం మద్రాసులోని రేడియోస్టేషను మాఆంధ్రులకు పూర్తిగా హస్తగతంకావలసి ఉంటుంది. ఇది న్యాయసమ్మతమైన పని' .....

మనయొక్క ఈ ఆఖరివిన్నపమునకు జవాబేకుండను, ఆరవసోదరులు దగ్గర నుంచి.

కాని మొన్న తమిళనాడు కాంగ్రెసువర్కింగుకమిటీవారు సరిహద్దులను గురించి చేసిన నిర్ణయములు వంటివే మద్రాసు బ్రాడ్కాస్టింగ్ స్టేషన్నుగురించి తీర్మానాలపై తీర్మానాల్ని చేసిచూపెడతారు మనకు అరవఅన్నయ్యలు అమరుసటిదినమే. మనం మంచికిపోతే వచ్చే ఫలితాలు ఇవే. కనక ఇప్పటికైనా ఆంధ్రసోదరులు మేల్కొని మద్రాసునగరము కొరకై ఆందోళనచేయవలసి ఉంటుంది.

శ్రీరామదాసుపంతులు గారు ఇచ్చిన ఉపన్యాసముమీద మద్రాసుపట్టణమును గురించి మద్రాస్ మెయిలు 2 వ్యాసములను వ్రాసినది. ఏదిఎట్లున్నను మద్రాసులో కొంతభాగమైనను ఆంధ్రులకు రావలయునను అభిప్రాయములోనే ఉన్నది మెయిలు. ఇది మనకు చాలా సంతో...నయే. అందులో ఒకదానికి పె... 'అపాయకరమైనసూచన' (A D...erous sympto'n) అనుశీర్షిక...నను అది ఆంధ్రులందరిని మేల్కొ...దని నాఆశ.

ఆంధ్ర, తమిళరాష్ట్రములలో...ష్ట్రము మదరాసునగరమును కో...నో అది శీఘ్రముగా ప్రజామోద...దూరమవునని (It will bec... unpopular) మద్రాస్ మెయి...దన. ఈవాదన అక్షరాలా సత్య...

వేరే ఒకరాజధానిని, అందులో...ర్నమెంటు బిల్డింగుల నన్నిటినీ ని...కొనుటకు చాలాధనము కావలసి... అందుచే క్రొత్తపన్నులను పెక్కు...ధించవలసివస్తుంది. గవర్నమెంటుముగా ప్రజలకు అనిష్టమగును. ...లో ఆంధ్రరాష్ట్రమువిషయమై ఇ...లా ముఖ్యమైన అంశము.

మనకు రాష్ట్రమునిద్ధించగనే బాధచే పీడితమైన రాయలసీమన...రించవలసి ఉంటుంది. శ్రీబాగు...డిక ప్రకారము 5 ఏళ్ళవరకైనను గ...రుజిల్లాల ఆదాయమును రాయ...ఖర్చుచేయవలసిఉంటుంది. ఇట్టి...తులలో ఇంకొకరాజధానిని నిర్మి...నుటకు ధనమెక్కడిది? పన్ను... ప్రజలను పీడిస్తారా? ఈముఖ్యాం...మన ఆంధ్రనాయకు లందరు గమ...రా? పట్టాభిగారికి ఎప్పుడైనా ...చన తట్టినదా?

'మద్రాసునగరము విషయమై ...ళనచేయవద్దు.' అని చెప్పుతూవ...

ట్టాభిగారు, వారును, అమాత్యశిఖా శ్రీరాజాజీవారును ఏవోవో ఒడంబ లు చేసుకున్నారట ఆంభారమతా బొం కమీషనువారికే వదలివేద్దామని! మరి ంటి ఒడంబడికలు చేసికున్నప్పుడు శవాడు కాంగ్రెసువర్కింగుకమిటీ న అల్లాంటిపిచ్చిపిచ్చి తీర్మానాలని ముటలో గల అర్థమేమిటండీ అని ఎవ రా పట్టాభిగారిని అడిగారా? కొంప గేదాకా నోరుమూసుకొని ఒరిస్సా హద్దులలో జరిగిన అన్యాయమువం మద్రాసులోకూడా జరిగినతరువాత పెడితే ఏమిలాభం?

అందుచేత ఆంధ్రులందరు తీవ్రముగా ్రటివించి మదరాసునగరము కొరకు ాడవలెనని నాఅభిప్రాయము. మ 'సునగరము లేకపోతే ఆంధ్రరాష్ట్ర కలలేనిమొండెమువంటిది.

నువ్వు ఏయూనివర్సిటీ విద్యార్థి ర్యా? అని ఆంధ్రవిద్యార్థిని పూర్వం ంగితే 'నేను మద్రాసు యూనివర్సిటీ ్యార్థిని'అని సగర్వంగా చెప్పేవాడు. డియాలోని ముఖ్య యూనివర్సిటీలగు ంబాయి, అలహాబాదు, మద్రాసు, కత్తా యూనివర్సిటీలలో మద్రాసు ూనివర్సిటీ ఎప్పుడూ ప్రథమస్థానము ంచింది. ఇప్పటి ఆంధ్రవిద్యార్థి అల్లాగ సగర్వంగా చెప్పకునేందుకు క్కలేదు. మద్రాసు యూనివర్సి అరవలకి ఆహుతిచేసివేశారు. పోని ్యటికైనా 'మీరెవరయ్యా' అని ఉ క హిందూదేశీయులు మనల్ని అడు తే సగర్వంగా మద్రాసీలమని చెప్ప టున్నాము.

మద్రాసునగరము మనక్రింద లేక తే మనము పేరూ ఊరూకూడా లే కుండా అయిపోతాము. మద్రాసును విడిచి ఏ బందరునగరములోనో వారాజ ధాని కట్టుకుంటే ఆత్మహత్య చేసుకు న్నట్టే. 'మీరెవరయ్యా?' అని అడుగుతే మేము అనామకులమని చెప్పకొనే ఖర్మం వస్తుందేమో? మద్రాసు నగరాన్ని అరవ లకి ఆహుతి చేసి మేము వేరొకచోట రాజధానిని నిర్మించుకుంటామని వెర్రి వెర్రి మాటలు ఆంధ్రులంటున్నారు.

కాని ఒక్క అరవవాడైనా మద రాసును వదలివేస్తానని అన్నాడా? తమిళ రాష్ట్రానికి మద్రాసు మధ్యనైనా లేకుం డా ఒకచివరి భాగమున ఉన్నదికదా! మేము ఈచివరినున్న మద్రాసు పట్ట ణాన్ని మీకువదిలివేసి రాష్ట్రమునకు మధ్యగా ఉంటే ఏతిరుచునాపల్లిలోనో రాజధానిని కట్టుకుంటామని' ఏ అరవ నాయకుడైన ఇంతవరకు అన్నాడా? ఆం ధ్రులవలె అరవలంత వెలులుకారు.

అసలు నిజమునకు ఆంధ్రరాష్ట్రము నకు కేంద్రస్థానమున నున్నది మద్రాసు నగరమే. ఇటు రాయలసీమకు, అటు సర్కారువారికి అందుబాటులో వుండు టయేగాక మైసూరు దేశములోని వేనకు వేలు ఆంధ్రులకును (ముఖ్యముగా కో లారు, బెంగుళూరు, హిందుపూరు జిల్లాలవారికి) దక్షిణాది ఆంధ్రులకును ఒక దివ్యమైన అండగానున్నది. వీరి అంద రిలో ఆంధ్రాభిమానము హెచ్చుటకు మదరాసు జీవగఱ్ఱగావున్నది.

కనుక ఓ ఆంధ్రసోదరులారా! అన్ని భాగములకును చెదిరిపోయిన ఆంధ్రు లందరిని సన్నిహిత సంబంధంలో వుంచు కొనవలెననిన మద్రాసునగరము ఆం ధ్రులక్రిందనే ఉండవలయును. అది పోయిననాడు ఆంధ్రులకు ఆత్మహత్య ఆయినట్లే. కనుక ఆంధ్రులందరును ఈ విషయమై చాల ఆందోళనచేసి మద్రా సునగరమును హస్తగతము గావించికొని మహోత్సాహవంతముగా విజయము బడయ వలెనని ప్రార్థన.

మద్రాసులో సంకల్పము ఎవరిగోత్రనామధేయములతో చెప్పవలెను

మద్రాసు ఆంధ్రుల మాంద్యత

మీకు మద్రాసు కావలసినచో

అరవజనాభా ఆఫీసర్ల హస్తలాఘవము.
జనాభాకి తగిన ప్రాతినిధ్యము ఆంధ్రులకు లేదు.
అయినా మద్రాసు అరవగోడునువదలి ఆంధ్రులది యగును—

రచయిత

మల్యాల వెంకటశివరామకృష్ణ

'మద్రాసునగర మాంధ్రులదా?' ఏ ఆంధ్రునినైననడుగుడు! 'ఔను, మాదే' అని జవాబిచ్చును. ఎందుచేతఅని తిరిగి ప్రశ్నించినచో వచ్చు సమాధానము 'ప్రస్తుతము మద్రాసునగరమున్న స్థలమును పూర్వము మా ఆంధ్రుడగు చంద్రగిరిరాజువద్దనుండి ఫోర్టు సెంటు జార్జి కోట కట్టుకొనుటకై ఈస్టిండియా కంపెనీవారు పుచ్చుకొన్నారు, గనుక అదిమాదే!'

సరే! పూర్వమాంధ్రులదే, ఇంగ్లీషువారు కొనకముందు. కాని ఇప్పుడో?

ఈనగరము తమిళాంధ్ర కేరళ కర్ణాటకులు నివసించు చెన్నరాజధానికి ముఖ్యపట్టణమై వారందరి తరఫునను ఆంగ్లేయులచే పరిపాలింపబడుచున్నది. ఇప్పుడీ సమస్యకు కారణము మద్రాసు రాజధానినుండి ఆంధ్రరాష్ట్రము విడివడుటకై తీవ్రాందోళన చెలరేగుచున్న ఈసమయమున తమిళనాడు కాంగ్రెసు సంఘమువారు మద్రాసు తమిళులకే చెందునని తీర్మానించుటయే. ఈరెండు రాష్ట్రములు విడివడినచో నీ చెన్నపట్టణము (పరిపాలించునది ఆంగ్లేయులేగాని) ఆంధ్రులకుచెందునా? అరవలకు చెందునా? ఎవరి గోత్రనామధేయములతో సంకల్పము చెప్పవలెను? అని ఇప్పుడు కలిగిన సందేహము.

అందుచే వారు మాది అనిన వీరును మాదేయను వాద ప్రతివాదములవలన లాభములేదు. మద్రాసునగరమున తమిళాంధ్ర కేరళ కన్నడ పాశ్చాత్యులుగల ఆరు లక్షల జనసంఖ్యలో 3,23,615 మంది తెలుగువారని కొన్ని లెక్కల వలన తెలియుచున్నది. కాని 1931 సంవత్సరపు జనాభా లెక్కలలో మద్రాసులో ఆంధ్ర జనసంఖ్య ఒకటిన్నరలక్ష కంటె హెచ్చులేదు అని తేలిన మద్రాసులో నివసించు ఆంధ్రు నిద్రించుచున్నారే గాని ఆలెక్క తప్పుఅని సవాలుచేసి నిరూపి గలిగిరా? అట్టి మద్రాసాంధ్రు మద్రాసు మాది అని ఏమొగ పెట్టుకొని చెప్పగలరు?

మద్రాసులో ఆంధ్రులజనసంసగానికి సగము. ఆజనాభా ము మున తగ్గుటకు కారణము ఆంధ్రసోదరులు గమనించిరా? ల్లులలోని కార్మికులు, కార్పొ పనువారిచే వీధులూడ్చుటకు ని మింపబడిన వారు, ఇతర అక్షర నములేని ఆంధ్రులు పై అరవ ధికారులతో మాట్లాడుటకు ఫీహోటలు అరవముక్కలనో టిని నేర్చిన వారినందరిని అర నని లెక్కవేసిన అరవజనా ఆఫీసర్లహస్తలాఘవము నాం లు గుర్తెరుంగ గలిగిరా?

బ్రతికి బట్టకట్టుమన్నవా 'నీవు చనిపోతివి, నీవులేవు.' ఎదటివాడు చెప్పిన మానాభిమ ముగలవాడు గూబకు బెత్తెడు చూడడా? మూడుంబాతిక లాంధ్రులను మీారు ఒకటి లక్షలమందే ఉన్నారన్నమా (ఊరికే అన్నమాటకాదే! తమగు ప్రభుత్వగికార్డులలో |

ంచిన సంగతికి) మద్రాసాంధ్రులు ఎక్కువైపై గ్రుద్ది సమాధాన మీ వలెనా? చీమకుట్టినంత అలజడి యైన లేదే! మద్రాసు జనసంఖ్య ను స్మృతమవంతు కెప్పటికైన వచ్చునని దీపముండగనే ఇల్లు క్కబెట్టుకొన్న అరవల తెలివి టల సాంధ్రులు గుర్తించిరా? ట్టి మద్రాసాంధ్రులా? మద్రాసు కైకై తగునునమ్మాయని చేయు వుట!

అది యటుండనిండు. మద్రాసు ంధ్రులదని చెప్పుకొనుటకు మద్రా లో ఆంధ్రసంస్థ లెన్నియున్నవి? వేళ్ళపై లెక్కించవచ్చునే. అందు ను ఉన్నతోద్యోగు లరవలేగదా! కేమన్యాయమయ్యా అని ఎవరైను సాహసించి అడిగినచో 'పెద్ద టీలో మేనేజిచేయవలసిన సంస్థకు పూర్వానుభవం కలవాడుండాలి. మన తెలుగువారి బచ్చాలను ...తే పని ఏలాగు జరుగుతుంది?' ని సమాధానమా! తరిఫీదునిచ్చి ని నేర్పిన ఏపనినైనను చేయలేని కళక్తులాంధ్రులలో లేరే! ఆంధ్రులశక్తిసామర్థ్యములను పేర్కొని నోయదొడంగినచో నొక బలిష్ఠ ం మోయలేనంత బరువగు గ్రంథము కాగలదే! ఆంధ్రప్రతిభను ండాంతరములలో గూడ చాటి ఇ ర భారతీయుల కలభ్యమగు పదములందు ప్రథమతాంబూల మందిన వారాంధ్రులున్నారను సంగతి మరచిరా? సరి, ఇక మద్రాసులోగల అరవసంస్థలకు లెక్కలేదే! వానిలో సాంధ్రుల ప్రవేశార్హతల సంగతి యెత్తనే గూడదే!

పోనిండు, మద్రాసు కార్పొరేషనులో తెలుగుపౌర జనసంఖ్యకు తగినంతమంది ప్రతినిధులున్నారా? ఆకొద్దిమంది ప్రతినిధులైనను కార్పొరేషనువారు నడుపు ప్రాథమిక మాధ్యమిక బాల, బాలికా పాఠశాల లెన్నియున్నవో వాటిలో వేనియందైనను తమస్వభాష (తెలుగు) నేర్పబడుచున్నదేమో గమనించిరా? తెలుగుబోధించుటకును, ఇతర పాఠములు తెలుగులో బోధించుటకును తెలుగులో తరిఫీదు పొందిన ఉపాధ్యాయోపాధ్యాయును లెంతమంది గలరు? ఈవిషయ మెన్నడైన చర్చించిరా, లేక తమ రాంధ్రు లనుమాటనే మరచిరా?

కార్పొరేషనువారు నడుపు ఉచితపఠనమందిరము లెన్ని యున్నవి? వానిలో ఎన్నింటికి ఎన్ని ఆంగ్ల, అరవ పత్రికలు వచ్చుచున్నవి? ఎన్నింటికి ఎన్ని తెలుగు పత్రికలు వచ్చుచున్నవి? ఎన్నిటి కసలు తెలుగు పత్రికలే వచ్చుటలేదు! అసలు అరవపత్రిక ఒక్కటైనను రాని పఠనమందిరము మద్రాసులో నెక్కడనైన చూపగలరా? ఏవో ప్రాముఖ్య స్థలములందలి మందిరములలో తప్ప నితరచోట్ల తెలుగు పత్రికలవాసనయే లేదే! ఈ వ్యాసమున కప్రస్తుతమయ్యును చెప్పుటకు సిగ్గును చెప్పక దాచుటకు వీలుగానిదియునగు విషయ మొకటి యున్నది. ఆంధ్రులచే ఎన్నుకొనబడిన ప్రతినిధులుగల మద్రాసు ప్రభుత్వము వారు మద్రాసులోను, ఆంధ్రరాష్ట్రములోను గల ఇతర జైళ్ళలోని అరవఅక్షరములైనను రాని తెలుగువారికి 'ఆనంద వికటన్' ద్వారా విజ్ఞానాభివృద్ధి గావించుచున్నారన్న మద్రాసు ప్రభుత్వములోని ఆంధ్రుల ఆంధ్రత్వము వెల్లడి యగుచున్నది.

సరి, ఇక జవాబానుబట్టి మద్రాసునగరమునను మద్రాసు, రాజధానిలోను సర్కారు ఉద్యోగములలో నూటికి 47 ఆంధ్రులకును, తమిళ కన్నడ కేరళుల కందరకు కలసి 53 ను చెందవలెనే! 'నిరుద్యోగము! నిరుద్యోగి'మని నెత్తి నోరు మొత్తుకొనుటయేగాని ఆంధ్రు లేశాఖలో ఎంతమంది యున్నారో ఎంద రాంధ్రేతరులున్నారో లెక్కలనొక్కసారి గమనించుటకా నిరుద్యోగులకు తీరికలేకపోయెనా! అవును, పాపము! వారు చదువు ఆంగ్లపత్రిక లీసంఖ్యలను వానివిషయమైన వ్యాసములను ప్రచురించవు, తెలుగుపత్రికలు చదువుట కీవిద్యాధికనిరుద్యోగుల కభిమానము గౌరవలోపముగాదా! ఆంధ్రరాష్ట్రముగావలసిన యాంధ్రు లీక్రింది యంకెల నొక్కపరి గమనించెదరా?

వివిధ ప్రభుత్వ శాఖలు.	ఆంధ్రులు.	ఆంధ్రేతరులు.
ఎక్సయిజు	14	38
హైకోర్టు	1	5
ప్రెసిడెన్సీ మేజస్ట్రేట్లు	0	1

వివిధ ప్రభుత్వ శాఖలు.	ఆంధ్రులు.	ఆంధ్రేతరులు.
మద్రాసుప్రభుత్వోద్యోగులు	1	8
సెషన్సు జడ్జీలు	4	11
సబ్ జడ్జీలు	4	31
డి. మున్సబులు	69	78
డి. పోలీసు. సూప	16	25
జైలు. సూప	0	3
మ.సివిలుసర్వీసు డి.కలక్టర్లు	53	50
విద్యాశాఖ	25	58
వైద్యశాఖ. సె.గ్రేడు	0	5
సివిలు సర్జన్లు	9	10
అసి. సర్జన్లు	20	84
వ్యవసాయశాఖ	26	38
వెటరినరీ	4	11
సహకార	7	12
అసి. ఇంజనీర్లు	35	100
జిల్లాబోర్డు ఇంజనీర్లు	8	14
ఎలక్ట్రిక్ ఇంజనీర్లు	8	11

మనకు చదువుచెప్పు ఉపాధ్యాయులలో ఎంతమంది ఆంధ్రులున్నారు? ఆంధ్రేతరులెంతమంది? మద్రాసులోని పశువైద్యకళాశాల, గిండి ఇంజనీరింగుకళాశాల, లాకాలేజీలలో అధ్యాపకులుగానున్న ఆంధ్రుల సంఖ్య పూజ్యముకదా! పైకళాశాలలలోను, కోయంబత్తూరు వ్యవసాయ కళాశాలలోను ఆంధ్రులకు ప్రవేశము దొరకునప్పటికి దుక్కలు రాలునుగదా! నూటికి నూరువంతు లాంధ్రదేశములోనున్న ఆంధ్ర కళాశాలలోగూడ అరవ అధ్యాపకులే యధికులుగదా! ఇక ప్రభుత్వములోనున్న చిన్నఉద్యోగములు పూర్తిగా నాంధ్రరాష్ట్ర రైలు మార్గమగు (M. S. M. Ry.) మ. ద. మ. ఇనుపదారి యందును గల యరవోద్యోగుల సంఖ్యకు మితి లేదుగదా!

మద్రాసులో 'ప్రజలసంరక్షణార్థమై' అని నియమించిన పోలీసు శాఖలో ఒక్కనికిని తెలుగురాదే. క్రొత్తగా మద్రాసువచ్చిన తెలుగువారు ఫలానిచోటికెట్లు పోవలెనని ఏబీటు కానిస్టేబిలునైనను తెలుగున అడిగినచో వానికి తెలియక ఏదో అరవగోడు మొదలుపెట్టునే?

ప్రజలకందరకు ఉపయుక్తమగు వీధులపేర్లు సూచించు బోర్డులు, రయిల్వే, పోలీసు స్టేషన్లందును ఇతర సంస్థలందును నోటీసు బోర్డులలో అరవమును తప్పినచో ఇంగ్లీషును కన్పడునుగాని తెలుగుభాష మందునకైన గానరాదే. వీధుల పేర్లన్నియు ముదలియార్లు, అయ్యర్లు, అయ్యంగార్ల పేర్లేగాని తెలుగువారిపేర్లు తరుచు కానరావే! మద్రాసులో తెలుగుమాటయే కరువయ్యెనే!

పోనీ మద్రాసులోనివసించు ఆంధ్రులు తమవ్యక్తిత్వాన్నైనా సరిగా నిలబెట్టుకుంటున్నారూ? తెలుగులో మాట్లాడితే ఫేషనుకాదని అరవమాటా, అరవగూడకట్టూ నేర్చి అరవవారి తంబాకున కలవాటుపడి తెల్లవారకముందే అరవ హోటళ్ళల్లో కాఫీ సాంబారు సముద్రమధ్యమందు ఇడ్లీ తైరువడ ద్వీప ప్రాంతములచెంతి నీత కొట్టుచుందురే! తామాంధ్రులమని పూర్తిగా మరచి, తల్లిదండ్రులు సాలవాడు పెట్టినపేర్లను తెగగొ[illegible]కుని గోత్రాలకీతి నరవల ననుకరి[illegible] ఈవెఱ్ఱిమొగాలేనా మద్రాసు[illegible] దని సంభావన బ్రాహ్మణుల[illegible] ముందుకువచ్చుట?

లెండి! కళ్ళువిప్పండి! మీ[illegible] మద్రాసుకావలసినచో మిమ్ము[illegible] మీరు సంస్కరించుకోనండి! [illegible] వేషభాషలచే మీరాంధ్రులని[illegible] దరకు తెలియజాటండి! అరవ [illegible] హోటళ్ళను బహిష్కరించండి[illegible] ధ్రరాష్ట్ర ప్రతికూలాభిప్రాయ[illegible] పత్రికలను తదితరసంస్థలను [illegible]యండి. నిత్యజీవితమున నాంధ్ర[illegible]ము నశించిన మద్రాసులో నాం[illegible]త్వము పునరుద్ధారణ మొనర్చు[illegible] పూర్వం ఆస్థలం మా ఆంధ్ర[illegible]దన్న ముసలమ్మకథలు [illegible] అమ్మకముచే ఇంగ్లీషువా[illegible]రా అరవలు ఆక్రమణహక్కు (Oc[illegible] Pancy right)చే ఆంధ్రుల[illegible]క్కునకు కాలదోషంపట్టిన[illegible] పింప జూచుచున్నారు.

ఇంతకీ ఇప్పుడేమిచెయ్యము? [illegible] అడుగుతారేమో? మీప్రతినిధి[illegible]మని ఎసంబ్లీలోను, కార్పొరేష[illegible] లోను కూర్చున్న ఆంధ్రులను [illegible] నుండి మేల్కొల్పండి. వారికి [illegible] అన్యాయములన్నీ బోధపరచం[illegible] 'మాకుచేతగాదు మీకు మేమేమి[illegible] సహాయంచెయ్యాలే' మంటారు[illegible] ఒక్కొక్కరికి రెండేసి జతలగాజు[illegible] కొనిచ్చి ఇళ్ళకు పంపండి. ఇది [illegible]

…సు నగరము నాది అని చెప్ప
రు ప్రతి ఆంధ్రునకును విధ్యుక్త
్యము. ప్రతి ఆంధ్రరాష్ట్రవాం
కునకు విధి.

మద్రాసులో గల జనసంఖ్యలో
రు తెలుగువారో, ఎవరు అరవ
రో- ఇంటికెన్ని కుటుంబములు,
టుంబమున కెందరుకలరో ఇంటిం
పోయి సరిగా ప్రతివారి పేరు,
గ్రామము, స్వభాష వివరము
కనుగొని నిష్పాక్షికముగా లె
లు తయారుచేయండి. 1931-
ప్రభుత్వము ప్రచురించిన లె
లు తప్పనువని నిరూపించుచు
ఈ తయారుచేసిన లెక్కలతో
ాల్ చేయండి! ఇట్టి లెక్కలు
హద్దుప్రాంతమందున్న ప్రతిజిల్లా
ను గ్రామవారీగా తయారుచే
వలెను. ఈపనిచేయుటకు ఆం
లందరను పూనుకొని చందాలు
దకైనవి వసూలుజేసి నేటినుం
ము పనిప్రారంభింపవలెను. ఇం
లకు ఆంధ్ర మహాజనసభగూడ
కుగల పలుకుబడిని తద్వారా
కసహాయమునుచేసి తననామ
సార్థకపరచుకొనవలెను. ఈ
ద్యమమునకు ప్రతివ్యక్తియొ
సహాయము కావలసియున్నను
ంధ్రమహాసభవంటి సంఘ యాజ
ాన్యమున క్రమశిక్షణతో జరుగ
సియున్నది.

ఇట్టి యుద్యమమున కాంధ్ర
న వెలువడు పత్రికలు గూడ
ర్తిగా సహకారము చూపుచు ఆంధ్రరాష్ట్రావశ్యకతను ఆంధ్రత్వ
మును నిరూపించు వ్యాసాదులను
ప్రకటించుట పట్ల పక్షభేదముల విడ
చి యాంధ్రత్వమునే మనమునం
దుంచుకొని సత్వరాంధ్రరాష్ట్రని
ర్మాణమునకు, మద్రాసునగరమున
నాంధ్రత్వపునరుజ్జీవనమునకు దో
హద మొసంగవలెను.

ఆంధ్రులు కొంతవరకు సత్యము
చేతను, వైరాగ్యముచేతను, అవ
కాశములు కలుగజేసికొనకను కొం
తవరకు వెనుకబడియున్నారు, కాని
ప్రజ్ఞాలోపముచేత కాదు. జనసామా
న్యమునకు నిలువ నీడయు, తినతిం
డియు కట్టుగుడ్డయు లేని పరిస్థితుల
లో గూడ ఆంధ్రులు అసత్యము,
వైరాగ్యము వీడి నడుముకట్టుకొని
దేశౌన్నత్యమునకు పాటుబడక
తగిన ఈతరుణము మించబెట్టుట
కంటె ఘోర మింకొకటిలేదు.

పై విషయములందు శ్రద్ధబూని
మద్రాసున నాంధ్రత్వ మున్నియె
డల ప్రజ్వలింపజేసి తెలుగు దేశము
నుండి వచ్చువారికి 'మద్రాసు అర
వగోడురా బాబూ' అని యనిపించ
కుండునట్లు చేసినప్పుడే మద్రాసు
ఆంధ్రులది అని ఢంకాపై దెబ్బ
కొట్టి చెప్పవచ్చును.

అప్పుడు ఎవ్వడు నధిక్షేపింప
సాహసింపడు! లెండు! ఆంధ్రులీ
విషయమై పూనుకొనుటకు పంచాం
గములు చూడనక్కరలేదు. 'అ
యంముహూర్త సుముహూర్తోస్తు.'

ఒక పుట తరువాయి.]

కుడు. అతడుపాడిన దాంధ్రమే!

పాండ్యరాజుల ఆస్థానములు నిలువబెట్టిన దాంధ్రమంత్రులే!

శ్రీరాముని దండకారణ్యమును దాటించినదాంధ్రులే!

బౌద్ధమతమునకు చేయూత నిచ్చినదాంధ్రులే!

ఆర్యనాగరికతనుమాని మననాగరికత కలవాటుపడి మనలోకలిసిపోయిన ఆంధ్రులను గౌరవించుట మనపని.

వారిని తిరస్కరించిననాడు మనకు భాషలేదు- గానములేదు- నాగరికతలేదు- చివరకు కూడు దొరకదు. జాగ్రత్త.

తెలుగులోని అయ్యలే ఆండారులైనారు. భాషభేదించుటవలన జాతులు వేరైనట్లు కనుపించుచున్నదిగాని మనలో నూటికి తొంబది మంది తెలుగువారే!

ఈ తెలుగువారు వారిదేశములోనేగాక మహారాష్ట్రము మొదలు మళయాళమువరకు ప్రాకియున్నట్టు పురాణములుకూడ చెప్పుచున్నవి. ఇప్పుడుకూడ ఉన్నారు. అరవదేశంలోవారి జనసంఖ్య 30 లక్షలు పైగానుండును.

కాబట్టి నేను కోరునది ఏమనగా అరవదేశముకూడ ఆంధ్రులకే ఒప్పజెప్పండి. లేదా వారుకోరినంతైనా ఇవ్వండి. తప్పదు లేకపోతే చిక్కులున్నాయి. ఇది రహస్యమైన ఉత్తరము. ఎవ్వరికిని చెప్పవద్దు.'

*

ఉత్తరములు పూర్తిఅయినవి. వీనిపై చర్చ ఆంధ్రులకు వదలివేయబడినది. త్యాగరాజులవారు ఉత్తరము వ్రాయుదురేమోఅని ఎదురుచూచుచున్నాము. వస్తే ప్రకటిస్తాము.

మరచితిని. తిరువాన్కూరువారు వారిజనాభా లెక్కలరిపోర్టు పాతది ఒకటి పంపినారు. అందులో అందరికి నచ్చినవిషయము ఇంగ్లీషులోనే తెలియపరుస్తాము. క్షమించాలి.

(Travancore Census Report Vol 1. P. 654.)

The Bulk of them (The Brahmin Colonists of Malabar) came of course from the region lying between the Krishna & Godavery Rivers, which, having no natural advantages, the poor soil, inhospitable clim[ate] This land naturally there[fore] supplied Parasurama with [the] largest number of colonists. T[he] Nambudris themselves beli[eve] that most of them came f[rom] the land lying betwen the [two] great Rivers, the Krishna [&] Godavery. Tradition point[s] the same theory and the anc[ient] books on Kerala confirm [the] popular belief the accuracy which may be verified by a ca[re]ful observer There are so ma[ny] points of similarity betw[een] Nambudris and their protot[ype] residents of the Telugu coun[try] from whih they are said [to] have come"

కాబట్టి మద్రాసేకాదు మ[ళ]యాళమువరకు మనదే అను[ట] పెద్దలు నిశ్చయించుకోవాలి.

[౭౪-వ పుట తరువాయి.]

పేరు వాడుతూవచ్చేరు.

ఈనాలుగు నిర్ణయాలు వెస్టి జెస్ ఆఫ్ ఓల్డు మెడ్రాస్ అనే గ్రంథంలో నిరూపింప బడ్డాయి.

ఈ నిర్ణయాలనుపట్టీ, ఆకాలపు పత్రాలనుపట్టీ ఈక్రింది నాలుగు విషయాలు ఊహించడానికి అవకాశం ఏర్పడుతూవున్నదని ఆగ్రంథకర్త అంటూవున్నాడు

(1) చెన్నపట్నం అనేపేరుగల స్థలం ఇప్పుడు కోటవున్న ప్రదేశం.

(2) మద్రాసుపటమ్ అనే పేరుతో పూర్వంనుంచీ వున్నగ్రామం చెన్నపట్నానికి సమీపంలో వుత్తరాన్నివుండేది. ఈప్రాంతాలకు సంబంధించిన మ్యాప్‌లలో ఇంతవరకు లభ్యమైన వానిలో అతిప్రాచీనమైనది 1673 నాటిది. అది డాక్టర్ ఫ్రయర్ ప్రకటించినది అందులో యూరపియన్‌లు వున్నకోటకు ఉత్తరపుదిక్కున దగ్గరలో 'మదిరస్సా'—ఇండియన్‌లు నివసించే చదును ఇళ్లుగలప్రదేశం' అని మార్కు చేయబడివుంది. మద్రాసుపటమ్ అనే గ్రామంవుండే ప్రదేశం బహుశా ఇప్పుడు ఫోర్టుసెయింటు జార్జికోటకు ఉత్తరాన్నివున్న ఎస్ప్లనేడ్ మైదానం కావచ్చునని ఈ మ్యాప్‌నుపట్టి ఊహించవచ్చు.

(3) చెన్నపట్టణానికి మద్రాసు పటమ్‌కి నడుమనువుండే ప్రదేశం సెయింటుజార్జికోట కట్టబడిన అచిరకాలంలో ఇళ్ళతో నిండిపోయి రెండుఊళ్ళని ఏకంచేసి వుంటుంది.

(4) ఏకమైన రెండుపట్టణాలకి ఏదేనా ఒక్కటేనామం వుంచడం వలని సౌకర్యం గుర్తించి ఇంగ్లీషు వారు తమకు మొదటినుంచీ పరిచయంలోవున్న మద్రాసుపటం అనే పేరును గ్రహించి వుంటారు. దేశీయులు మాత్రం నాయకుడి అభిప్రాయాన్ని గ్రహించి క్రొత్త ఊరికి చెన్నపట్నం అనే నామాన్ని చేకొని వుంటారు.

ఇందువలన చెన్నపట్నంకంటె మద్రాసుపటమ్ పూర్వపుదని తేలింది. కాని దానికి ఆపేరు ఎట్లావచ్చిందనే సమస్యమాత్రం ఇంకా విడలేదు.

లవ్ అనేగ్రంథకర్త ఈనామోత్పత్తినిగురించి చర్చిస్తూ ఇప్పుడు మదరాసు అనేపేరుతో పిలవబడే పట్టణానికి చుట్టుపట్లవుండే ప్రదేశాన్నంతా పూర్వం మందరాజ్యం అనేవారనీ ఆమందరాజ్యం అనేపదాన్నుండే మదరాసు పుట్టిందనీ చెప్పేవాదం ఒకటివుందనీ, కాని ఈప్రదేశానికి మందరాజ్యం అనే పేరు ఉన్నట్లు ఎక్కడా ఆధారాలు కనిపించవుకాబట్టి ఈవాదం నిలవజాలింది కాదనీ తేల్చినాడు.

The Madras Manual of Administration లో ఈసందర్భంలో చేయబడినవాదం ఒక్కటి సత్యసమ్మతమైందిగాను, తప్పక చేకొనతగిందిగాను కనిపిస్తూవుంది.

పూర్వం ఈప్రాంతాల్లో మాద

అనే తెనుగునాయకుడు వుండు. ఆమాదిరాజుయొక్క థాని పట్టణం మాదరాజుపట్ట ఆమాదరాజపట్టణమే కాలాన్ని మనశబ్దాల్ని బాగా లేని ఇంగ్లీషువారి నోళ్ళల్లో మదరాసుపట్నమైంది. మరి తకాలానికి మదరాసుపట్నం రాసు అయింది. ఈమాదరా చంద్రవంశపురాజునికూడా పై డాన్ ఎడ్మినిస్ట్రేషన్ మాన్యుల్ చెపుతూవున్నంది.

మాదరాజు అనే తెలుగునాయ పేరు ఇప్పుడు మనకు వింతగా కవచ్చు. కాని ఆరోజుల్లో మాయ్య, మాదన్న, మాదరాజుఅనే తెలుగువారిలో విరివిగావుండే కాలానికి అనగా ఇంగ్లీషువారు రాసులో గిడ్డంగికట్టేకాలానికి చెం ఇంచుమించుకాలంలో దనామంతో చరిత్రప్రసిద్ధులైన ఇద్దరి ఆంధ్రమహాశయుల నాల్ని ఉదాహరిస్తే మాదరాజు లో వుండే వింతతనం కొంతతగ్గచ్చు. గోలకొండ నవాబులకొలులో అక్కన్నతోబాటు ప్రధాన నిర్వహించిన మాదన్నమంత్రి డున్నూ, రాజశేఖరచరిత్రం రయించి నాదిండ్ల గోపన్న మంత్రికి కితం చేసిన మల్లనకవి తండ్రి దయ్య మరిఒకడున్నూ అనాటి శబ్దవాచ్యులైన సుప్రసిద్ధాం మహాశయులు,

తెలుగుదేశపు సముద్రతీర నగలకి పట్నం అనే పేరుజతచేస్తూ వుండడం ఒక ఆచారమైవున్నట్లు కూడా కనిపిస్తుంది. కళింగపట్నం, భీమునిపట్నం, విశాఖపట్టణం, పెదపట్నం, మచిలీపట్నం, కాళీపట్నం, క్రొత్తపట్నం, నైజాంపట్నం, అల్లూరు కొత్తపట్నం, రామయపట్నం, గంగపట్నం, కృష్ణాపట్నం, దుగరాజపట్నం, మాదరాజపట్నం (గంజాంనుండి మదరాసువరకుగల తెలుగువారి సముద్రతీరపు) ఊళ్లు దలయినవి ఇందుకు నిదర్శనాలు. ఇందులో దుగరాజపట్నం నెల్లూరు జిల్లాలో వుండి మాదరాజపట్నానికి సమీపంలోవుంది. దుగరాజపట్నంలో గిడ్డంగులు కట్టుకుని పాశ్చాత్యులు దానిని ఆర్మగాన్ అని వ్యవహరిస్తూ వచ్చారు. దుగరాజుపేర దుగరాజపట్నం వెలసినట్లే మాదరాజుపేర మాదరాజపట్నం వెలసింది. పాశ్చాత్యులు దుగరాజపట్టణాన్ని ఆర్మగాన్ చేశారు, మాదరాజపట్టణాన్ని మద్రాసుచేశారు.

సాధారణంగా ఏప్రదేశానికైనా పేరుపెట్టే, పేరుఇచ్చే అధికారం ఎవరికి ఉంటుంది? స్వానుదారుడికి ఉంటుందని చిన్నపిల్లవాడికి సమేతం తెలుసు. అయినా మదరాసు మాదే అని అరవవాళ్లు అంటూంటే అది పట్టపగలు చేసే బందిపోటు దొంగతనం అవుతుంది

ఈగొడ్డ మనది. దీనిని మదరాసుఅన్నా, చెన్నపట్టణం అన్నా అవి మనపేర్లే. ఆంధ్రులు జ్ఞాపకం వుంచుకుంటారు గాక!

మద్రాసులో మొదటి పోలీసు అధికారి, గవర్నరు అంగరక్షకుడు ఆంధ్రు

పెద్దనాయకుని ఉద్యోగం, ప్రాభవం

మదరాసు మొదటి పోలీసు అధికారి అయిన పెద్దనాయుని పేర ఇప్పటికికూడ పె ద్ద నా యు ని పే ట ప్రఖ్యాతం అవుతూ ఆంధ్రులకు మద్రాసు మట్టిమీద గల హక్కును చెప్పక చెప్పుతూవుంది.

మద్రాసులో మొదటి పోలీసుఅధికారి తెలుగువాడు. ఈస్టిండియా కంపెనీవారు మదరాస్సులో గిడ్డంగి స్థాపించిన రోజుల్లో ఇక్కడ ఉద్యోగులు అందరూ సాధారణంగా తెలుగువారే అయివుండేవారు.

మునసబు, కరణం, నాయకుడు అందరూ తెలుగువారే అయివుండేవారు. నాయకుణ్ణి పెద్దనాయకుడు అనేవారు. నాయకుణ్ణే తలారిఅని అనడంకూడా ఇప్పుడు వాడుకలో వుంది.

పూర్వం గ్రామాల్లో అన్నివృత్తులవారికి మాన్యాలువుండేవి. ఆపద్ధతిలో నే పెద్దనాయకుడికిన్నీ మద్రాసులో మాన్యాలు వుండేవి. ఇప్పటి పెద్దనాయని పేట వున్నస్థలం పూర్వం మద్రాసు పెద్దనాయకుడు మాన్యంగా అనుభవించిందే.

అయితే మరి ఈ పెద్దనాయకుడు అరవవాడై వుండడు అనడానికి మీకు ఆధారమేమిటని కొందరు ప్రశ్నింపవచ్చు. అరవంలో 'పెద్ద' శబ్దంలేదు. 'పెద్ద'కు అరవంలో 'పెరియ' అంటారు. ఉద్యోగప్రదేశం అరవదేశంఅయితే అతలారిని పెరియనాయకన్ అని అనివుందురు. ఉద్యోగంచేసేది తెలుగువాడున్నూ, ఉద్యోగప్రదేశం తెలుగుదేశమున్నూ కాబట్టి ఆంధ్రనామమైన పెద్దనాయకుడు అనేది వాడుకలో వుండింది. ఆ పెద్దనాయకుడి మాన్యక్షేత్రం క్రమంగా పెరుగుతూవచ్చిన ఊళ్ళోకలిసిపోయి పెద్దనాయని పేటగా ఇప్పటికిన్నీ మద్రాసులో ఒక భాగమై ఒకనాడు మద్రాసుఅంతటికినీ తెలుగువాడు పోలీసుఅధికారి అయివున్నాడనే విషయాన్ని స్పష్టంగా చాటుతూవుంది.

మద్రాసుచరిత్ర ప్రారంభమైన ఆదినాళ్లో ఈపోలీసుఅధికారి నిర్వహింపవలసినపనులు ఏమైవుండేవి? అతను వానిని ఎట్లా నిర్వహించాడు? మొదలయిన విషయాలు ఈసందర్భంలో తెలుసుకోవలసివుంది.

పెద్దనాయకుడు మద్రాసులోని తలారులకందరికీ పెద్ద. ఈతలారులే నేటి మద్రాసు పోలీసులకు తొలిరూపాలు.

తనక్రింద కొంతమంది సేవకుల్ని వుంచుకుంటూ- జంటూ(తెలుగు)టౌన్ (ఇదే బ్లాక్ టౌన్— ఇప్పటిజార్జిటవున్)లో దానిచుట్టుపట్లను పేటలలోనూ యాన్ని కాంతి ల్ని కాపాడ్డం పెద్దనాయకుని నకృత్యమై వుండెను.

అతడు దుండగుల్ని పట్టి విచారణ పర్యంతమూ నిర్బంధంలోవుంచవ

ఊళ్ళో దొంగతనంజరిగేపక్షంలో తను వస్తువుల్ని పోగొట్టుకొన్న వారుపోగొట్టుకున్నవస్తువుల విలువ కు ధనం అపరాధంగా కట్టవలసివుం

అతని ఉద్యోగం మునసబు, కర ఉద్యోగంలాగే వంశపరంపరా వస్తు వేది.

బ్రిటిష్‌వారు రాకపూర్వమే ఉద్యో గం మద్రాసుపట్టణంలో వుండివుం మద్రాసుపట్టణంవున్నప్రదేశం తెలు దేశమే కాబట్టి ఈప్రదేశంలో కాలంగా తెనుగువాడే పెద్దనాయ వుండేవాడు. ఏర్పాటైవున్న పెద్దనా కుని ఉద్యోగపద్ధతిని ఇంగ్లీషువా ద్రాసుపట్నం వారిచేతులలోకి తరవాతకూడా వుంచి కొనసాగించా

1639-లో ఇంగ్లీషువారు మద పట్నంలో మొదటిఫ్యాక్టరీ స్థాపించ పెద్దనాయకునిపేరు ఆనాటి రికార్డు మొదటిసారి 1654-వ సంవత్సరపు తాలలో కనిపిస్తూవుంది. ఆ కాగి లో అతని ఇళ్ళనుగూర్చి, అతని మా ల్నిగూర్చి వివరాలు ఇయ్యబడ్డాయి.

అతని మాన్యాలున్నప్రదేశాన్ని లో కుమ్మరిపేట అనేవారు. అకు పేట వున్నప్రదేశాన్ని కంపెనీవా నాయకుడికి ఈనాముగా ఇచ్చి ఊళ్ళో పెద్దనాయకునిప్రభావం

[illegible]వరిల్లి నపిమ్మట కుమ్మరిపేట అనేపేరు [illegible]ద్ధదిగా మాటుపడిపోయి పెద్దనాయ[illegible]ట అనేపేరు వాడుకలోకివచ్చింది. [illegible]కన్నీ ఆపేరే ఆపేటకు చెల్లుతూ [illegible].

[illegible]మాన్య క్షేత్రాలమీద వచ్చేవరుమానం [illegible]క పొరుగూళ్ళనుంచి మద్రాసులోనికి [illegible]ధాన్యంలోను, వంటచెఱుకులోను, [illegible]కా ఇతరవస్తువులలోనూ అతనికి సుం[illegible]వసూలు చేసుకునే అధికారంవుండేది. [illegible]ంకం ధనరూపంగాకాక వస్తురూపం [illegible]వుండేది. మద్రాసులో పట్టుకోబడే [illegible]లమీదకూడా వస్తురూపకమైన సుం[illegible]న్ని వసూలుచేయడానికి అతనికి అధి[illegible]రంవుండేది.

1659-వ సంవత్సరంలో పెద్దనాయ[illegible]కి కంపెనీవారు ఇచ్చినకవులు పర[illegible] ఇప్పటికిన్నీ రికార్డుఅయివున్నాయి. [illegible]hronological Annals of the [illegible]itish Govt of Madras from [illegible]39 to 1861) ఈకవులు పుట్టింది [illegible]9 జూన్ 22-వ తేదీని. మద్రాసు [illegible] అప్పటికి ఇంగ్లీషువారు గిడ్డంగిఏర్ప[illegible] పందొమ్మిది సంవత్సరాలు అయింది. [illegible]దొమ్మిది సంవత్సరాలలోను పట్నం [illegible]గా అభివృద్ధిపొందింది.

[illegible]పట్నం బాగా అభివృద్ధిపొందిన కా[illegible]ంచేత పెద్దనాయకుడిదగ్గర ఆదిలో [illegible]డిన ఇరవైమంది సేవకులూ సరిపో[illegible]రుకారు ఇప్పుడు ఏభైమంది వుంటే [illegible]ని పనిసాగడం కష్టమని పెద్దనాయ[illegible]కు అధికార్లకు వెల్లడిచేశాడు.

[illegible]దినదినాభివృద్ధిపొందుతూవున్న ఊరు [illegible]క్క అక్కరను గమనించి కంపెనీ[illegible]రు పెద్దనాయకుడు చెప్పినదానికి అం[illegible]రించి అతనికి ఇదివరకు వున్నవికాక [illegible] పద్ధెనిమిది కొత్తమాన్యాలు యిచ్చి ఏభైమంది సేవకుల్ని పెట్టుకోడానికి వీలు కల్పించి కొత్తకవులు యిచ్చారు. కంపెనీవారు నాటుదారిని సరకుతీసుకొనిపోయేటప్పుడు రెండువందలవరకు సేవకుల్ని వెంటబెట్టుకుని కూడావెళ్ళవలసిన బాధ్యతకూడా పెద్దనాయకుడిమీద నిలిచివుండేది. ఆఅదనపుసేవకులికి కంపెనీవారు బేటాఇచ్చేనిర్ణయం. ఇవి కొత్తకవులలోని కొత్తషరతులు.

కంపెనీవారిసేవలో ప్రత్యేకంగా సేవకులు వుండేవారు. వారు యుద్ధభటులు. పెద్దనాయకునిసేవకులు పోలీసువారు. ఈదృష్టితోనే కంపెనీవారు వీరినిచూస్తూవుండేవారు. (Vestiges of Old Madras, Vol 1)

మద్రాసు ఆంధ్రులదే అనిచెప్పడానికి చూపగల నిదర్శనాలలో పెద్దనాయకుని ఉద్యోగం ఒకటి. దానిఅనంతరచరిత్రతో మనకు ప్రస్తుతం ప్రసక్తిలేదు.

పెద్దనాయకుడు పేరునుపట్టే తెలుగువాడని తెలుస్తూవుంది. ఈప్రదేశం తెలుగువారిది కాబట్టిన్నీ, ఆరోజులలో ఇక్కడవున్న జనుల్లో విశేషంతెలుగువారే కాబట్టిన్నీ కంపెనీవారు ఈఉద్యోగంపైనా, ఈఉద్యోగిమీదా అంతగురి వుంచారు. మద్రాసు బాగాపెరిగి గవర్నరుల పరిపాలన ఏర్పడినకొత్తలో గవర్నరుకు అంగరక్షకులుగా (Body Guards) పెద్దనాయకునిసేవకులే వుంటూవుండేవారు. (Vicissitudes of Fort st George)

మద్రాసులో ఈపోలీసుశాఖను బాగా ప్రోత్సాహపరచి అభివృద్ధికితెచ్చింది థామస్ ఛేంబర్సు అనేఅతను. ఈవిషయంలో అతను 1655-వ సంవత్సరంలో నడిపినచర్య అంతా (Fort St George—Madras) ఆనాటి తెలుగువారికి ఈమద్రాసుగడ్డమీదవుండిన ఆధిక్యాన్ని, ప్రాబల్యాన్ని తెలుపుతూవుంది.

మదరాసు మొదటిపోలీసు అధికారి అయిన పెద్దనాయకునిపేర ఇప్పటికికూడ పెద్దనాయనిపేట ప్రఖ్యాతం అవుతూ ఆంధ్రులకు మద్రాసుమట్టిమీదగల హక్కును చెప్పకచెబుతూవుంది.

అయితే మద్రాసులో అరవఆంధ్రవిభేదం ఈనాటిది మాత్రమె కాద

ఆదిలో ఆంధ్రులదే పైచేయి

పెళ్ళిమంటపాలనిర్మాణంలో
గుర్రంమీగ ఎక్కి ఊరేగడంలో
ఆంధ్రులకు ఉన్నహక్కులు అరవవారికి లేవు.
పాఠశాలల్లో
తెలుగు పిల్లకాయలు పలకలమీద వ్రాసుకునేవారు.
అరవపిల్లలు క్రింద చతికిలపడి ఇసుకలో వ్రాసుకునేవారు.

రచయిత:

కొత్తపల్లి రామమూర్తి, యల్.యమ్.ఇ

మద్రాసు అరవలదా ! ఆంధ్రులదా? అనేవాదం ఇప్పుడు మనల్ని ఎదుర్కొనివుంది. ఈవాదాన్ని ప్రకాశంపంతులుగారున్నూ, సాంబమూర్తి గారున్నూ ఎజంబ్లీ ఎలక్షన్లకి పూర్వం కాంగ్రెస్ వర్కింగు కమిటీవరకున్నూ తీసుకువెళ్లారు. వర్కింగుకమిటీవారు లోలోపల ఏమన్నారో పైకి పొక్కలేదు. ఎలక్షన్లలో మాత్రం మద్రాసు నగరానికి ఎజంబ్లీలోవున్న నాలుగు సీట్లల్లోనూ రెండుసీట్లు తెలుగువారికి, రెండుసీట్లు అరవవారికి ఇచ్చారు. కాని దరిమిలానడచిన మదరాసు వ్యవహారాల్లో అరవలు, ఆంధ్రులు సరిసమానంగా వుండటం లేదు. అరవలదే పైచేయిగా వుంటూవుంది.

అయితే మద్రాసులో అరవ, ఆంధ్రవిభేదం ఈనాటిదికాదు. మద్రాసులో ఆదిలో ఆంధ్రులసంఖ్యే ఎక్కువగా వుంటూవుండేది ఆరోజుల్లో అరవలు లేనేలేరని చెప్పవచ్చు. క్రమంగా వచ్చారు వచ్చింతర్వాత తామరలా అల్లుకోడానికి అరవలు ఫస్టు అల్లుకుని ఆంధ్రులతో తగాదాపెట్టుకున్నారు. కాని ఆనాటి తగాదాల్లో ఈనాటికిమల్లే అరవలది పైచెయ్యికాలేదు. వెనక జరిగిన అరవ, ఆంధ్ర వైషమ్య వృత్తాంతం ఒకటి వివరిస్తాను. దానిని చదివి ఆనాడు ఆంధ్రులు మదరాసులో ఎంతధీమాగా, ఎంత గౌరవంగా వుంటూవుండేవారో పాఠకులే నిర్ణయించుకోవచ్చు.

ఏకైవచ్చి మేకైబిగిసాడన్న

సామెత అరవవారిపట్ల స
మైంది. తెనుగువారిని ఆశ్రయ
మదరాసులో స్థానము పొంది
మదరాసు నేడు మాదేఅని క
స్తూవున్నారు! ఎంతసాహసము

ఈస్టిండియా కంపెనీవారి
దటిరోజుల్లో ఇక్కడ తెనుగువ
ముఖ్యవర్తకులుగా వుండేవారు.
దులో బేరి తిమ్మప్ప, శేషాద్రి
యుడు, కాశీ వీరన్న, చిన్న వె
టాద్రి మొదలగువారు ముఖ్యు

బేరి తిమ్మన్న చెన్నపట్టణం
ర్మాణమునకై అద్వితీయసహా
రము చేసినాడు కంపెనీకి. అ
స్వయముగా తనసొత్తుతో
కేశవస్వామి ఆలయము, మల్లేశ్వ
స్వామి ఆలయము కట్టించినట్లు
లియుచున్నది. బేరి తిమ్మప్ప 16
లో దేవాలయము కట్టించా
నాణెములువేయు యంత్రాల
మునకు అధికారిగా నున్నాడు.
జలకు ఉచితముగా భూములు
ప్పించి, యిండ్లు కట్టించి యిప్పి
నాడు.

అతని తరువాత కొంతకా
నికి అరవవారు మదరాసులో
త గలాభాచేయసాగిరి. తెలు
వారికి అధిక హక్కులున్నట్లు నిర
పించుటకుగాను అరవవారిని పెం
మండపములుకు పంద్రెండు స్థం
ములు పెట్టుకోనిచ్చేవారు కా
వారి పెళ్ళిమంటపాలకి పదకొం

స్తంభాలతోనే వారు తృప్తిపడి వుండవలసివచ్చేది. తెనుగువారు మాత్రం తమతమ ఇళ్ళలో జరిగే పెళ్ళిమండపాలకి పన్నెండేసి స్తంభాలు పెట్టుకునేవారు. అరవవారు గుఱ్ఱాన్ని ఎక్కి ఊరేగకూడదు. తెలుగువారికి గుఱ్ఱంఎక్కి ఊరేగే మర్యాద చెల్లేది.

1652-వ సంవత్సరంలో అనగా మదరాసులో ఫ్యాక్టరీ స్థాపింపబడ్డ పన్నెండు ఏళ్ళకి ఈఅరవ ఆంధ్ర తగాదా రేకెత్తింది. అప్పుడు బేకర్ అనేవాడు ఇచ్చటి ఇంగ్లీషు ఫ్యాక్టరీకి అధ్యక్షుడుగా వుండేవాడు. గ్రీన్‌హిల్ అనేదొర ఏజంటు. గోర్లే అనేదొర మరో సభ్యుడు ఈముగ్గురున్నూ కలిసి ఈఅరవ,ఆంధ్ర తగాదాలకు సంబంధించిన పత్రంమీద— ఈపత్రం తెలుగులో వ్రాయబడిందనే విషయం మనం జ్ఞాపకం వుంచుకోవాలి —సంతకంచేశారు. దేశీయుల తరఫున సంతకంచేసినవారు కోనేరు చెట్టి, శేషాద్రినాయుడున్నూ. ఈ కాగితాన్నిబట్టి ముత్యాలపేట భాగం అరవవారికీ, పెద్దునాయనిపేట భాగం తెలుగువారికి ప్రత్యేకించబడింది. ఈకాగితంమీద సంతకాలు 1652 నవంబరు ౬-వ తేదీని అయ్యాయి.

కాని తగాదా సమసిపోలేదు. ఆగి వెంటనే గలాటా ప్రారంభమైంది. యుద్ధభటులువచ్చికూడా శాంతి నెలకొల్పడానికి చాలా కష్టపడ్డారు ప్రెసిడెంటు బేకర్ అందుమీద అరవనాయకుల్ని, తెలుగునాయకుల్ని పట్టి బంధించి సమాధానానికి తీసుకువచ్చేడు. అరవవారు తెలుగువారి వీధులగుండా ఏఊరేగింపు కాని తీసుకుపోకూడదని తీర్మానించాడు.(Madras in the Olden Times)

ఆరోజుల్లో మలబారువారు (అప్పుడు అరవవారిని మలబారువారనీ, తెలుగువారిని జెంటూలనీ పిలిచేవారు)స్కూళ్ళల్లో క్రిందకూర్చుని ఇసకలో అక్షరాలు దిద్దుకొనేవారనీ, తెలుగువారు పలకలమీద, బల్లలమీద వ్రాసేవారనీ తెలుస్తూవుంది. (Dialogues From Madras)

ఆరోజుల్లో తెలుగులో వ్రాసిన పుస్తకం ఒకటి ఇంగ్లీషులోకి, జర్మనీలోకి తర్జుమాచేశారనీ, ఆతర్జుమా అయిన పుస్తకం హాలీనగరంలోఅర్ఫన్‌హౌస్‌లో అచ్చుపడ్డదనీ తెలుస్తూవుంది. ఆనాటి తెనుగువారు ఇంత అధికులై వుండేవారు.

అరవ, తెలుగు గలాటా తిరిగి 1654 లో రేకెత్తింది. ఇల్లుదోచుకోవడం, నరుక్కోవడం, జుట్లు కత్తిరించుకోవడం విరివిగా సాగింది. ఐదువందలమంది యుద్ధభటులు రోజల్లా తంటాలుపడికాని శాంతి నెలకొల్పలేక పోయారు. 1656 లోనూ పెద్దగలాటా జరిగింది. వీటి అన్నిటిలోనూ తెలుగువారిదే పై చేయిగా వుంటూ వుండేది.

1707 ఈ తగాదా మరీ పెచ్చరిల్లింది ఆరునెలలు అవ్యాహతంగా సాగింది. ఏడాది సంప్రదింపులు జరిగితేకాని శాంతి నెలకొన్నది కాదు. అప్పుడు అరవ, ఆంధ్రజాతులు ఉపయోగించవలసిన ప్రదేశాల సరిహద్దులు నిర్ణయింపబడ్డాయి. తెనుగువారి ఇళ్ళమధ్య ఇల్లువున్న అరవవారిని వారివారి ఇల్లు అమ్మివేసుకుని అరవవారు ఉన్నభాగాలకు పోవలసిందిగా ప్రభుత్వంవారు నిర్ణయించారు.

1707 ఆగష్టుమాసంలో అరవంలో ఈతగాదాలను పురస్కరించుకొని రాజద్రోహపూరితమైన వ్రాతలుకల కరపత్రాలుపుట్టేయి. మళ్ళీ తగాదా రేగింది. కంపెనీ ఏజెంటు ఒకడు తనఉద్యోగం పోగొట్టుకోవలసి వచ్చినంత తీవ్రంగా తగాదానడిచింది. అతికష్టంమీద అప్పటికి ఆగాదా అణిగింది. తగాదా రేకెత్తించేజాతి కంపెనీవారికి పెద్దమొత్తాన్ని అపరాధంగా చెల్లించాలనే నియమం ఒకటి మోపబడ్డది.

అయినా తగాదాలు అప్పుడప్పుడు రేకెత్తుతూనే వచ్చేయి. ఇప్పటికిన్నీ ఈతగాదా ఏదోరూపంతో వుంటూనేవుంది. మద్రాసు తమిళులకు, ఆంధ్రులకు పంచబడి ప్రత్యేక రాష్ట్రాలు ఏర్పడేవరకు ఈతగాదాలు వుంటూనే వుంటాయి.

వైశ్యులదృష్టితో చూచినా మదరాసు మహానగరం మన

మద్రాసుపోతే మననిధులుపోతాయి

మద్రాసులో మన వైశ్యులనిధులు కోటిరూపాయిలకు మించివున్నాయి. ఈనగరాన్ని మనం వదిలిపోతే ఈ నిధులన్నీ అరవలచేతుల్లోకి పోతాయి. ప్రాజెక్టులకు వారు లాగిందికాక ఈడబ్బునుకూడా చేతులారా వారికి అప్పగిస్తారా ?

రచయిత:

జమిలి నమ్మాళ్వార్

(1) ఆంధ్రరాష్ట్రసమస్యకు ప్రాముఖ్యతకు వచ్చిందిప్పుడు— గతయిరువై అయిదుసంవత్సరాలలో ఎవరిదృష్టిని ఆకర్షించని సమస్యలు బయలుదేరినాయి. అందు ముఖ్యంగా, మద్రాసురాజధానిలో అచ్చటచ్చట నివాసమేర్పఱచుకొన్న ఆంధ్రులు, మైసూరు హైదరాబాదు రాష్ట్రాలలోవున్న ఆంధ్రులు, నానాజాతులకు కూడలియైన— చెన్నపట్నంలో వున్న ఆంధ్రులు— వీరివిషయంలో చాల క్లిష్టమైనవిషయాలు క్రొత్తగా వస్తూవున్నాయి.

(2) తీరికగా లోతుగా ఆలోచిస్తే, ఉద్యోగాలవిషయంలోగాని, సౌకర్యాలలోగాని, చాలకాలంనుండి, ఆంధ్రజిల్లాలకు క్రమమైన, నిబ్బరమైన పద్ధతిలోనే అన్యాయం జరుగుతూవున్నట్లున్నది— అన్యాయం, అన్నివిధాలా- మనవారు దీనిని కనిపెట్టియున్నట్లు కనపడదు. ఆంధ్రరాష్ట్రోద్యమము బయలుదేరినప్పుడు-- స్వీయాభివృద్ధికే అన్నట్లుగా కనపడుతుందిగాని- యిప్పుడో— ఆత్మసంరక్షణార్థం; ఆంధ్రజాతీయత, ఆంధ్రభాష, ఆంధ్రవ్యక్తిత్వము నశించకుండా వుండడానికే— యీయుద్యమంతో అవసరంకలిగింది—ఇది సందేహాలులేనివిషయం.

(3) మనకున్న—సహాయసంపత్తినంతా, చేరదీసికొనవలసిన సమయం ఆసన్నమైంది. అచ్చటచ్చట చిందరవందరగా చెదరిపోయిన మనచుట్టాలను, మన ఆస్తుపాస్తులను, లావాదేవీలను, యిచ్చినవి పుచ్చుకొన్నవి లెఖ్ఖతేల్చుకోవలసివుంది. అందులో ముఖ్యంగా జనాభానుగూర్చి చూడాలి ముందుగాను.

(4) మద్రాసుపట్నం అరవంమాట్లాడేవారుహెచ్చు కాబట్టి మద్రాసు అరవ

వాండ్ల
న్నారు—
న్న
హోదరగకై—వాండ్ల రాష్ట్రకాంగ్రె
సభలో ఈతీర్మానం వృత్తులుకా
వు. అయితే తెలుగువాండ్ల తెలివి
మీద ఆధారపడివుంది యీసమస
ష్కారం.

(5) యీరాజధానిలోవున్న జా
లో, వైశ్యులుకూడా— ప్రాము
గలవారే! క్రమేణ— కారణాంత
చేత— వాండ్లపలుకుబడి తగ్గిపోయి
ఒకప్పుడు సముద్రవ్యాపారంచేసిన వీ
నేడు- మర్వాడీగుమాస్తాలుగ తయా
రుచున్నారు.

(6) యీవైశ్యులు రాజధాని
టూవున్నారు- తెలుగు అరవం మళ
ళం కన్నడజిల్లాలన్నిటిలో అల్లుకొ
రు. అదిగాక మైసూరు, హైదరా
మధ్యరాష్ట్రాలలో చాందావగైరా
తాలలోకూడ ప్రాకినారు. వీరంద
యాప్రాంతాల్లోవున్న భాషల్లో
వ్యవహారాలు జరుపుకొంటారు. అ
ఆచారాలుకొన్ని ఆచరిస్తారు—
రూ ఒకజాతివారేనా అనేదే యీ
పాంశం.

(7) తెలుగుబ్రాహ్మలకు అరవ
హ్మలకు భేదాలు లక్షలు. తెలు
లో ముఖ్యభాగాలు రెండు- వైది
నియోగులు—, యీభేదం అరవవా
కనుపించదు. మళయాళపు అసలు
హ్మలు, నంబూద్రీలు- వారికీ తె
అరవవారికీ వున్నభేదాలు- చెప్ప
కానివి. సంబంధబాంధవ్యాల

ం కెందుకు? కాని- యిట్టివిపరీతమైన ధాలు- పైనచెప్పినట్లు వివిధదేశాల్లా న్న వైశ్యులలోలేవు- పైరకాలవారం కి సంబంధబాంధవ్యాలున్నాయి. దేశ లాల ననుసరించి, కొన్నిఆచారాలు ధించినా- అంతరంగికంగావున్న జాతీ ంత్య నిత్యజీవనమూ- సమానంగా నిలిచి న్నాయి. అందరికి తెలుగుమాట్లాడడం లిసును. వైశ్యులకు కులదేవత అనబడే న్యకాపరమేశ్వరీదేవతను అందరు కొలు రు. పూజిస్తారు. ఆంధ్రేతరప్రదేశా ం, మిశ్రమప్రదేశాలుఅయిన పాలఘా ు, కన్యాకుమారి, బళ్ళారి జిల్లాలోని న్నిపశ్చిమగ్రామాలలో కన్యకాపరమే ్వరి ఆలయాలున్నాయి. ఇది చాలా ొప్పనిదర్శనం. వీళ్ళంతా తెలుగుసం త్సరాదిపండుగనే జరుపుతారు. రాహు కాలంచూచినా, తెలుగుపంచాంగం ప్ర కారం 'త్యాజ్యం-లేక-వర్జ్యం'కూడ చూ స్తారు. కాని కొన్ని స్వల్పభేదాలు కూ డా కనుపిస్తాయి- అవి దేశకాలములను బట్టి, మతప్రాబల్యాలనిబట్టి ఏర్పడ్డవే.

వైష్ణవమతప్రాబల్యంచేత వైశ్యుల లోనుండి- త్రైవర్ణికులనే- చిన్నశాఖ ఒకటి ఏర్పడింది. వీరు మద్రాసులో కొంచెం హెచ్చుగాను, తెలుగుజిల్లాలలో విశాఖపట్నం కాకినాడలోను- అరవదేశంలో సేలంజిల్లాలోనూ వున్నారు కొద్దికొద్దిగా. బ్రాహ్మణులలో శ్రీవైష్ణవులు, వైదికులు, నియోగులు, శైవులు, మాధ్వులు, వేరువేరుగా చీలిపోయినట్లు యీత్రైవర్ణికులుకూడా సంబంధబాంధవ్యాలు మానుకొన్నారు యితరవైశ్యులతో. అయితే యింట్లో మాట్లాడేదిమాత్రం- తెలుగు. పసిపిల్లలు మాటలు మాట్లాడం మొదలుపెట్టేటప్పుడు 'అమ్మా' అంటారు. అయితే వీరంతా- ఆయాదేశాల్లోవున్న- ప్రాంతీయభాషను చదువను, వ్రాయను నేర్చుకున్నారు. దానికి కారణం వేరేచెప్పనక్కరలేదు.

(8) మద్రాసులో వైశ్యులు చాలప్రాముఖ్యం-యిది రోజురోజుకూతగ్గుతున్నా- లో నేవున్నారు. మనరాజధానిలో పెద్ద దేవాలయాలతోపాటు స్థితిగతులు కలిగిన కన్యకాపరమేశ్వరీ దేవాలయం వుంది. 10, 15, లక్షల స్థిరాస్తులు కలిగిన 'ఛారిటీసు' (అనగా ధర్మార్థం వినియోగించడానికి ఏర్పడిననిధులు) షుమారు పది వున్నాయి. వీటిమీద ఆదాయంతో, ఒకటి రెండు విశ్వవిద్యాలయాల్ని నిర్వహించవచ్చు.

(9) కాని యిట్టిప్రాముఖ్యతగాంచిన ఆంధ్రశాఖలో చైతన్యం నశించింది. భీరుస్వభావం హెచ్చిపోయింది. వ్యాపారాదులకుకావలసిన ధైర్యసాహసాలు సన్నగిల్లాయి. 'పబ్లిక్‌లైఫు' చచ్చిపోయింది. కలవాడు యిండ్లువాకిళ్ళుకొని, అద్దెలువసూలుచేసి, అల్లుల్లనే దేవతల్ని పూజించి తరిస్తాడు. లేనివాడు- గుజిరాతీ లేక మార్వాడీ- గుమాస్తాగిరితో పొట్టపోసుకొంటాడు.

(10) వీరికి తెలివితేటలు- ధనధాన్యాదులు- సాధనసంపత్తి- సామర్థ్యం లోపంలేదు. కాని వ్యక్తిత్వం, కార్యనిర్వహణం, అందుకుకావలసిన ఉత్సాహం, ప్రోత్సాహం, దీక్ష, ముందడుగు వేయగల శక్తి, ధైర్యం మాత్రం శూన్యం. మనమాంధ్రులన్నమాటగాని- భారతదేశంలోనూ, ప్రపంచంలోనూ వస్తూవున్న విపరీతమైన మార్పులనుగురించి ఆలోచించడంగాని- వాటిలో తమస్థానము, భాగము ఎంత అనిగాని యోచన కించిత్తయినా లేదు.

(11) ఏనాటికి యీనిద్రాస్థితినుండి మేలుకుంటుందో యీజాతి?-

వైశ్యనిధుల మూలధనం ఒకకోటిరూపాయలకు మించుతుంది ఎంతతక్కువగా లెఖవేసినప్పటికీ. దీనిమీద వచ్చేఆదాయముతో జాతికి, దేశానికి ఎంతటిమేలైనా చేయవచ్చు. మద్రాసుమాది అని చెప్పుకునే అరవలు తమపేర మద్రాసులో ఇట్టినిధిని చూపగలరా?

దీనినిబట్టి ఆంధ్రులప్రాబల్యం ప్రతిభ మద్రాసునగరంలో వీరికుండతగిన పలుకుబడి తెలిసికొనవచ్చు. ఇవిగాక అరవ సోదరుడగు పచ్చియప్పమొదలియార్ గారి నిధిలో కూడా, కొన్ని వైశ్యులనిధులు చేరియున్నాయి. ఇప్పటి కివి వాటి ప్రత్యేకత్వాన్ని కోలుపోయినాయి.

మననిధులు ఇట్లా ఇకమీద నీళ్ళకారిపోకుండా వుండాలంటే మనకు ప్రత్యేకరాష్ట్రం అవసరం.

వైశ్యులు ఇంతటి నిధులు ఏర్పాటుచేసి మద్రాసు ఆంధ్రులదే అనే దానికి మరో బలకర విషయాన్ని చేర్చారు.

మద్రాసు మనంవదిలిపోతే ఈనిధులన్నీ అరవలచేతులకు అప్పగించినట్లే అవుతుంది. ఈనిధులకోసమైనా ఆంధ్రులు మద్రాసునగరాన్నిగురించి శ్రద్ధవహిస్తారుగాక!

మద్రాసు వైశ్యులున్నూ తమ ఆంధ్రత్వాన్ని మరిచిపోక మద్రాసు ఆంధ్రమాగానిలో నేవుండే ఉద్యమానికి బాగ తోడుపడతారుగాక

౪౬ పుట తరువాయి.]

లండనునుంచి కంటే- ఢిల్లీనుంచి కంటే అనేకసందర్భాలలో రాష్ట్రానికి మాత్రమే సంబంధించిన పైనా రాజకీయవిషయాలనేకాలు చెన్నపట్నంలో సుడితిరుగుతుంటాయి. తిమ్మిని బ్రహ్మిని, బ్రహ్మిని తిమ్మిని చేస్తుంటాయి. రాష్ట్రాల రాజకీయాల మీదే ఇండియాగవర్నమెంటూ, లండనులో ఇండియా సెక్రటరీ, తద్వారా పార్లమెంటూ ఆధారపడివుంటాయి చెన్నపట్నం గవర్నమెంటులో పలుకుబడి సంపాదించుకుంటే మనకి అనేకలోట్లు తీరిపోతాయి, కాని మన రాజకీయ నాయకులు మద్రాసు ప్రవేశించరు.

మన పట్టాభిసీతారామయ్యగారు చెన్నపట్నంలో వుంటే అక్కడి వాతావరణమే మారిపోతుంది. ఎప్పుడో వారు మద్రాసు ప్రవేశించి వుండవలసినవారు, కాని వారు బందరుపట్ర విడవరు. గాంధిగారికి సలహాలు చెప్పడానికే చూస్తారు కాని, మద్రాసురాజకీయాలు స్వాధీనపరుచుకోడానికి చూడరు. జిల్లాలలో వుండే కుళ్ళురాజకీయాలలోనే ఉట్టాసీదా అవుతూ వుంటారు కాని మద్రాసువెళ్ళి విశాలకార్యక్షేత్రం ఆక్రమించుకోరు.

ఒకటా రెండా! ఒకరా యిద్దరా?

ఇలాగ ఎంతో మంది—ఎన్నో విషయాలలో ఆలిండియాఖ్యాతి సంపాదించుకోతగినవారు- జగత్ప్రఖ్యాతి పొందవలసినవారు జిల్లాలలో మగ్గుతున్నారు. చెన్నపట్నం విలవ వారికి తెలవలేదు. చెన్నపట్నం అన్యాక్రాంతమై, అక్కడి గవర్నమెంటున్నూ, ఇతర్ల పలుకుబడితో నిండి, మన విషయంలో తగినంత నిగహా లేకుండా వుండడం గమనించడం లేదు.

కాంగ్రెస్సే కాదు, జస్టిస్సు, పీపిల్సు, లిబరల్సు—అందరూ అక్కడ తమ ఆంధ్రత్వం స్మరించుకోరు. అన్నిటికీ అరవల ప్రాధేయంలో వుంటారు.

ఏమి జాతీ యిదీ!

ఏమి వృత్తీ యిదీ?

ఆంధ్రయువకుల్లారా! సర్కార్లకూ, రాయలసీమకూ, నెల్లూరికీ చెందిన వర్ధమానచంద్రుల్లారా! పదండి. మద్రాసులో ప్రవేశించండి. అక్కడ ఆంధ్రుల సంఖ్య హెచ్చు అనిపించండి. మద్రాసు జీవం అంతా ఆంధ్రుల చేతిలో వుందనిపించండి.

ఆంధ్రజాతీయతను మళ్ళీ నిర్మించండి.

"మద్రాసు మాట యేమిటి?" అని మేము మళ్ళీ అడుగుతున్నాము.

ఎప్పటి కేనా ఆంధ్రరాష్ట్రం అంటూ వచ్చి, అప్పుడు, బాధ్యత గలవారు, రాజధాని "మేరు (ఇంద్రకీల) పర్వతశిఖరం" మీదనే వుండా లని పట్టుపడితే అందుకు మేమడ్డుచెప్పము. మరిన్ని. యీపరగణా నాలుగు రాష్ట్రాలుగా విడిపోయి, మద్రాసు ఎవరికీ రాజధానిగా వుండని సన్నివేశాలు తటస్థపడితే అందుకు, మాకు, విచారం కూడా వుండదు, కాని యిప్పుడు మద్రాసును ద్వేషించడం అర్థం లేని పని. దానిమాట యెంతమాత్రమూ తలపెట్టగూడ దనడం దూరాలోచన లేని మాట.

ఇప్పటికే మనం అంధులం పించుకుంటున్నాము. ఆదిలో మైనారిటీలో వున్న అరవలు మద్రాసు ఆక్రమించేస్తూ వుంటే మన తెల్లపోయి చూస్తూ పూరుకు పూర్తిగా మైనారిటీలో పడిపోయాము. దీనివల్ల మనకిప్పుడు సరిహద్దు దగ్గిర గడ్డుపరిస్థితు లేర్పడడమే కాదు, దొరతనంలో మనకు స్థానం కూడా లేకుండా పోయింది.

ఇది యిలా వుండగా:

రాష్ట్రం ముందా, నగరనిర్ణయం ముందా? వివేకం వున్నచోట యిది అడ్డుతగలవలసిన సమస్య కాదు, కాని దౌర్భాగ్యవశంవల్ల, మనం, యిప్పుడు, నగరంకోసం కాట్లాడుకుంటూ రాష్ట్రం అక్కర్లే దనే స్థితిలో వున్నాము. నిజానికి, బెజవాడ విషయంలో యిప్పటికి యెవరికీ పేచీ లేదు. అయితే: యూనివర్సిటీ కార్యస్థానం బెజవాడనుంచి యెందుకు వెళ్ళిపోయింది? దాన్ని మళ్ళీ బెజవాడ తీసుకురావాలని దేశంలో దృఢసంకల్పం యేమీ కనపడ్డం లేదేమీ? ఆతప్పు దిద్దుకోగలిగితే మనకు అర్థం లేని శ్రీబాగువొడంబడిక పుట్టడానికి కారణా లేవీ?

ఉన్న పుట్టిమునక అంతా యేమిటంటే!

మనలో నాయకులుగా చెలామణీ అవుతున్నవారంతా భావదాస్యంలో మగ్గిపోతున్నారు. తమ ఆంధ్రత్వమే వారికి భూతంలా కనపడుతున్నది. దృష్టి అంతా వారికి గుజరాతీల పాదాలమీదా, హిందూస్థానీల పాదాలమీదా ముసురుకుంటున్నది. బుద్ధి అంతా వారి అనుగ్రహం తప్పిపోకుండా వుండేటట్టు చూసుకోడంలోనే కలుషితం అయిపోతున్నది. ఆత్మీయవ్యవహారాలు సవరించుకోవాలనే జ్ఞానమైనా వార్కికి లేదు. అలా అని వారు సొంత వ్యవహారాలను విడిచిపెట్టి వూరుకోరు. దీనివల్ల, వారు, పరిస్థితులేమీ అర్థం కాక సకలమూ ధ్వంసం చేస్తున్నారు. పులిమీద పుట్ర అన్నట్టు దీనికితోడు మనకు అరవల ప్రాతికూల్యం వొకటి వచ్చిపడింది. ఈస్థితిలో మనం మద్రాసు విడిచిపెడితే, అటు రమారమి చెంగల్పట్టుదాకానూ, ఇటు హోసూరుదాటి కొంచెం అటోయిటో సేలం దాకానూ విశసించవలసిన ఆంధ్రరాష్ట్రం, ఇటు నాయుడుపేట యివతలికీ, అటు తిరపతి యివతలికీ ముడుచుకు పోదూ? మనం, మద్రాసులో యెదురుకుని పోటీపడుతూ వుంటేనే దొరతనమే కాక, ఆంధ్రమండలాలన్నీ కమ్మేస్తూ వున్న అరవలు, మద్రాసు విడిచిపెట్టి వస్తే యిక హవిష్యం భవిష్యం వుంచుతారా?

బెజవాడ ఆంధ్రరాష్ట్రానికి రాజధాని అయితే, కాకతీయసీమ (నైజామ్సు) లో వున్న డబ్బయిలక్షల ఆంధ్రులకూ నవశక్తి అంకురించడం నిజమే. అది మనకి చాలా అగత్యమైనదే, కాని మద్రాసు అరవల రాజధాని కావడంవల్నే, మన రాజధాని బెజవాడలో కూడా అరవలే మెజారిటీగా వుంటారు. బెజవాడ పాఠశాలలలో తెనుగు ఎగిరిపోయి అరవం పీటపెట్టుకుకూచుంటుంది.

ఇది చూడరాదూ? నాలుగు భాషల కూడలి అయిన నైజాము రాజ్యంలో సగానికి పైగా మన ఆంధ్రులే వున్నారు. దాని రాజధాని అయిన హైదరాబాదు తెనుగుజిల్లాల మధ్యనే వుంది. రాజ్యంలో వున్న జాగీరుదార్లలో గొప్పవారూ ఎక్కువమందీ తెనుగువారే అయివున్నారు, కాని యేమి లాభం? మనవాళ్ళకి అక్కడ యేమీ పలుకుబడి లేదు. మనకంటే బాగా తక్కువ వున్న మహారాష్ట్రులపనీ బాగానే వుంది. వారికంటే చాలా తక్కువగా వున్న కన్నడుల పనీ లోటుగా లేదు. అంతకంటే లొచ్చుగా వున్న మాహమ్మదీయులు—సరేసరి పాలకజాతి కావడంవల్ల వారి సంగతి చెప్పనే అక్కర్లేదు. అయినా యిందర్నీ కాదని, యెక్కణ్ణుంచో వచ్చి, అరవలు, అక్కడ, ప్రముఖులై కర్ణధారులై వున్నారు.

ఇంతెందుకూ?

బెజవాడలో, యిప్పుడు, లీడింగువకీళ్ళయినా ఆంధ్రులు కారే?

మద్రాసంటే మేము వ్యామోహపడిపోతున్నామని యెగతాళి చేస్తే అంతమాత్రాన మేము విచారించము.

ఆత్మవిశ్వాసం యెరగని కాంగ్రెస్సాంధ్రులు గజ్జెకట్టి అపాయకరమైన శ్రీబాగు వొడంబడికను సృష్టించారు. అది యిప్పుడు మరామేకయి కూచున్నది. వెనకమనం హ్రస్వదృష్టి చూపించినట్టే రాయలసీమవారు ఇప్పుడు హ్రస్వదృష్టి కనపరిస్తే రాష్ట్రం సిద్ధించినా మనం యెందుకూ పనికిరాకుండా పోతాము. యునివర్సిటీ వొకచోటా, హైకోర్టు వొకచోటా, రాజధాని వొకచోటా—ఇది మధూకరపు భోజనంలాగా తయారై మన బతుకు నవ్వులపాలు చేస్తుంది.

మేము బెజవాడను ద్వేషించడం లేదు. కాని మనం మద్రాసు విడిచిపెట్టడానికి వల్లకాదు.

రాజధాని మాట తరవాత చూసుకుందాం. చేతనైతే ముందు యునివర్సిటీని మళ్ళీ బెజవాడకు తీసుకువద్దాం రండి. మనం ఆపని చెయ్యగలిగితే శ్రీబాగువొడంబడిక నిమిషాలమీద రద్దయిపోతుంది. అది అలా కావడం మనకి చాలా అవసరం.

ఇంతకీ ·

రాష్ట్రం సాధించుకోవడమూ, రాజధాని నిర్ణయించుకోవడమూ—ఇది అలా వుంచుదాం. ఐనా మన

యువకులు, అన్ని తరగతులవారూ యిప్పుడు వెంటనే లక్షలకు లక్షలు మద్రాసు ప్రవేశించవలసివుంది.

ఏమంటే?

సంఖ్యలో యెంత తక్కువగా వుండినా మన ఆంధ్రులు అక్కడ దిక్కుమాలిన స్థితిలో లేరు. అక్కడ మనవారిలో వకీళ్లున్నారు. డాక్టర్లున్నారు. వర్తకు లున్నారు. ఆఫీసర్లున్నారు. స్వాము లున్నారు. పరిశ్రమలు నడిపేవా రున్నారు. ఇంకా అనేకవృత్తులవా రున్నారు. కొత్తవృత్తులను చేపట్టవలసినవా రున్నారు. కాని అందరూ అరవ యువకుల సాయం లేకుండా ఏమీ. చెయ్యలేకుండా వున్నారు. కారణం అక్కడ తగినంత మంది ఆంధ్రయువకులు లేకపోవడమే. దీనికి సాయం యిక్కడ—అంటే—మండలాలలో లక్షలకొలదీ మన యువకులు నిరుద్యోగులై అవస్థ పడుతున్నారు. వీరందరూ మద్రాసు ప్రవేశిస్తే వాతావరణం తమాషాగా తయారవుతుంది.

జాతికి కొత్త చైతన్యం వస్తుంది.

లోకం అంటే యేమిటో బోధ పడుతుంది.

మద్రాసు అంటే చవుటిపఱ్ఱ కాదు.

అది తెనుగుదేశంలో వున్న యే పెద్ద నగరం కంటేనూ కూడా యెదడున్న మనిషికి సంస్కృతి కలిగిస్తుంది.

ముఖ్యంగా అది మనది. మనం విడిచిపెట్టరానిది.

సారథిసీలువారి 'మాలపిల్ల'లోని ఒక దృశ్యము.



మద్రాసునగరము ఆంధ్రులకాణాచి, అరవల వలస.

చెన్నపురి అనేపేరు మనమిచ్చింది.

చెన్నపురి ఆంధ్రులు కట్టినది.

ఆంధ్రసాహిత్యమునగల చెన్నపురి అసలు చరిత్ర.

రచయిత:

బుర్రా శేషగిరిరావు, బి.యే., యల్.టి.

(భారతీతీర్థ ప్రధాని.)

మన దాక్షిణాత్యుల కనేకులకు చెన్నపురి యరవవారిదే యనియు, నం దాంధ్రులు వలస వచ్చిన పరదేశు లనియు నభిప్రాయము గలదు. కాని ఇది కేవలము భ్రమ. చెన్నపురి యసలు చరిత్ర ఆంధ్రసాహిత్యములో గలదు. చెన్నపురిని తొలుదొల్త స్థాపించినవారు ఆంధ్రులు, పద్మనాయక వెలమలు, వేంకటగిరి మహారాజవంశమువారిబంధువులు, మేనమామలు, రాజ్యాధిపతులు దామెర్లవారు వీరిలో దామెర్ల అంకభూపాలుడను వీరుడు రచియించిన "ఉషాపరిణయము" అను అయిదాశ్వాసముల ప్రబంధములోని వంశవర్ణమున నీచెన్నపురి కట్టిన వృత్తాంతముగలదు. కృతికర్త సోదరుడు దామెర్ల వేంకటభూపాలుడు చెంజీ (జింజీ) నగరమును జయించి తమ తండ్రి చెన్నభూవరునిపేర "చెన్నసముద్రము" అను పట్టణము కట్టించెను. వీరి మరియొకసోదరుడు అయ్యనృపతి తమతండ్రిపేర ప్రళయకావేరీ (పులికాటు) మైలాపురములమధ్య "చెన్నపట్టణము" కట్టించె. ఈయము"న నిట్లు తెలుపబడినవి.

క. శంకరనిభయశు లోకభ
 భయంకరసమదారివీరహారిన్ రణని
 శ్శంకుని(జెన్నేంద్రుడు చిన [వేం
 వేంకటవిభు వెంగమందు వెలయంగనియె

మ. రహి నవ్వేంకటధారుణీరమణు(డౌ
 రా, తండ్రిపే రొప్ప(గా
 మహి(జిత్రం బగు చెన్నసాగరము ధ
 ర్మన్ఫూర్తి గట్టించె స
 త్యహరిశోదితతేజు(గృష్ణఘనవా
 హాధీశజున్ వాలి బ [లుభలీ
 ల్యహిసే జెంజిరమాధ్యు(ద్రుంచి
 లం గాంచె రామోన్నతిన్.

తే. ప్రళయకావేరి మైలాపురంబు గల్పి
 తీరమున(బోర నడిమట్టు పెట్ట(దండ్రి
 పేర(దన్మధ్యభూమిని(బృథువిభూతి
 నలవరిచె(జెన్నపట్టణ మయ్యనృపతి.

ఈదామెర్లవారిది రాజ్యాధిప వంశమని యీక్రిందిపద్యమందు గలదు

క. ఏవంవిధకీర్తిమహా
 ప్రావృతహరిదంతధరణిపాలకపటలీ
 పావనదామెరవంశపు

వీ యింటియాడపడుచును వేంకటగిరి శ్రీ వెలుగోటివారి కిచ్చినట్లు

చ. గుణనిధి వేంకటమ్మ వెలి
 గోటికులాంబుధపూర్ణిమాసుధా
 ఘృణి యగు రంగభూపమణి
 కిన్ సహధర్మిణియై జగజ్జన
 ప్రణుతు(గుమారరంగనర
 పాలు మహామహు నేచభూధవా
 గ్రణి రణశూరు సింగవిభు(
 గాంచె(గుమారుల మేరుధీరులన్.

ఇంతకు పూర్వతరములో శ్రీ వెలుగోటివారి యాడబిడ్డను వీరిపూర్వులలో నొకరి కిచ్చినట్లు:

క. వెలుగోటితిమ్మభూధవు [వేం
 నలవన్ జనియించినట్టి వనితామణి
 గళసాధ్వని ధర్మప్రభు [డై
 తిలకుం డుద్వాహమయ్యె ధీరస్తుతు(

అను పద్యములో శ్రీదామెర్ల ధర్మప్రభునిగూర్చి కలదు.

ఇందువలననే గాబోలు, నేటికిని వేంకటగిరి ప్రభు వంశీయులకు చెన్నపురి వారి జీవితమందు మమకారము కనబడుచున్నది. చెన్నపురి యాంధ్రులు కట్టినది. ఆంధ్రులు రాజ్యము చేసినస్థలము ఆంధ్రులదే. అరవలే వలస వచ్చినవారు.

[మన సారస్వతమున చెన్నపురిగాథ ఇట్లుండగా కొందరు తమిళులు ఆంధ్రనాయకరాజులతో సంబంధంకలుపు చెన్నపురినామము దీనికి మొదట్లో లేదనీ, ఆదిలో దీనిని చిన్నపట్టణం అనేవారనీ, గడుసువారైన ఆంధ్రులు దానిని చెన్నపట్టణంగా మార్చుకుని తమనాయకరాజుకి ముడిపెట్టుకున్నారనీ వాదిస్తున్నారు. వారి ఈవాదం నిలవజాలింది కాదు. ఆనాటి ఈస్టిండియాకంపెనీవారి పత్రాలు ఒకసారి చూస్తే నిజం తేలుతుంది.

జనాభా లెక్కలలో మొదటినుంచీ అరవవారి కుమ్మక్కు వుంది.

జనాభా లెక్కలు : అరవల హస్తలాఘవం

ఇకమీద ఇది చెల్లనియ్యకాడదు.

అరవవాళ్లు మొదటినుంచీ అతితెలివిగా జనాభా లెక్కల్లో తమప్రాబల్యాన్ని చూపుకుంటూ వస్తున్నారు.

హిందూదేశంలో మొదటిసారి జనాభా లెక్కలు 1871-వ సంవత్సరంలో తీసుకోబడ్డాయి.

ఇంతకుపూర్వం 1822 లో ఒకసారి, 1868 లో ఒకసారి వివిధజిల్లాలలో జనాభా లెక్కలు తయారుచేయడానికి ప్రయత్నాలు సాగించారు కాని అవి బాగా కార్యకారులు కాలేదు. అప్పుడు తయారైన లెక్కలు నికార్సు అయినవి, సరియైనవి కావు.

మొదటిసారి సరిఅయిన లెక్కలు 1871 లోనే తయారు అయాయి అని చెప్పవలసివుంది.

ఈజనాభా లెక్కల తయారుసందర్భంలో మద్రాసునగరపు జనాభా ప్రత్యేకంగా తయారుచేయబడింది. మద్రాసుకు ప్రత్యేకంగా తయారు చేయడానికి నియోగింపబడిన ఆఫీసర్లలో అరవవారు చాలామందిన్నీ, తెలుగువారు ఇద్దరున్నూ అయివున్నారు. ఆ తెలుగు ఆఫీసర్ల నామాలుకూడా తెలుస్తూవున్నాయి. పి. సుబ్బారావు, టి. యతిరాజులునాయుడు అని.

ఈపరిగణనం ప్రకారం మద్రాసులో అప్పటికి 397,552 మంది మనుష్యులున్నారని తేలింది.

ఇందులో తెలుగువారు ఎంతమంది ? అరవవారు ఎంతమంది? అసంగతిమాత్రం తేలలేదు.

1871 లో మద్రాసునగర జనాభా నివేదిక ప్రచురిస్తూనే దానితోబాటు మద్రాసు నగరపు విద్యానివేదికకూడా ప్రచురించారు. ఆనివేదికలో ఆనాటి వీధిబళ్ళనుగూర్చి కొంత వ్రాయబడివుంది. ఆ వ్రాసిన దానినిబట్టి మద్రాసులో తెలుగువారిసంఖ్య, అరవవారిసంఖ్య కొంతకుకొంత తేల్చుకోవచ్చును.

'చెప్పబడే భాషల్నిపట్టి ఆయా వీధిబళ్లను గురించి విచారిద్దాం. మద్రాసులో అరవమే విశేషంగా వాడుకలోవుంది. అట్టిస్థితిలో వీధిబళ్ళను గురించిన ఈవిచారణవల్ల మనంఅనుకునేదానికంటె హెచ్చు పాఠశాలలలో తెలుగు వాడుకలో వుండడం మనకు ఆశ్చర్యంగా వుంటుంది. 120 వీధిబళ్ళల్లో ప్రత్యేకంగా తెనుగు చెబుతున్నారు. ప్రత్యేకం తమిళభాషని బోధించే వీధిపాఠశాలలు 212 వున్నాయి. అవీ, ఇవీకాక తెలుగు, అరవం కలిపి చెప్పే పాఠశాలలు మరో 14 వున్నాయి. దీనినిబట్టి మదరాసులో ఐదుగురు అరవవాళ్ళకి ముగ్గురు తెనుగువాళ్ళవంతున వున్నారని నిర్ణయం అవుతూవుంది.' (Report on the Madras Municipal Census 1871. P 22.)

1871-వ సంవత్సరపు జనాభా లెక్కలనుబట్టి మద్రాసులో ఆంధ్ర అరవ జనసంఖ్యలోని హెచ్చుతగ్గులను ఇంతకంటె డిటెయిల్డుగ తేల్చుటకు వీలు ఏమిన్ని కనిపించదు.

1871-వ సంవత్సరానికి దరిమిలా మరి పదియేండ్లకు తీసుకోబడిన జనాభా లెక్కలుకూడ ఈవిషయంలో మనకు ఉపయోగించేవిగా లేవు.

ఇండియాప్రభుత్వంవారి ఆర్డరుప్రకారం చెన్నపట్టణంలో ప్రతి ఒకడివిజ[illegible]లో భాషనుబట్టి జనపరిగణనం తేల్చవల[illegible] వుండెను. ఈవిషయం తేల్చి రిపోర్టుచే[illegible] వలసిందిగా ఇండియాగవర్నమెంటువా[illegible]రు సూచీపత్రాన్నిగూడా ప్రచురించార[illegible]

అయినా ఏమికుంభకోణం జరిగిం[illegible] జనాభా లెక్కలు తయారుచేయడం[illegible] ఆవిషయం చల్లగా జారవిడవబ[illegible] గవర్నమెంటువారి సూచీపత్రంలో [illegible] ఐటమ్‌కి ఎదురుగుండా మద్రాసురిపో[illegible] లో 'తయారుచేయబడలేదు' అని వ్రా[illegible] తప్పించుకున్నారు.

జన్మస్థలాన్నిపట్టి అనగా వలసవచ్చి[illegible] కుటుంబాలయొక్క ఆదిమనివాసగ్రామ[illegible]ల్నిపట్టికూడా జనాభానివేదిక తయా[illegible] చేయవలసి వుండెను. మద్రాసు ప్రభుత్వంవారు ఇదిన్నీ తయారుచేయలేదు. ఇ[illegible] తయారుచేసివుండినా 1881-లో మదరా[illegible]సులో ఏఏజిల్లాలవారు ఎంతెంతమం[illegible] ఉండినారో తేలి ఉజ్జాయింపుని ఏయే[illegible] భాషలవారు ఎంతెంతమంది ఉండినారో తెలుసుకోడానికి అక్కరకువచ్చేది. కా[illegible]ని ఈఐటమ్‌నికూడా ఆనాటి ప్రభుత్వ[illegible] వారు తయారుచేయలేదు.

1891-వ సంవత్సరపు జనాభా లెక్కల నివేదికకూడా ఈవిషయం మనకేమీ కొత్తజ్ఞానాన్ని కలిగించేదిగా లేదు.

1901-వ సంవత్సరపు జనాభా లెక్కల నివేదికఅయినా మద్రాసు జనసంఖ్య 5,09,346 కు పెరిగింది అని సూచించడం తప్ప అంతకుమించి ఈవిషయంలో మనకేమీ కొత్తవిషయాలు చెప్పడంలేదు.

1911,1921 సంవత్సరాల జనాభా నివేదికలు అయినా ఈవిషయంలో నూతనపరిజ్ఞానాన్ని కలిగించేవిగా లేవు. 1911 నివేదిక మద్రాసులో తెలుగు, అరవభాషలకు తోడు హిందూస్తానీ కూడా ప్రచారంలోవుందనిమాత్రం తెలిపింది.

1931-వ సంవత్సరపు నివేదికలో అరవవాని హస్తలాఘవం స్పష్టంగా కనిపిస్తూవుంది. 1921-వ నాటికంటె మద్రాసులో ఈనాటికి అనగా 1931 నాటికి అరవవారు, ఆంధ్రులుకూడా నూటికి 22 వంతులు పెరిగారని 1931-వ సంవత్సరపు నివేదిక 292 పుటలో వ్రాయబడివుంది.

దీనినిబట్టి మనం ఏమి ఊహించుకోవాలి? పాతజనాభా నివేదికలప్రకారం మదరాసులో ఆంధ్రులకంటె అరవవారే ఎక్కువగా 'వున్నారు. ఆవిషయానికి అంగీకరిద్దాం. అయితే 1931 నాటికి తక్కువగావున్న ఆంధ్రులూ నూటికి 22 వంతులు పెరిగి, ఎక్కువగావున్న అరవలూ నూటికి 22 వంతులే పెరిగితే 1921 మొదలు 1931 లోగా అరవలకంటె ఎక్కువమంది ఆంధ్రులు మద్రాసుకు వలసవచ్చినారనేకదా అర్థం?

కాని ఈఅర్థాన్ని స్ఫురింపనీయకుండా అదే నివేదికలో 298 పుటలో ఇట్లు వ్రాయబడివుంది. 'మద్రాసునగరంలో నూటికి 25 మంది తమది తెలుగు మాతృభాష అని చెప్పివున్నారు. వీరిలో సగానికిపైగా నిత్యవ్యవహారంలో అరవం మాట్లాడుతారు.'

1931 నాటికి మద్రాసు జనాభా 5,99,123 మంది. అందులో అరవలు 4,11,823 మంది- తెలుగులు 124,649 మంది- హిందూస్థానీవాళ్లు 62,651మంది. నూటికి సుమారు డెబ్భయిమంది అరవం, ఇరవైమంది తెనుగు, 10 మంది హిందూస్తానీ మాట్లాడుతారని అదే నివేదిక 399 పుటలో వ్రాయబడివుంది.

ఇట్లు అన్యోన్యం అతకని వ్రాతలు వ్రాయడంతో అరవ ఆఫీసర్ల హస్తలాఘవం తృప్తిపడలేదు.

299 పుటలో మళ్ళీ ఇల్లా వ్రాసుకున్నది

'In Madras city the Proportion of Tamils using Telugu is much below that of Telugus using Tamil This indicates that Madras is mainly a Tamil City '

—మద్రాసునగరంలో తెలుగు ఉపయోగించే అరవలకంటె అరవం వుపయోగించే తెనుగువారు ఎక్కువగావున్నారు. దీనివలన మద్రాసు-ముఖ్యముగా అరవపట్టణం అని సూచితమగుచున్నది—'

1931-వ సంవత్సరపు నివేదిక మనకు ఈవిధముగా అన్యాయంచేస్తూవుంది.

తెనుగువారు బొత్తిగా భాషాభిమానం లేకుండా అయినప్పుడూ, కానప్పుడూ- అయిన దానికీ, కానిదానికీ- ఫాషన్‌కో సం కొంత, గొప్పకికొంత, ప్రక్కవాడు చేస్తున్నాడనికొంత అరవంమాట్లాడ్డంవల్ల జాతికి అంతా ఎంతనష్టంకలుగుతూవుందో దీనివలన స్పష్టమవుతూవుంది. ఇకమీదటనైనా ఈజాడ్యాన్నుండి మనం విడుమరపొందాలి.

1941-లో అనగా ఇంక మూడేళ్ళల్లో తిరిగి జనాభాలెక్కలు వస్తూవున్నాయి. ఆసమయంలో తెలుగువారు చాలా మెలకువతో వుండాలి.

మొన్నటి జనాభాలెక్కల సమయంలో అరవ ఎన్యూమరేటర్లు మేము తెలుంగాళ్ళం అని చెప్పుకున్న తెలుగువాళ్ళని కూడా అరవవాళ్ళ కిందనే జమకట్టినారని తెలుస్తూవుంది. ఈఅన్యాయం ఇకమీద జరగకుండా మనం జాగ్రత్తపడాలి.

అదిన్నీకాక ఏభాషమాట్లాడినా వైశ్యులు, నాయుళ్లు, రెడ్లు తెలుగుజాతికి చెందినవారే అవుతారు. వీరిలో ఎవరుకాని అరవలుకారు. అరవలుగా లెక్కింపబడితే అరవఆఫీసర్ల హస్తలాఘవం అందులో వుందన్నమాట. ఈహస్తలాఘవాలు ఇకమీద చెల్లకుండా మనం జాగ్రత్తపడాలి.

మద్రాసు పుట్టినప్పటినుంచీ కొన్ని తెనుగుకులాలు ఇక్కడ విస్తరించి వుంటూవున్నవి. ఆకులాలలో ముఖ్యంగా పేర్కొనదగినవి గాజుబలిజె, లింగబలిజె, ఓడబలిజె, బెస్త, బోయి, బేరిచెట్టి, గొల్ల, జాంద్ర, ఉప్పరి, ఒడ్డరి, వెలమ, యెరుకుల, ఏనాది మున్నగునవి. యీకులాలవారంతా తెలుగువారిక్రిందే పరిగణింపబడాలి.

ఎన్యూమరేటర్లు అంతా అరవలుకాని, అంతా తెలుగువారుకాని వుండకూడదు. వారుసగం, వీరుసగంగా వుండాలి.

1941-వ సంవత్సరం జనాభాలెక్కలు తీసుకోబడేటప్పుడు యీమెలుకవలన్నీ మనం తీసుకోవాలి. లేదా యీలోగా ఆంధ్రరాష్ట్రనిర్మాణం ఖాయమై బౌండరీకమీషన్ వచ్చేకల్పంలో తిరిగి. యీమెలకువలన్నిటినీ దృష్టిలోవుంచుకుని జనాభాలెక్కలు తీసుకోబడాలి.

అప్పుడుకాని నిజస్థితితేలదు. ఇప్పటిస్థితిలో జనాభాలెక్కలు నమ్మి సరిహద్దులు నిర్ణయిస్తే మనకు అన్యాయం జరగడం ఖాయం.

మద్రాసు చరిత్ర ప్రథమాధ్యాయములో ఆంధ్ర ప్రముఖులు

మద్రాసు మనదనిపించే మాన్యులు

౧. బేరీ తిమ్మప్ప.
౨. శేషాద్రినాయుడు.
౩. కాశి వీరన్న.
౪. వెంకటబ్రాహ్మడు.
౫. చిన వెంకటాద్రి.

మదరాసు సంపాదించడానికి ఫ్రాన్సిస్ డే మచిలీపట్నంనుండి అనగా తెనుగు దేశాన్నుండి మదరాసువచ్చేడు. స్థలసంపాదనకార్యంలో అతను ఆశ్రయించవలసింది చంద్రగిరిలోవున్న తెనుగురాజుని. అందుచే అప్పటి అతనివ్యవహారాలన్నీ తెనుగువారితోనే వుండేవి. కాగా మద్రాసుచరిత్రలో ప్రథమాధ్యాయంలో ప్రముఖులుగా వుండిన దేశీయులంతా ఆంధ్రులై వుండినారు.

మద్రాసులో మనబలిమిని పునర్విచారణ చేసుకునే యీతరుణంలో అమహానీయులనామాల్ని స్మరించుకొని వారిని సరించి కొంత తెలుసుకోవడం అవసరం కాకపోదు.

౧ బేరి తిమ్మప్ప

అట్లాస్మరింపతగిన వారిలో బేరీతిమ్మప్ప మొదటివాడు. ఇతని అసలునివాసం పశ్చిమగోదావరిజిల్లా పాలకొల్లు. అక్కడికి సమీపానవున్న నరసాపురం చెంతగల మాధవాయపాలెంలో అప్పటికివుండిన ఇంగ్లీషువర్తకుల ద్వారా బందరులోవుండిన ఫ్రాన్సిస్ డేతో పరిచయం సంపాదించుకుని తిమ్మప్ప ఆదొరకు మద్రాసు సంపాదించి పెట్టడంలో చాలా సాయపడ్డాడు. మద్రాసుస్థాపింపబడ్డ తర్వాత ఇక్కడ తిమ్మప్పకంపెనీవారి ముఖ్యవర్తకుడు. మద్రాసులో నేటికిన్నీవున్న చెన్నకేశవపెరుమాళ్లు, చెన్నమల్లేశ్వర దేవాలయాలు ఇతను కట్టించినవే. 1648లో ఇతడు యీదేవాలయాలకు భూరిదానాలు చేశాడు. ఇతడు కంపెనీవారి ముఖ్యవర్తకుడే కాకుండా మొదటి దుబాసికూడాను. మొదటి 'దుబాసి తెనుగువాడు కావడాన్నిబట్టి ఇక్కడ అప్పుడు అరవవానికి అవసరంలేకుండేది అని మనంసులభంగానే ఊహించుకోవచ్చు. ఆనాటి ఈస్టిండియాకంపెనీవారి రికార్డులలో ఇతనిపేరు తరుచుకనిపిస్తుంది. ఆనాడు ఇతనికి ఉండినపలుకుబడి అద్వితీయమైంది. బేరీతిమ్మన్న బ్రతికివున్నంతకాలం ఇతను ఎగుమతిచేసే సరుకులమీదకాని దిగుమతిచేసే సరుకులమీదకాని ఎట్టిసుంకాలుకాని లేకుండావుండేవి. మరోవర్తకుడితో కలిసి ఇతను కొంతకాలం టంకసాలకూడా నిర్వహించాడు. కంపెనీవారు బ్రోకర్ గా ఇతడు మంచిపేరుసంపాదించాడు. 1678లో ఇతను చనిపోయాడు. ఇతని సోదరులు పెద్దవెంకటాద్రి, చినవెంకటాద్రి; ఇతనికొడుకు వెంకటనారాయణ ఇతని అనంతరం కంపెనీలో బాధ్యతగల ఉద్యోగాలు చేశారు.

౨ శేషాద్రినాయుడు

ఇతన్ని శేషాద్రిచెట్టి అనికూడా అనే వారు. 1640 సం॥ డి అనగా మద్రాసు స్థాపింపబడినప్పటినుండి ఇతను కంపెనీవారి ప్రధానవర్తకుడుగా, ఛీఫ్ బ్రోకరుగా వుంటూవుండేవాడు. మద్రాసు రాకపూర్వం ఇతను పోర్టునోవో, తెవ్నాపటమ్ నాయకుడుగా వుండేవాడు. కోనేరుచెట్టి అనువాడు ఇతనిజాయింటుదారు. మద్రాసులోని అరవ ఆంధ్ర తగాదాలలో మధ్యవర్తిగా కొంతకాలం వున్నాడు. అటుపిమ్మట తగాదాలో తానున్నూ పాల్గొన్నాడు ఒకసారి ఇతను తనపలుకుబడి ఉపయోగించి ఈతగాదాల సందర్భంలో 40,50 మంది సాయుధులైన భటుల్నితీసుకవచ్చి తగాదాలో పాల్గొన్నాడు. ఆర్మగాన్ నుండి, పులికాట్ నుండి, సాన్ థోమ్నుండి విశేషంగా ప్రజల్నిరప్పించి వారికి భూములిచ్చి మద్రాసులో నివసించేటట్లుచేసింది శేషాద్రినాయుడే. ఇతడు మద్రాసులో ధాన్యపుమార్కట్టు ఏర్పాటుచేశాడు. మద్రాసునగరానికి ప్రాకారంకట్టడానికిగాను ఇతడు డబ్బువసూలు చేశాడు- ఇతని జాయింటుదార్లలో చెన్నమచెట్టి ఒకడు. ఈ చెన్నమచెట్టిపేరు రాజాశ్రీరంగరాయలు ఇంగ్లీషువారికి ఇచ్చిన దానపట్టాలోకూడావుంది. ఐవీ అనేదొరకాలంలో కంపెనీలో ఇతనిపలుకుబడి తగ్గిపోయింది. ఇతనిస్థానం వెంకట అనే బ్రాహ్మడు పొందాడు.

౩ కాశి వీరన్న

మనకుపరిచయం అయివున్న బేరీ తిమ్మన్న జాయింటుదారు. ఇతనికి హస్సన్ ఖాన్ అనే నామాంతరంకూడావుంది. ఇతడు తొలుత మహమ్మదీయుడుగా కనిపిస్తూవున్నాడు. కాని

...త్రిమాన్ని తెలుగువారిలో కలిపికూడు. 1680 మార్చి 28-వ తేదీ వారగట్ల మూడుగంటలకి జ్వరగ్రస్త చనిపోయాడు. చనిపోయేసూచనలు పోవడంమూలాన్ని ఇతను ఎట్టివీలు ...కాని వ్రాయలేదు. ఇతను మరణిం...దుకు విచారసూచకంగా కోటలో తుపాకులు ప్రేల్చారు. ఇతనిశవాన్ని ...డానికి తెనుగువారు తీసుకుపోతూ ...టే ఫకీర్లు, తురకవాళ్లు వచ్చి ఇతడు ...కవాడుకాబట్టి ఇతనిశవాన్ని పూడ్చే స్థలం తమకేవుందని అడ్డుతగిలారు. ఇది ...పెనీవారి గవర్నరుకు తెలిసి ఇతడికి ...గువాడికి జరిగినట్లే అంత్యకర్మలు ...లని అర్డరువేశాడు. కాశీ వీరన్నకు ...భార్యలు. పెద్దపెళ్ళాం 1678 ఆగ...లో చనిపోయింది. ఆమెకు ఒకకూతు... ఇప్పటికి 11ఏళ్ళది. ఆపెళ్ళాం చట్టా ఇచ్చి పెళ్ళిచేసివున్నాడు. వీరన్నకు రెండోపెళ్ళి కండూరులో జరిగింది. పిల్లలు లేరు. వీరన్నతో ఆమె సహగమనం చేయడానికి తలపడ్డది. కాని గవర్నరు ఒప్పుకోలేదు. ఇతడు తన పెద్దఅన్నకొడుకుని పెంచుకున్నాడు. వీరన్న చనిపోయేసరికి అతడు పదియేళ్ళవాడు.

ఇతడు వర్తకుడేకాకుండా గొప్పరాజకార్యదురంధరుడుకూడాను. టంకసాల నిర్వహించాడు. మద్రాసుగ్రామాలు గుత్తకుతీసుకున్నాడు. మహమ్మదీయసేనానుల్ని నిరోధించాడు. మదరాసు దుగరాజుపట్టణాలకి నడుమనివున్న సముద్రతీరానికి అధికారిగావున్నాడు. ఇంకా అనేకమైన ఉద్యోగాలు నిర్వహించాడు. ఇతనిసేవకు మెచ్చి కంపెనీవారు ఇతనికి బంగారపుమెడలు ఇద్దామనుకున్నారు. కాని ఆమెడలు ఇవ్వకపూర్వమే ఇతను చనిపోయాడు. ఇతని తరవాత కంపెనీ వారి ముఖ్యవర్తకుడు పెదవెంకటాద్రి.

౪
వెంకట బ్రాహ్మడు.

శేషాద్రినాయుణ్ణి పడగొట్టి కంపెనిలో మంచిబలుకుబడి సంపాదించిన తెనుగు బ్రాహ్మడు. ఇతని సోదరుడు కన్నప్ప. ఇద్దరికీ బహుభాషలు తెలుసు. కంపెనీ వారి గుమాస్తాలుగా వుండేవారు. ఊరికి వారే పాలకులు. తలారీ ఉద్యోగంకూడా వారికిందేవుండేది. వారిలో ఎవరో ఒకరు అస్తమానూ కంపెనీ ఏజెంటువద్ద వుంటూనే వుండేవారు. ఆకారణంచేత ఎవరికికాని ఏకాంతంగా ఏజెంటుద్వారతో వీరుచేసే పనుల్నిగురించి చెప్పడానికి వీలులేకుండా వుండేది. ఇందులో వెంకట బ్రాహ్మడు మీర్‌జుమ్లావద్దకు రాయబారిగా కూడా పోయివున్నాడు. ఐవీద్దార కాలంలో వీరిపలుకుబడి అద్వితీయంగా వుండేది. కాని వీరికార్యాలన్నీ న్యాయసమ్మతాలైనవిగా వున్నాయని అనడానికి వీలులేదు.

౫
చినవెంకటాద్రి.

బేరీ తిమ్మన్నసోదరుడు. కంపెనీ వారి సేవకులమీది అధికారి. మా-టుహాస్, దానికి చెందివున్నతోట ఇతను కంపెనీ వారికి బహుమానంచేశాడు. 1692 లో మద్రాసు కార్పొరేషన్ తొలిసారి ఏర్పడ్డప్పుడు ఉండిన తెలుగు సభ్యుల్లో చినవెంకటాద్రి ఒకడు. సాన్‌థోము కవులకి పొందాడు. 1689 లో చనిపోయాడు.

ఇంకా ఎందరోవున్నారు. విస్తరభీతితో ఇంతతో విరమిస్తున్నాను.

వీరంతా ఆంధ్రులు మద్రాసు మనది అనుకోడానికి ఆస్కారం కలిగించే మహనీయులు. వీరి ఆత్మలు సంతోషించాలంటే ఈనాటి వారి సంతతి వారమైన మనం మద్రాసులో వారిలాగ అద్వితీయమైన పలుకుబడిని సంపాదించాలి.

మద్రాసు మన రాజధానీనగరం

మద్రాసు మహానగరం ఆంధ్రరాష్ట్ర రాజధాని కావాలని 20-వ ఆంధ్రమహాసభ ఏకగ్రీవము తీరుమానించినది. మద్రాసు ప్రభుత్వమువారు మదరాసు జాయంటు రాజధానిగా ఆంధ్రరాష్ట్రము వెంట నిర్మించాలని సెక్రటరీ ఆఫ్ స్టేట్‌కు సిఫారుసు చేసిఉన్నట్లు కూడ తెలియవచ్చుచున్నది.

మహాసభ అట్లు తీరుమానించుటకును, మదరాసు ప్రభుత్వము అట్లు సిఫారుసు చేయుటకును కారణము ఆంధ్రులకు మదరాసునగరముమీద తొలగింపరాని హక్కు, తోసిపారవేయరాని భుక్తము ఉండుటయే.

ఆ హక్కు భుక్తములు ఎట్టివో తెలిసికొనుట ఈయదనున ప్రతి యాంధ్రుని ప్రధాన కర్తవ్యము. ఆంధ్రభూమి మదరాసుసంచిక అందులి ఆహక్కు భుక్తములను విపులముగ వివరించుచున్నది. కావున వెంటనే ఆసంచిక ప్రతి నొకదానిని తెప్పించుకొని పఠింపుడు. రెండు అణాల తపాలబిళ్లలు పంపుచో ఒక ప్రతిపంపగలము.

ప్రముఖులు, పత్రికలు ఆసంచికను ఎట్లు ప్రశంసించుచున్నారో, ఎట్లు ప్రశంసించుచున్నవో చూడుడు:

"You have rendered very valuable service to the Andhras by publishing the results of you research in the last number of your Andhrabhumi" —V. L SASTRY

మీకు ఎంతో శ్రమతో కూడుకున్నటువంటి మదరాసుసంచికను బర్మాఆంధ్రులు ఆదరించినారు. వచ్చిన మరునాడే ఆసంచికలన్నీ ఖర్చుఅయాయి. —పప్పు నర్సిరెడ్డి బ్రదర్సు, రంగూను

ఆంధ్రభూమి మాసపత్రికయొక్క సెప్టెంబరునెల సంచిక మద్రాసు సంచికగా వెలువడింది. ఇందలోని వ్యాసాలన్నీ మద్రాసునుగురించినవే. మద్రాసుపట్టణం పుట్టినదిమొదలు నేటిదాకా దానికి ఏర్పడిన స్థితిగతులన్నీ ఆవ్యాసాలు లెక్కలతోను, రుజువులతోను, రికార్డులతోను బాహాటంగా నిరూపిస్తూవున్నాయి. ఆంధ్రులకు మద్రాసుమీద ఎటువంటి హక్కులున్నాయో ఈమద్రాసు సంచిక చదివినవారికి వివరంగా బోధపడుతుంది. ఎన్నివిధాలచూచినా, ఎవరెంత కాదన్నా మద్రాసు అచ్చంగా ఆంధ్రులదే, తతిమ్మావారికి దాని స్వత్వంలో తావే లేదని గట్టిగా చెప్పడానికి ఈసంచిక ప్రమాణపత్రం కాగలుగుతుంది. ఆంధ్రులు ఈ నగరాన్ని ఏయేకాలంలో ఏయేరీతిగా భుక్తం చేసుకొనివుండినారో, ఆంధ్రుల పలుకుబడి ఈనగరంలో ఇదివరలో ఏవిధంగావుండిందో ఇప్పుడేవిధంగా ఉన్నదో ఇత్యాది సంగతులన్నీ బోధచేసుకోవలెనంటే ఈసంచిక ప్రతి ఆంధ్రుడూ చదివితీరవలెను. ఇంత మహోపకారకమైన సంచికను తయారుచేసి ప్రచురించినందుకు సంపాదకుల నభినందిస్తున్నాము. —ఆంధ్రవారపత్రిక.

అక్టోబరు నెలలో మద్రాసులో ఆంధ్రరాష్ట్రసమస్యలలో మద్రాసు ఎవరిది అనేది ఒకసమస్య. ఇలాంటిసమయంలో ఈసంచిక వెలువడుట చాల ఉపయోగకరం. మద్రాసు ఆంధ్రులదే అని నిరూపించే ప్రముఖ వ్యాసాలతో ఈసంచిక విరాజిల్లుచున్నది. —నవశక్తి.

ఆంధ్రభూమి సెప్టెంబరు సంచికను మద్రాసుసంచికగా ప్రకటించారు. అన్నివిధాలైన నిదర్శనాలతో మద్రాసు ఆంధ్రులది అనే రుజువు యిందులోవుంది. ఆంధ్రరాష్ట్ర పిపాసాతురులగు ఆంధ్రులందరు దీనిని చదవాలె. —జమీన్ రైతు.

౨౦-వ ఆంధ్రమహాసభ – మహావాక్యరత్న పంచకము

౧

ఆంధ్రమహాసభల సప్తాహ ప్రారంభకులు

కళోపాసకులని, ఆనందవ్రతులని ఆంధ్రులు అనర్ఘమైన ప్రశస్తినందిరి...స్వతస్సిద్ధముగా మధురమైన ప్రపంచ భాషలలో ఆంధ్రమునకు మహోన్నతస్థానము కలదు ..ఆంధ్రులు చూపిన చిత్రకళా విభవము. అజంతా, ఎల్లోరా చిత్రములు తెలుగు తూలికనుండి ఆవిర్భవించిన అద్భుతసృష్టియని నేటి పరిశోధనలు తెలుపుచున్నవి. నాటి చిత్రకళాసృష్టి ఆంధ్రప్రతిభకు నిత్యమైన తార్కాణము లలితకళలందే కాదు, అరువదినాలుగు కళలందును ఆంధ్రులు అందెవేసిన చేతులు. —శ్రీ అల్లాడి కృష్ణస్వామి.

౨

లలితకళా ప్రదర్శన ప్రారంభకులు

ఆంధ్రకళాలాలిత్యము నాటికిని, నేటికిని జగత్ ప్రశంసల నందుచునే యున్నది. అజంతా, ఎల్లోరా మొనగు ప్రదేశముల ఆంధ్రసంతతివారు రచించి ప్రదర్శించిన కళావిలాసము లోకమున కంతటికిని అలంకార ప్రాయము. శాశ్వత భూషణము. అది మనదే అని తెలిసికొనుట గర్వమునకు కారణము, ఉత్సాహమునకు మూలము.

—శ్రీ చల్లపల్లి రాజా.

౩

ఆంధ్రమహాసభాహ్వాన సంఘాధ్యక్షులు

మద్రాసు నగరము మాదిఅని చెప్పుకొనుటకు ఏజనావళికైన హక్కున్నయెడల అట్టి హక్కు ఆంధ్రులదే. తెలుగువారనేకులు తమ సర్వస్వమును ధారపోయగా మద్రాసైనది గావున మద్రాసు తెలుగువారి మహానగరము. అచిరకాలములో జనింపనున్న ఆంధ్రరాష్ట్రమునకు ఈ మహానగరమే రాజధాని యగునని నే నాశించుటయేకాక విశ్వసింతును. —శ్రీ వావిళ్ల వెంకటేశ్వరశాస్త్రి.

౪

ఆంధ్రమహాసభా ప్రారంభకులు

భాషాప్రయుక్తరాష్ట్రవాంఛ నూతన జాతీయతయొక్క చిహ్నము.ఈభావము కార్యరూపముదాల్చిన పిదప తమిళులు, ఆంధ్రులు ఉభయులు సమముగా లాభమునందుదురు గౌరవనీయులగు ప్రధానమంత్రిగారు తమిళదేశస్థులు. మన ఆశయముపట్ల నిజమైన ఆదరము చూపుటలేదా ? ఆంధ్రరాష్ట్రము ఆంధ్రుల జన్మహక్కు అనేభావగర్భితమైన దివ్యవాక్కు పలికినది వీరేకదా! తమిళులు తెలుగులు ఒకరికొకరు దండలుకలిపి అండగానిలిచి ఈకార్యము సాధింతురనుట కిదియే ప్రబలసాక్ష్యము. —శ్రీ ముత్తా వెంకటసుబ్బారావు.

౫

ఆంధ్రమహాసభాధ్యక్షులు

'ఆంధ్రరాష్ట్రము కావలయుననే ఆందోళన హఠాత్తుగా పుట్టినదికాదు. దానికెంతో చరిత్రయున్నది...మనకోరిక నెరవేరక పోవుటకు కారణము మన నిర్లక్ష్యము.. రాగల ఆంధ్రరాష్ట్రమునకు మదరాసే రాజధానిగా నుండనగును...మద్రాసు మంత్రివర్గమువారు ఆంధ్రరాష్ట్రమునకు అనుకూలముగా వ్రాసినారని వినుట సంతోషదాయకము. అయితే మద్రాసు శాసనసభలో జరిగిన తీర్మానము నాకు నచ్చలేదు. కాంగ్రెసు వర్కింగుకమిటీవారు చేసిన తీర్మానములో ఆంధ్రులకు అన్యాయము జరిగినది.' భారతదేశపు స్వరాజ్య పోరాటమునకు ఆంధ్రరాష్ట్రమునకై జరిగే ఆందోళనము వలన ఎట్టి భంగమునులేనేలేదు.

—శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్.